# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 151 | శుక్రవారం 30-05 -2025 | పేజీలు : 12 | వెల - 3


## ఆపరేషన్ సింధూర్ స్ఫూర్తితో

# ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్





కడప, చీఫ్ బ్యూరో మే 29:నంది పత్రిక



- ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్ తో ఆర్థిక ఉగ్రవాదులను ఏరిపారేస్తాం
- వేలకోట్ల ప్రజా సంపద దోచేసి ప్యాలెస్ల నుంచి ఎస్టేట్లకు ఎదిగారు
- ఇటుకా...ఇటుకా పేర్చి రాష్ట్ర పునర్నిర్మాణం చేస్తున్నాం
- చరిత్రలో చూడని భూ వివాదాలతో ప్రజలు అల్లాడుతున్నారు... వచ్చే మహానాడు నాటికి భూ సమస్యలు తీర్చుతాం
- అభివృద్ధి కొనసాగాలంటే మంచి ప్రభుత్వాలు కంటిన్యూ అవ్వాలి
- వైకుంఠపాళి అభివృద్ధి మనకు వద్దు... నిరంతర అభివృద్ధి జరగాలి
- కడప టీడీపీ అడ్డా అని మహానాడుతో నిరూపించాం
- ఆదరించిన జనం రుణం తీర్చుకుంటాం..
- రాయలసీమ అభివృద్ధికి బ్లూప్రింట్
- అన్నమయ్య ప్రాజెక్ట్ తిరిగి నిర్మిస్తాం
- జూన్ 12లోపు కడప స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభిస్తాం
- కడపకు నీళ్లు అందించేందుకు గాలేరు-నగరికి రూ.1,000 కోట్లు
- గండికోటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం
- మహానాడు తీర్మానించిన ఆరు శాసనాలు
- తెలుగు జాతి అభివృద్ధికి మార్గాలు
- శభాస్ కడప...మహానాడు సూపర్ హిట్
- కార్యకర్తల త్యాగం, పోరాటాల ఫలితమే ఈ ప్రజాపాలన
- మహానాడు బహిరంగ సభలో టీడీపీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు
- జనసంద్రమైన కడప మహానాడు పసుపు పండుగలా ముగింపు సభ

# పైసలు.. పైరవీలు..!




ఉమ్మడి కర్నూలు జిల్లాలో వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో పనిచేస్తున్న కొందరు అధికారులు పోస్టింగ్‌ల కోసం పైరవీలు మొదలె ట్టారు. ఒక్కో పోస్టు రూ. లక్షల్లో పలుకుతున్నట్లు తెలు స్తోంది. కొందరు ప్రజాప్రతినిధులు


- నంద్యాల మార్కెట్ యార్డు
- యార్డులో పోస్టులకు డిమాండ్
- సెక్రెటరీ పోస్టుకు రూ.లక్షల్లో ముడుపులు?

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి అరెస్టవ్వడం ఖాయమని.. వైసీపీ మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి అన్నారు. జూన్ 10లోపు జగన్ అరెస్టవుతారని చెప్పారు. మరోవైపు లిక్కర్ స్కామ్‌లో ఇప్పటికే సిట్ ఆధారాలు సంపాందించింది. వైసీపీ పార్టీకి అధికారం పోయినప్పటి నుంచి దెబ్బమీద దెబ్బ తగులుతోంది. ప్రస్తుతం ఏపీ లిక్కర్ స్కామ్ కేసు రాష్ట్రంలో దుమారం రేపుతోంది. అయితే తాజాగా ఓ సంచలన అప్‌డేట్ వెలుగులోకి వచ్చింది. ఈ లిక్కర్ స్కామ్ కేసులో పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి అరెస్టవ్వడం ఖాయమని.. వైసీపీ మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి అన్నారు. జూన్ 10లోపు జగన్ అరెస్టవుతారని చెప్పారు. మరోవైపు లిక్కర్ స్కామ్‌లో ఇప్పటికే సిట్ ఆధారాలు సంపాందించింది. ఇదే విషయాన్ని విజయసాయి రెడ్డి కూడా తిరుపతిలో తన సన్నిహితులతో చెప్పారు. మే మొదటివారంలో విజయసాయి రెడ్డి తిరుపతిలో పర్యటించారు. అయితే ఆయన టీపీడీ నేతలను కలసిన వీడియోను వైసీపీ బయటపెట్టింది. దీంతో విజయసాయిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌ను నేను టార్గెట్ చేయాలని కావాలనే కొందరు వైసీపీ నేతలు కుట్ర చేస్తున్నట్లు ధ్వజమెత్తారు. దీంతో ఆ పార్టీ నేతలపై ఆయన రగిలిపోతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా పార్టీ చీఫ్ జగన్ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టవుతారని చెప్పడం ప్రాధాన్యం సంతరించుకుంది.



# ఆపరేషన్ సిందూర్ స్ఫూర్తితో ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్







పాక్ ఉగ్రవాదులను ఏరిపారేసిన ఆపరేషన్ సింధూర్ సూర్తేతో ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్... పాజిటివ్, ప్రోగ్రెసివ్ పాలిటిక్స్‌కు నాంది పలుకుదామని... టీడీపీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడప మహానాడు వేదికగా పిలుపునిచ్చారు. టెర్రరిస్టులు దేశానికి ఎంత ప్రమాదమో....రాజకీయ ముసుగులో ఉన్న ఆర్థిక ఉగ్రవాదులు సమాజానికి అంతకంటే ప్రమాదకరమని.. వారిని రాష్ట్రం నుంచి తరమికొడదామన్నారు. భారతదేశం టెర్రిస్టులపై ఆపరేషన్ సింధూర్ చేసినట్లుగానే... ఆర్థిక ఉగ్రవాదులను 'ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్'తో రాజకీయల్లో లేకుండా చేద్దామన్నారు. రాజకీయాలు అడ్డం పెట్టుకుని గత ప్రభుత్వంలో ల్యాండ్, సాండ్, వైన్, మైన్ వంటి స్కాంలతో రాష్ట్రాన్ని దోచేశారని అన్నారు. నాడు నమ్మి ఓటేస్తే జె బ్రాండ్స్‌తో, గంజాయి, డ్రగ్స్‌తో ప్రజల ఆరోగ్యాలు పాడుచేశారని చెప్పారు. అడవులు ఆక్రమించి ఎస్టేట్ లు నిర్మించుకున్నారని... కొండలు-చెరువులు కూడా మింగేశారని విమర్శించారు. ప్యాలెస్‌ల నుంచి ఎస్టేట్‌ల వరకు అక్రమ సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారని... అహంకారంతో విర్రవీగిన వైసీపీకి బుద్ధిచెప్పారని చంద్రబాబు అన్నారు. పార్టీ ఎలా ఉండాలో, పాలన ఎలా ఉండాలో చెప్పడంలో టీడీపీ ప్రస్థానం ఒక ఒక కేస్ స్టడీగా.. పాలకులు ఎలా ఉండకూడదో, పార్టీ ఎలా నడపకూడదో వైసీపీ ఒక కేస్ స్టడీగా పేర్కొన్నారు. గురువారం కడప శివార్లలో మహానాడు 3వ రోజు నిర్వహించిన బహిరంగ సభలో పార్టీ కార్యకర్తలను, ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. వైసీపీని అడ్రస్ లేకుండా చేస్తామన్న చంద్రబాబు... టీడీపీ కార్యకర్తల త్యాగం, పోరాటాల ఫలితంగానే ఈ ప్రజాపాలన వచ్చిందన్నారు.

**మహానాడు సూపర్ హిట్** కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటి మహానాడు..దేవుని గడపలో జరిగింది. రెస్పాన్స్ అదిరింది. సూపర్ హిట్ అయ్యింది. ఇక్కడ మీకొక విషయం గుర్తు చేయాలి. గత ఏడాది మే 2వ తేదీన ప్రజాగళం ఎన్నికల సభ కోసం నేను కడపకు వచ్చాను. ఆ రోజు సభలో "కడప రాజకీయం మారుతోంది. కడప గడపలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది" అని అన్నాను. ఆ మాట అక్షరాలా నిజమైంది. ఆ ఎన్నికల్లో కడపలోనే కాదు...రాష్ట్రంలో ప్రతి ప్రాంతంలో అదుతే విజయం సాధించాం. ఉమ్మడి కడప జిల్లాలో ఉన్న 10 సీట్లల్లో 7 సీట్లు కూటమి గెలుచుకుంది. ఈ సారి ఇంకొంచెం ఫోకస్ పెట్టి 2029 ఎన్నికల్లో 10కి 10 సీట్లు గెలిచేందుకు సిద్ధమా తమ్ముళ్లూ, ఆడబిడ్డలూ అని అడుగుతున్నాను. ఈ ఎన్నికల్లో రాయలసీమ ప్రజలు అదుతేమైన తీర్పు ఇచ్చారు... 52 స్థానాలకు 45 స్థానాల్లో కూటమిని గెలిపించారు. ఇందులో టీడీపీనే 40 సీట్లు గెలిచింది. వైసీపికి సీమ జిల్లాల్లో 7 స్థానాలొస్తే, కూటమికి ఒక్క ఉమ్మడి కడప జిల్లాలోనే 7 స్థానాలు వచ్చాయి. ప్రజాతీర్పు మనకు బాధ్యత గుర్తు చేసింది. వైసీపీ ఓటమిని ఇప్పటికీ అర్థం చేసుకోలేదు. అర్థం చేసుకోదు కూడా. టీడీపీ అధికారం కోసం పుట్టిన పార్టీ కాదు....ప్రజల జీవితాలు మార్చాలనేదే మన సిద్ధాంతం.

**ప్రజా తిరుగుబాటుతో తిరుగులేని విజయ** తెలుగు దేశం పార్టీకి ప్రజా ఉద్యమాలు, పోరాటాలు, ఎన్నికలు, గెలుపు కొత్త కాదు. గత ప్రభుత్వంపై 5 ఏళ్లు మనం పోరాటాలు చేశాం. హింసా రాజకీయాలు, హత్యలు, కేసులు, అవమానాలు, అవహేళనలు, బూతులు అణిచివేతను కార్యకర్తలు ఎదుర్కొన్నారు. మీరే నా బలం, బలగం. ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్ నిర్మిస్తామని... టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్లాం. ప్రజలు అసాధారణ విజయంతో ఆశీర్వదించారు. 93 శాతం స్ట్రయిక్ రేట్, 57 శాతం ఓట్ షేర్ , అదిరిపోయే మెజారిటీలు ఇచ్చారు. ఒకప్పుడు అసెంబ్లీకి 10 వేలు...15 వేలు మెజారిటీలు వస్తే మంచి మెజారిటీలు అనుకునేవాళ్లం. కానీ మొన్నటి ఎన్నికల్లో 83 మందికి 30 వేలుపైన, 30 మందికి 50 వేలుపైన, 10 మందికి 70 వేలుపైన, ముగ్గురికి 90 వేలుపైన మెజారిటీలు వచ్చాయి. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, భీమిలిలో గంటా శ్రీనివాస రావు, మంగళగిరిలో నారా లోకేష్‌కి 90 వేలకు పైగా మెజారిటీ వచ్చింది. (%ష్టప్రం అశే%) వైనాట్లు, గొడ్డలి పోట్లు అనేది మన రాజకీయం కాదు... ప్రజలిచ్చిన అధికారాన్ని బాధ్యతలా భావించి ప్రతి క్షణం కష్టపడి పనిచేయడం మన విధానం....ఏడాదిగా అదే చేస్తున్నాం.

**గత ప్రభుత్వంలో ఐదేళ్లూ అంధకారమే** సరిగ్గా ఏడాది క్రితం...రాష్ట్రం చిమ్మచీకట్లో, అస్థవ్యస్థ పరిస్థితుల్లో ఉంది. విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారు. రూ.10 లక్షల కోట్ల అప్పులు పెట్టారు. రూ.1.20 లక్షల కోట్ల బకాయిలు పెట్టారు. అప్పులకు ఏడాదికి కట్టాల్సిన వడ్డీనే రూ. 40 వేల కోట్లు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు లేని పరిస్థితి నాడు ఉంది. అయితే కష్టాలను చూసి బెదిరిపోలేదు... సవాళ్లను చూసి పారిపోలేదు... అనుభవంతో ఆలోచించాను. క్లైమోర్ మైన్స్‌కే భయపడని నేను సమస్యలకు భయపడతానా? మనో ధైర్యంతో ముందుకు పోయాం. సంకల్పంతో ఒక్కో ఇటుకా పేర్చుతూ విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్ నిర్మించే యజ్ఞం చేస్తున్నాం. ఏడాదిలోపే ఎన్నో సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలతో సుపరిపాలన అంటే ఏంటో చూపించాం.

**అందరికీ సంక్షేమమే ధ్యేయం** అభివృద్ధి-సంక్షేమం-సంపద సృష్టి నిరంతరం చేస్తూ... మెరుగైన జీవన ప్రమాణాలు అందించే విధానంతో అడుగులు వేస్తున్నాం. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ టీడీపీ. సంక్షేమ కార్యక్రమాలకు నాంది పలికిన నాయకుడు ఎన్టీఆర్. నన్ను నమ్ముకున్న జనం కోసం ఎంతైనా కష్టపడతాను. కోడూరు నుంచి 60 ఏళ్ల వయసులో సైకిల్‌పై ఓ కార్యకర్త కడప మహానాడుకు వచ్చాడంటే అదీ అభిమానం. ఇంతటి అభిమానం పూర్వజన్మ సుకృతం. నెలానెలా ఇస్తున్న పింఛన్లే మనం ఏ స్థాయిలో సంక్షేమం అందిస్తున్నామో చెబుతున్నాయి. దేశంలో ఏ రాష్ట్రమైనా 64 లక్షల మందికి పెన్షన్లు ఇస్తోందా...? ఏడాదికి రూ.33,000 కోట్లు కేవలం పింఛన్లు కోసం ఖర్చు చేసే రాష్ట్రం ఉందా...? మన ప్రభుత్వం దీనిని సాధ్యం చేసింది. మాటిచ్చిన విధంగా వివిధ వర్గాలకు రూ.4 వేలు, రూ.6 వేలు, రూ.10 వేలు, రూ.15 వేల వరకు పింఛన్లు ఇస్తున్నాం. ముందు 3 నెలల మొత్తాన్ని కూడా కలిపి ఇచ్చాం. 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి... మొదటి సంతకం మాట నిలబెట్టుకున్నాం. దీపం పథకం కింద నాడు గ్యాస్ కనెక్షన్ లు ఇచ్చాం. నేడు దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ప్రతి 4 నెలలకోసారి మీ అకౌంట్లో డబ్బులు వేస్తాం. ఎస్సీ వర్గీకరణకు ఉమ్మడి రాష్ట్రంలో నాంది పలికింది మనమే. ఏబీసీడీ కేటగిరీలు చేసి ఇబ్బందులు, సవాళ్లు అధిగమించి నేడు ఎస్సీ వర్గీకరణ చేసింది మన ప్రభుత్వమే. సోషల్ రీఇంజినీరింగ్‌లో ఇదొక చారిత్రక ఘట్టం. అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్లపై దృష్టిపెట్టాం. వీటి కోసం వందల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఏ ఒక్కరూ ఆకలితో బాధపడకూడదని 203 అన్న క్యాంటీన్లు తెరిచాం. అన్నక్యాంటీన్లను మూసేసి పేదల పొట్ట కొట్టిన వ్యక్తి మనకు అవసరమా.. అని అడుగుతున్నాను. 21 దేవాలయాల్లో నిత్యాన్నదానం ప్రారంభిస్తున్నాం. గత ప్రభుత్వం కేంద్ర ఇచ్చిన నిధులను దారిమళ్లించి... దుర్వినియోగం చేసింది. దీంతో కేంద్రం రాష్ట్రాన్ని బ్లాక్ లిస్టులో పెట్టింది. రాష్ట్ర వాటా నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేసిన 94 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 73 పథకాలు పునరుద్ధరించాం. ఇదీ మన చిత్తశుద్ధి.

**టీడీపీ అంటేనే బీసీల పార్టీ** తెలుగు దేశం అంటేనే బీసీల పార్టీ. టీడీపీకి బీసీలే వెన్నుముక. బీసీల రాజకీయ, ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి ఎప్పుడూ పెద్దపీట వేస్తాం. మొన్నటి బడ్జెట్ లో బీసీల కోసం రూ.47,456 కోట్లు కేటాయించాం. నాయి బ్రాహ్మణుల వేతనాలు రూ.25 వేలకు పెంచాం. చేనేతలకు జీఎస్టీ ఎత్తివేశాం. పవర్ లూమ్స్‌కు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్ 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయించాం. వడ్డెరలకు మైనింగ్ లీజులు ఇస్తాం. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవో రద్దు చేశాం. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా రూ.20 వేల ఆర్థిక సాయం కింద రూ. 259 కోట్లు ఇప్పటికే అందజేశాం. జీవాల కోనుగోలుకు యాదవులు, కురబలకు ఆర్థిక సాయం చేస్తాం. స్వర?కారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. పిఎం సూర్యఘర్ కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై ఉచితంగా సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేస్తున్నాం. సోలార్ విద్యుత్ పథకంలో బీసీలకు 3 కిలో వాట్లకు గాను మొత్తం రూ.98 వేలు సబ్సిడీ ఇస్తాం. అగ్రవరా?ల వారు తమ ఇళ్లపై సోలార్ ప్యానెళ్లు పెట్టుకుంటే రూ. 78 వేలు సబ్సిడీ ఇస్తాం. రైతులు పొలాల్లో పీఎం కుసుమ్ కింద సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేసుకోవాలి. వేద విద్యార్థులకు రూ.3 వేల భృతి, అర్చకుల జీతాలు రూ.15 వేలు, ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజన్లకు రూ.5 వేలు, పాస్టర్లకు రూ.5 వేలు చొప్పున గౌరవ వేతనాలు పెంచాం. ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నాం. అమరావతిలో 5 ఎకరాల్లో పొట్టి శ్రీరాములు విగ్రహం, స్మారకం నిర్మిస్తాం. జూనియర్ న్యాయవాదులకు భృతి చెల్లిస్తున్నాం. టెక్నాలజీ ద్వారా పాలనను సులభం చేస్తాం. సాంకేతికతతో అవినీతికి తావులేకుండా చేస్తాం. దేశంలోనే ప్రథమంగా వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 'మన మిత్ర'తో 380 సేవలు అందిస్తున్నాం. త్వరలో ఈ సేవల్ని 500కు పెంచుతాం. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై ప్రజాభిప్రాయంతో సేవలు మెరుగుపరుస్తున్నాం.

**ప్రభుత్వ ఉద్యోగులకు లబ్ధి** టీచర్‌లకు మేలు చేసేలా 117 జీవో రద్దు చేశాం. పోలీసులకు రూ.213 కోట్ల సరెండర్ లీవ్‌ల సొమ్ము ఇచ్చాం. గత ప్రభుత్వం ఉద్యోగులను అవమానాలకు గురిచేసింది. వారి పిఎఫ్ సొమ్మును కూడా మింగేసింది. నేడు మన కూటమి ప్రభుత్వంలో ఉద్యోగులకు ఒకటవ తేదీనే జీతాలు ఇవ్వడమేకాకుండా... ఏడాది కాలంలో రూ.7,500 కోట్లు వివిధ మొత్తాల కింద విడుదల చేశాం. అంగన్‌వాడీలు, ఆశాలకు రూ.1.5 లక్షల మేర లబ్ది చేకూరేలా గ్రాట్యుటీ అమలు చేశాం.

**భూ బకాసురుల ఆటలు సాగవు** గత ప్రభుత్వం చేసిన దుర్మార్గాలకు, భూ మాఫియాలకు ప్రజలు అల్లాడిపోయారు. నా రాజకీయ జీవితంలో ఈ స్థాయి భూ సమస్యలు ఎప్పుడూ చూడలేదు. పేదలను దోచుకునేందుకు 22 %ూ%ను అస్త్రంగా చేసుకున్నారు. ఆస్తులను వివాదాల్లోకి నెట్టారు. అధికారంలోకి రాగానే ప్రజల భూములకు రక్షణ లేకుండా చేసిన ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేశాం. కొత్తగా యాంటీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తెచ్చాం. మనం అధికారంలోకి రాకపోయుంటే మీ భూములన్నీ లాక్కునేవారు. రాబోయే మహానాడు కల్లా భూ సమస్యలు పూర్తిగా పరిష్కారం చేస్తానని హామీ ఇస్తున్నాను.

**4 ఏళ్లలో మెగా ప్రాజెక్టులు, మెగా లక్ష్యాలు** గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతోనే ఢిల్లీలో మనకు పరపతి పెరిగింది. కేంద్ర సాయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటున్నాం. పోలవరం ప్రాజెక్టును గాడిన పెట్టాం. 2027, డిసెంబర్ లోగా పోలవరం పూర్తిచేసే బాధ్యత నాది. విశాఖ స్టీల్ ప్లాంట్ సెంటిమెంట్ కాపాడాం... రైల్వే జోన్ ఏర్పాటయ్యేలా చూశాం. మూడు ముక్కలాటతో రాజధాని లేకుండా చేశారు. మన ప్రభుత్వం వచ్చేసింది. అమరావతికి రూ. 15 వేల కోట్లు సమకూర్చేందుకు కేంద్రం సహకరించింది. ఇంటింటికీ నీళ్లు అందించాలనేది ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచన. అయితే గత పాలకులు కేంద్రం తెచ్చిన జల్ జీవన్ మిషన్, అమృత్ వంటి పథకాలను కూడా నిర్వీర్యం చేశారు.

**యువత కలలు నెరవేరుస్తున్నాం** మొన్నటి విజయంలో యువత భాగస్వామ్యం మరువలేం. వారి భవిష్యత్ కోసమే నేను పనిచేసేది. యువశక్తికి అవకాశాలు కల్పిస్తే... అదుతేలు చేస్తారని నేను బలంగా నమ్ముతాను. అందుకే ప్రమాణ స్వీకారం చేసిన మొదటి రోజు నుంచే 20 లక్షల ఉద్యోగాల కల్పిస్తామని చెప్పాం. దాని కోసమే కష్టపడుతున్నాను. రూ. 7 లక్షల 50 వేల కోట్ల 6 లక్షలమందికి ఉద్యోగాల కోసం పెట్టుబడులు వచ్చాయి. మీ రాష్ట్రంలో భూతం ఉంది. రావాలంటే భయమేస్తోందని కొందరు పారిశ్రామికవేత్తలు అన్నారు. ఆ భూతాన్ని భూ స్థాపితం చేస్తున్నామని భరోసా ఇచ్చాను. నూతనంగా తీసుకువచ్చిన 20కు పైగా పాలసీలతో ఫలితాలు వస్తున్నాయి. ఇప్పటికి రూ.4.95 లక్షల కోట్ల పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకున్నాం. ఏడాదిలో దేశీయ పెట్టుబడుల్లో అగ్రస్థానంలో ఉన్నాం. వృద్ధి రేటులో దేశంలో రెండో స్థానానికి వచ్చాం. అమరావతికి క్వాంటమ్ వ్యాలీ, విశాఖకు గూగుల్, టీసీఎస్... అలాగే రాష్ట్రంలో రిలయన్స్, ఆర్సెల్లార్ మిట్టల్, బీపీసీఎల్, ఎన్టీపీసీ, ఎల్జీ వంటి సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి. నాలెడ్జ్ ఎకానమీలో రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్ గా తీర్చిదిద్ది యువతకు ఉపాధి కల్పించడంతో పాటు వర్క్ ఫ్రమ్ అవకాశాలు ఇస్తాం. మళ్లీ చెపుతున్నా %×ూవీ ఔ×ుఎ౯ాఖ........ ×ూవీ ఔ×ుఎ౯ాఖుఎ%. యువతే నా బలం. యువతపైనే నా ఆశలు. మిమ్మల్ని పైకి తీసుకొచ్చే బాధ్యత నాది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తాం.

**అభివృద్ధి వికేంద్రీకరణ.... రాయలసీమ డిక్లరేషన్** రాయలసీమ అంటే రాళ్ల సీమ కాదు....రాయలసీమను రాష్ట్రానికి ఒక మణిహారంగా మారుస్తాం. రాయల సీమ అభివృద్ధికి ప్రధాన అడ్డంకి ఫ్యాక్షనే అని నాడే గుర్తించాం. సీమ గడ్డపై ఫ్యాక్షన్ ఉండకూడదని కఠినంగా వ్యవహరించాను. రాయల సీమ అభివృద్ధికి మన దగ్గర ప్రత్యేక బ్లూప్రింట్ ఉంది. ఎడ్యుకేషన్ సంస్థలు, ఇరిగేషన్, హార్టికల్చర్, పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ, టూరిజం, హైవేలు, పారిశ్రామిక కారిడార్లు, ఇండస్ట్రియల్ నోడ్ లతో సీమలో ఏ జిల్లాకు ఏం చెయ్యాలో పక్కా ప్రణాళిక ఉంది. ఇప్పటికే తిరుపతిలో %××ు, ××ూజు=%, ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, కర్నూలు ఉర్దూ యూనివర్సిటీ, %××ు -ఐవీ%, అనంతపురంలో సెంట్రల్ యూనివర్సిటీ, నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ వంటి సంస్థలు మనం తెచ్చాం. కడపలో హజ్ హౌస్ మొదలుపెట్టి 90 శాతం నిర్మిస్తే... గత ప్రభుత్వం దాన్ని పూర్తి చేయలేదు. 6 నెలల్లో హజ్ హౌస్ పూర్తి చేస్తాం. లేపాక్షి - ఓర్వకల్ కారిడార్‌లో డిఫెన్స్, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్ సిటీ, ఆటోమొబైల్ పరిశ్రమలు, డ్రోన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు తీసుకొస్తాం. కర్నూలులో హైకోర్టు బెంచ్‌కు కేంద్రానికి ప్రతిపాదనలు పంపాం. ఆరోజు ఓబులాపురం మైన్స్ పేరుతో దొంగ వ్యాపారం చేసి ఇనుప ఖనిజాన్ని విదేశాలకు తరలించారు. ఆ స్కామ్ లో భాగస్వాములు జైల్లో ఉన్నారు. కడప స్టీల్ ప్లాంట్‌కు నేను శంకుస్థాపన చేస్తే మళ్లీ భూమి పూజ చేసి నాటకాలాడారు. జూన్ 12 లోగా కడపలో స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభిస్తాం. ఫేజ్ 1లో రూ.4,500 కోట్లతో, ఫేజ్ 2లో మరో రూ.4,500 కోట్లతో స్టీల్ ప్లాంట్ నిర్మిస్తాం. ఇది పూర్తి చేసి 6 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్‌ల అభివృద్ధి పనులు రూ. 5 వేల కోట్లతో జరుగుతున్నాయి.

**సీమలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం** నీటి విలువ, రైతు కష్టం విలువ తెలిసిన పార్టీ తెలుగు దేశం. రాయలసీమకు సాగునీళ్లు ఇవ్వాలని మొదట ఆలోచన చేసిందే ఎన్టీఆర్. సీమకు నీళ్లిస్తాం. తెలుగుగంగ, కెసి కెనాల్ అభివృద్ధి, హంద్రీనీవా, గాలేరు - నగరి, మచ్చుమర్రి లిఫ్ట్ వంటి ప్రాజెక్టులు టీడీపీ హయాంలో చేపట్టినవే. వేదవతి, అలగనూరు, గండికోట లిఫ్ట్ ప్రాజెక్టులు మన చొరవే. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్ట్‌ను పునర్ నిర్మిస్తాం. నాటి మన ప్రభుత్వంలో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై రూ.12,441 కోట్లు ఖర్చు చేస్తే వైసీపీ ఖర్చు చేసింది కేవలం రూ. 2 వేల కోట్లు మాత్రమే. సీమలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వాలని పోలవరం-బనకచర్ల కు రూపకల్పన చేశాం. వంశధార నుంచి పెన్నా వరకూ నదుల అనుసంధానం జరుగుతుంది. నేను సంకల్పం చేస్తే వదలను. హంద్రీనీవా సుజల స్రవంతి ఫేజ్ 1, ఫేజ్ 2 కోసం రూ.3,873 కోట్లతో పనులు చేస్తున్నాం. గాలేరు నగరి పనులు పూర్తి చేసి జలాలు కడపకు తీసుకురావడానికి అవసరమైన రూ. 1,000 కోట్లు ఇప్పుడే విడుదల చేస్తున్నాను. రాయలసీమను ఉద్యానవన పంటలకు చిరునామాగా చేస్తాం. గండికోట ఎపి గ్రాండ్ క్యానియన్. దీన్ని ఉత్తమ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం. అక్కడే శ్రీకృష? దేవరాయుల 100 అడుగుల విగ్రహం పెట్టి... ప్రజల అభిమతం నెరవేరుస్తాం. తిరుపతి, ఒంటిమిట్ట, కాళహస్తి, కాణిపాకం, శ్రీశైలం, అహోబిలం, మంత్రాలయం, పుట్టపర్తి క్షేత్రాలను టెంపుల్ టూరిజం కింద అభివృద్ధి చేస్తాం. సీమలో రాబోయే రోజుల్లో పేదరికం ఉండదు. రాష్ట్రానికి మణిహారంగా తయారుచేస్తాం. ప్రజల జీవితాలు మార్చేది మంచి పాలన, మంచి పాలసీలు మాత్రమే. కులం, మతం, ప్రాంతం కాదు. అందుకే ప్రజలు ఏ పార్టీ మంచిచేస్తుంది.. ఏ పాలకుడు అభివృద్ధి చేస్తాడు అనేది చూడాలి. 2019లో తెలుగు దేశం రాకపోవడం వల్ల ఎంత నష్టపోయారో ప్రజలు మరిచిపోకూడదు. 2004 వరకూ తెలంగాణలో టీడీపీ చేసిన అభివృద్ధి ఆ రాష్ట్రాన్ని ఎకానమీలోనే దేశంలోనే నెంబర్ వన్ చేసింది. నాడు గెలిచి ఉంటే... ఇప్పుడు మనం చెప్పుకున్న పనుల్లో అనేకం గతంలోనే పూర్తయ్యేవి. తెలుగుదేశం అధికారానికి దూరమైన ప్రతి సారీ.... రాష్ట్రం అంథకారంలోకి వెళిపోతుంది. అందుకే చెపుతున్నా... మంచి పాలకులు కొనసాగాలి. అభివృద్ధి అనేది వైకుంఠపాళి కాకూడదు. అప్పుడే అనుకున్న ఫలాలు ప్రజలకు అందుతాయి.

**6 శాసనాలతో అదుతే ఫలితాలు**

'ఈ మహానాడులో తీర్మానించుకున్న 6 శాసనాలతో నూతనత్వాన్ని, కొత్త నాయకత్వాన్ని తెచ్చాం. ఈ శాసనాలను తూచా తప్పకుండా అమలుచేసి తిరుగులేని ఫలితాలు సాధిద్దాం. స్వరా?ంధ్ర-2047 లక్ష్యాన్ని సాధించే క్రమంలో ప్రతీ ఏడాది ఏం చేశామో చెపుతాం. 2029 నాటికి పేదరికం లేని సమాజమే లక్ష్యం. ప్రతి ఒక్కరికీ ఇళ్లు కట్టించి , కనీస అవసరాలు తీర్చుతాం. కార్యకర్తే అధినేత అని మరోసారి చెబుతున్నాను. ప్రస్తుతం రాష్ట్రంలో తలసరి ఆదాయం రూ. 2 లక్షల 67 వేలు. వచ్చే 22 ఏళ్లలో దానిని రూ.55 లక్షల చేసే బాధ్యత నేను తీసుకుంటాను. వెల్తీ, హెల్తీ, హ్యాపీ మన నినాదం. నా జీవితంలో ఇలాంటి మహానాడును చూడలేదు. వచ్చే నెల జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి శ్రీకారం చుడతున్నాం. విశాఖ ఆర్కే బీచ్ పక్కన ఐదు లక్షలమంది యోగా చేస్తారు. ఇదో ప్రపంచ రికార్డు. రాష్ట్రమంతటా 2 కోట్లమంది యోగా చేస్తారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, పేదరికం లేని సమాజం తీసుకొస్తానని హామీ ఇస్తున్నాను' అని సీఎం చంద్రబాబు అన్నారు. కార్యక్రమం చివరిలో కోడూరు నుంచి సైకిల్‌పై వచ్చి మహానాడుకు హాజరైన కార్యకర్తను సీఎం సన్మానించారు. ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి విజ్ఞప్తి మేరకు కడపకు తాగునీటి సమస్యను పరిష్కరించడంతో పాటు, బుగ్గవంక చెరువు అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని ముఖ్యమంత్రి సభా వేదికగా హామీ ఇచ్చారు.

# పైసలు.. పైరవీలు..!

సైతం పైసలిస్తే.. పోస్టిం గ్‌కు సిఫారసు చేస్తామని అన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రెండు రోజులు విజయవాడలో జరిగిన కౌన్సిలింగ్‌కు నాయ కుల సిఫార్సులతో అధికారులు హాజరైనట్లు సమాచారం. కానీ ఇప్పటి వరకు వారికి ఉత్తర్వులు అందలేదు. ఉమ్మడి జిల్లాలోని ఆదోని, నంద్యాల, కర్నూలు మార్కెట్‌యార్డుల సెక్రటరీ పోస్టులు ఎవరికి దక్కుతాయనే విషయంలో ఆ శాఖ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది.ఉమ్మడి కర్నూలు జిల్లా పరిధిలో కర్నూలు- 07, నంద్యాల -08 చొప్పున మొత్తం ఉమ్మడి జిల్లాలో 15 మార్కె ట్ యార్డులు ఉన్నాయి. అయితే ఇందులో ఆదోని, కర్నూలు, నంద్యాల మార్కెట్ యార్డులకు మాత్రం డిమాండ్ ఉంది. అయితే ఆదోని సెక్రటరీ ఇటీవల రిటైర్ కావడంతో ఆ పోస్టు ఖాళీగా ఉంది. ఈ పోస్టు రాష్ట్రంలోనే ప్రధానమైన వాటిలో ఒకటి. ఇలాంటి పోస్టుకు ముగ్గురు అధికారులు పోటీ పడుతున్నట్లు తెలిసింది. ఆ తర్వాత కీలమైనది కర్నూలు మార్కెట్‌యార్డు సెక్రటరీ పోస్టు. ఇక్కడ అనంతపురం మార్కెట్ యార్డు అధికారి ప్రస్తుతం ఇన్‌చార్జి సెక్రటరీగా (ఓడీలో) పనిచేస్తున్నారు. ఇక్కడి రెగ్యులర్ అధికారి అనంత పురం యార్డులో ఇన్‌చార్జిగా (ఓడీ) రూపంలో పనిచేస్తు న్నారు. ఈ క్రమంలో కర్నూలు ఇన్‌చార్జి హోదాలో పనిచేస్తు న్న సదరు సెక్రటరీనే రెగ్యులర్‌గా తెచ్చుకోవాలని ముమ్మర ప్రయత్నాలు చేసినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే రెగ్యులర్ స్థానం కలిగిన అధికారి(అనంతపురంలో పనిచేసే) సైతం ఈ బదిలీల్లో యథాస్థానానికి రావాలని యోచిస్తు న్నట్లు తెలిసింది. సాధ్యపడకపోతే.. నంద్యాలకు లేదా.. ఆదోనికి పోస్టింగ్‌కు ఇవ్వాలని ఇటీవల జరిగిన కౌన్సిలింగ్‌లో సదరు అధికారి మొర పెట్టుకున్నట్లు సమాచారం.

**కౌన్సెలింగ్ జరిగినా..**

వాస్తవంగా ఈనెల ఆఖరికి బదిలీ ప్రక్రియ కొలిక్కి రానుంది. ఆయితే.. మార్కెటింగ్ శాఖ అధికారులు ఈనెల 22వరకు ఆప్షన్ ఇచ్చారు. ఆ తర్వాత 26, 27వ తేదిలో విజయవాడలో డైరెక్టర్ విజయసునీత కౌన్సెలింగ్ పూర్తి చేశారు. ఆయితే.. ఈ ఉమ్మడి జిల్లాలోని ఈ మూడు సెక్రటరీ పోస్టుల ఎంపికపై ఆ శాఖ మంత్రి సంతకం కూడా ఉండాలి. సదరు మంత్రి మహానా డులో ఉండటంతో ఉత్తర్వులు జాబితా జాప్యమవుతోంది. ఎవర్ని ఎక్కడికి బదిలీ చేశారో..? ఎవరికి ఎక్కడ పోస్టింగ్ ఇచ్చారో...? ఎవరి ప్రయత్నం ఫలించిందో...? ఇప్పటికీ తెలియకపోవడంతో పరిస్థితి ఉత్కంఠ భరితంగా ఉంది. ఈ పోస్టుల ఎంపికపై మరో రెండు రోజుల్లో స్పష్టత రావచ్చు.

**ఆ రెండు పోస్టులకు రూ.లక్షల్లో..?** అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఆదోని మార్కెట్‌యార్డు సెక్రటరీ పోస్టుపై ముగ్గురు అధికారులు కన్నేశారని తెలిసింది. ఈ పోస్టు పొందాలంటే సుమారు రూ. 7 లక్షల నుంచి రూ. 10లక్షలు వెచ్చించాల్సి వస్తోందని తెలిసింది. ఆయినప్పటికీ ముగ్గురు అధికారులు తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు సాగిస్తున్నారని సమాచారం. ఉమ్మడి జిల్లాలోని ఓ సెక్రటరీ, విజయవాడ పరిసర ప్రాంతాల్లో పనిచేస్తున్న ఇద్దరు సెక్రటరీలు తీవ్ర స్థాయిలో పోటీ చేసినట్లు తెలిసింది. కర్నూలు జిల్లాకు పడమర దిశలో పనిచేస్తున్న సెక్రటరీ కూడా అడిగినట్లు సమాచారం. ఇదే తరహాలో కర్నూలు మార్కెట్‌యార్డు సెక్రటరీ పోస్టు కూడా రూ. 5 నుంచి రూ.7లక్షలు వెచ్చించాల్సి వస్తోందని ఆ శాఖ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో అక్కడే ఇన్‌చార్జిగా పనిచేస్తున్న అధికారి రెగ్యులర్ కావడం కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. కాకపోతే.. ఇక్కడి రెగ్యులర్‌గా ఉండి.. గతంలో భంగపాటుకు గురైన అనంతపురంలో ఇన్‌చార్జి సెక్రటరీగా పనిచేస్తున్న అధికారి తనను రెగ్యులర్ స్థానమైన కర్నూలులోనే ఉంచాలని కోరినట్లు సమాచారం. లేకపోతే.. నంద్యాల, ఆదోని పోస్టుల్లో ఎక్కడైనా కేటాయించాలని కౌన్సిలింగ్‌లో కోరినట్లు తెలిసింది. ఇదే తరహాలో ఉమ్మడి జిల్లాలో పనిచేసే మరో సెక్రటరీ కూడా కర్నూలుకు ట్రై చేస్తున్నట్లు తెలిసింది. ఇదే క్రమంలో నంద్యాలకు విజయవాడ పరిసర ప్రాంతాల్లో పనిచేసే మరో సెక్రటరీ(ఇద్దరిలో ఒకరు) అటు ఫలించకపోతే..కనీసం నంద్యాలకు అవకాశం కల్పించాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో అనుకున్న విధంగా జరగకపోతే.. ఆదోని తప్ప.. మిగిలిన ఇద్దరు సెక్రటరీలు యథాస్థానంలో ఉండాలని కూడా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. తాము కోరుకున్న చోటికైతే వెళ్తాం.. లేకుంటే ఇక్కడే ఉండిపోతాం అన్నట్టుంది ఇద్దరు సెక్రటరీల పరిస్థితి.

## రాజారెడ్డి అంటే ధైర్యం, సాహసం, పట్టుదల: షర్మిల

వైఎస్సార్ షర్మిల పీసీసీ అధ్యక్షురాలిగా వైఎస్ రాజారెడ్డి శతజయంతి సందర్భంగా అరుదైన ధైర్యం, సాహసం, పట్టుదలను గుర్తు చేస్తూ ఆయన సమాధి వద్ద తల్లి విజయలక్ష్మితో కలిసి నివాళులు అర్పించారు. అనంతరం పులివెందులలోని చర్చి వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.



రాజారెడ్డి అంటే ధైర్యం, సాహసం, పట్టుదల: షర్మిల

### ఆయన శతజయంతి సందర్భంగా తల్లితో కలిసి నివాళులు

'రాజారెడ్డి అంటేనే ధైర్యం, సాహసం, పట్టుదల' అని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. వైఎస్ రాజారెడ్డి శతజయంతి సందర్భంగా గురువారం ఉదయం 9.30 గంటల ప్రాంతంలో పులివెందులలో వైఎస్ షర్మిల, వైఎస్ సతీమణి విజయలక్ష్మి... రాజారెడ్డి సమాధి వద్ద పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రార్థనలు చేశారు. అనంతరం పులివెందులలోని సీఎస్ఐ చర్చి వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కుటుంబం పట్ల రాజారెడ్డి చూపిన బాధ్యతను, అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

# శైవులు శివున్ని మూర్తి రూపములో, లింగ రూపములోనూ పూజిస్తారు.

మంత్రాలయం మే29 (పల్లె వెలుగు ప్రతినిధి) శైవులు శివున్ని లిఃగరూపంలో పూజిస్తారు.కానీ లింగరూపమే అందులో ప్రధానమైనదిగా భావిస్తారు. ప్రతి లింగములో శివునియొక్క జ్యోతిస్వరూపం వెలుగుతుంటుందని శైవుల నమ్మకం. అయితే వీటిలో ద్వాదశ జ్యోతిర్లింగాలు అని పిలువబడే పన్నెండు లింగాలు అత్యంత ముఖ్యమైనవిగా అనాది నుండి భావించ బడుచున్నది. అవి 1.సోమనాథుడు విరవల్ రేవు, ప్రభాస్ పట్టణము, సౌరాష్ట్ర, కథియవార్, గుజరాత్ దీనిని ప్రభాస క్షేత్రము అంటారు. చంద్రునిచే ఈ లింగం ప్రతిషి'ంపబడినదని స్థలపురాణము. 2.మల్లికార్జునుడు – శ్రీశైలము, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ ఇక్కడ క ృషా?నది పాతాళ గంగగా వరి?ంపబడింది. ఈ క్షేత్రము అష్టాదశ శక్తి పీఠములలో ఒక్కటి. ఆది శంకరాచార్యుడు శివానంద లహరిని ఇక్కడే వ్రాశాడు. ఇక్కడ అమ్మవారు భ్రమరాంబాదేవి. 3.మహాకాళుడు (అవంతి) ఉజ్జయిని, మధ్యప్రదేశ్ క్షిప్రానది ఒడ్డున ఉంది.
ఈనగరములో 7 సాగర తీర్థములు, 28 తీర్థములు, 84 సిద్ధ లింగములు,30శివలింగములు,అష్టభైరవులు,ఏకాదశరుద్రులు వందలాది దేవతా మందిరములు, జలకుండము ఉన్నాయి.
4.ఓంకారేశ్వరుడు, అమలేశ్వరుడు మామలేశ్వరము, మధ్య ప్రదేశ్ నర్మద (రేవా) నదీతీరమున వెలసెను. ఇక్కడ ఒకే లింగము రెండు బాగములుగా ఉండి, రెండు పేర్లతో పూజింప బడుతున్నది. అమ్మవారు అన్నపూర?.
5.వైద్యనాథుడు (అమ ృతేశ్వరుడు) పర్లి (కాంతిపూర్), దేవొగడ్ బీహార్ బ్రహ్మ, వేణు, సరస్వతీ నదుల సమీపములో నున్నది. సహ్యాద్రి కొండల అంచున ఉన్నది. అమ ృత మథనానంతరము ధన్వంతరిని, అమ ృతమును ఈ లింగములో దాచిరనీ, స్ప ృశించిన భక్తులకు అమ ృతము లభించుననీ నమ్మకము. 6.భీమశంకరుడు డాకిని, భువనగిరి జిల్లా, పూనే వద్ద, మహారాష్ట్ర చంద్రభాగ (భీమ) నది ఒడ్డున, భీమశంకర పర్వతములవద్ద త్రిపురాపుర సంహారం అనంతరము మహాశివుడు విశ్రాంతి తీసికొన్న చోటు. అమ్మవారు కమలజాదేవి. శాకిని, ఢాకిని మందిరములు కూడా యున్నవి. మోక్ష కుండము, జాన కుండము ఉన్నాయి. 7.రామేశ్వరుడు. రామేశ్వరము, తమిళనాడు శ్రీరాముడు పరమశివుని అర్చించిన స్థలము కాశీ గంగా జలమును రామేశ్వరమునకు తెచ్చి అర్చించిన తరువాత, మరల రామేశ్వరములోని ఇసుకను కాశీలోకలుపుట సంప్రదాయం. ఇక్కడ అమ్మవారు పర్వత వర్ధినీదేవి.
8.నాగేశ్వరుడు(నాగనాథుడు) (దారుకావనము) ద్వారక వద్ద, మహారాష్ట్ర ఈజ్యోతిర్లింగము ద్వారక, ఔధ్ గ్రామ్, ఆల్మోరా (ఉత్తరప్రదేశ్) అను మూడు స్థానములలో ఉన్నట్లు చెబుతారు.
9.విశ్వనాథుడు వారణాసి, ఉత్తరప్రదేశ్ కాశీ అని కూడా ప్రసిద్ధము వరుణ, అసి నదులు గంగానదిలో కలిసే స్థానము పరమపావన తీర్థము ఇక్కడ అమ్మవారు అన్నపూరే?శ్వరి.
10.త్రయంబకేశ్వరుడు నాసిక్, మహారాష్ట్ర గౌతమీ తీరమున ఇక్కడి లింగము చిన్న గుంటవలె కనిపించును, అందులో బ్రహ్మ, విషు?, మహేశ్వరులప్రతీకగా మూడు చిన్న (బొటనవేలివంటి) లింగములున్నవి. అమ్మవారు కొల్హాంబిక. గంగాదేవి మందిరము కూడా ఉంది. కుశావర్త తీర్థము, గంగాద్వారా తీర్థము, వరాహతీర్థము ముఖ్యమైనవి. 12.సంవత్సరంల కొకమారు జరిగే



సింహస్థపర్వము పెద్ద పండుగ. 11.కేదారేశ్వరుడు హిమాలయాలలో, గర్ వాల్ జిల్లా, ఉత్తరప్రదేశ్ మందాకినీ నదీ సమీపంలో మంచు కారణంగా ఈదేవాలయం సంవత్సరానికి ఆరు నెలలు మాత్రమే దర్శనమునకు తెరచి ఉంటుంది. 12.ఘ ృషే?శ్వరుడు (కుసుమేశ్వరుడు) వెరుల్ నగర్, ఔరంగాబాదు ఎల్లోరా గుహల వద్ద, మహారాష్ట్ర.

# తెలుగుభాష పదాలపై సరదాగా నవ్వుకుందాం.

మంత్రాలయం మే29 (పల్లె వెలుగు ప్రతినిధి) మన తెలుగు భాషపై చమత్కారంతో కూడిన మాటలు ఉంటాయి గానీ పెరుగు పుంత ఉండదు. పలకరింపు ఉంటుంది గానీ పుస్తకరింపు ఉండదెందుకు? పిల్లకాలవ ఉంటుంది గానీ పిల్లోడి కాలవ ఉండదు. ఎందువల్లనో? పామాయిల్ ఉంటుంది గాని తేలు ఆయిలు ఉండదండి. కారు మబ్బులు ఉంటాయి గానీ బస్సు మబ్బులు ఉండ వేమిటో! ట్యూబ్ లైటు ఉంది గానీ టైర్ లైటు ఉండదు. ట్రాఫిక్ జామ్ ఉంటుంది గానీ ట్రాఫిక్ బ్రెడ్ ఉండదు. వడదెబ్బ ఉంటుంది గానీ ఇడ్లీ దెబ్బ ఉండదండి.నిద్రగన్నేరు చెట్టు ఉంటుంది గానీ మెలకువ గన్నేరు చెట్టు ఉండదండి. ఆకురాయి ఉంటుంది గానీ కొమ్మరాయి" ఉండదండి. పాలపిట్ట ఉన్నది గానీ పెరుగు పిట్ట, గానీ, మజ్జిగ పిట్టగానీ ఉంటే ఒట్టు. వడ్రంగి పిట్ట ఉంది గానీ ఇంకో వ ృత్తి పిట్ట లేదు ఎందుకనో చుట్టరికాలు మాత్రమే ఉంటాయి గానీ సిగరెట్టరికాలు బీడీరికాలూ ఉండ వేమిటో. రంగులరాట్నం ఉంటుంది గానీ బ్లాక్ అండ్ వైట్ రాట్నం సరదాగా నవ్వుకుందాం మన తెలుగు భాష పై చమత్కారం తో కూడిన మాటలు. నెలవంక ఉంటుంది గానీ వారంవంక ఉండదు అదేంటో పాలపుంత ఉంటుంది గానీ పెరుగు పుంత ఉండదు. పలకరింపు ఉంటుంది గానీ పుస్తకంరింపు ఉండ దెందుకు? పిల్లకాలవ ఉంటుంది గానీ పిల్లోడి కాలవ ఉండదు. ఎందువల్లనో? పామాయిల్ ఉంటుంది గానీ తేలు ఆయిలు ఉండదండి. కారు మబ్బులు ఉంటాయి గానీబస్సు మబ్బులు ఉండ వేమిటో! ట్యూబ్ లైటు ఉంది గానీ టైర్ లైటు ఉండదు. ట్రాఫిక్ జామ్ ఉంటుంది గానీ ట్రాఫిక్ బ్రెడ్ ఉండదు. వడదెబ్బ ఉంటుంది గానీ ఇడ్లీ దెబ్బ ఉండదండి. నిద్రగన్నేరు చెట్టు ఉంటుంది గానీ మెలకువ గన్నేరు చెట్టు ఉండదండి.షఆకురాయి ఉంటుంది గానీ కొమ్మరాయి ఉండదండి. పాలపిట్ట ఉన్నది గానీ పెరుగు పిట్ట, గానీ మజ్జిగ పిట్ట గానీ ఉంటే ఒట్టు. వడ్రంగి పిట్ట ఉంది గాని ఇంకో వ ృత్తి పిట్ట లేదు ఎందుకనో చుట్టరికాలు మాత్రమే ఉంటాయి గానీ సిగరెట్టరికాలు బీడీరికాలూ ఉండ వేమిటో. రంగులరాట్నం ఉంటుంది గానీబ్లాక్ అండ్ వైట్ రాట్నం ఉండ దెందుకని? ఫైర్ స్టేషన్లో ఫైర్ ఉండదండి. పులిహోరలో పులి ఉండదండి. నేతి బీరకాయలో నెయ్యి ఉండదు. మైసూర్ పాక్ లో మైసూర్ ఉండనే ఉండదు. మైసూర్ బజ్జిలో మైసూర్ వుండదండి. గాలిపటంలో గాలి ఉండదండి.గల్లాపెట్టిలో గల్లాఉండదండి.చివరాఖరుగా ఫేసుబుక్కులో పుస్తకం వుండదండి. యూ ట్యూబులో గొట్టం ఉండదండి. హాస్యం మనస్సును ప్రశాంతత చేస్తుంది. ఇతర గ్రూప్స్ లో షేర్ చేయండి దెందుకని? ఫైర్ స్టేషన్ లో ఫైర్ ఉండదండి. పులిహోరలో పులిఉండదండి. నేతి బీరకాయలో నెయ్యి ఉండదు. మైసూర్ పాక్ లో మైసూర్ ఉండనే ఉండదు. మైసూర్ బజ్జిలో మైసూర్ ఉండదండి. గాలిపటంలో" గాలి ఉండదండి. గల్లాపెట్టిలో గల్లా ఉండదండి. చివరగా ఫేసు బుక్కులో పుస్తకం వుండదండి.యూ ట్యూబులో గొట్టం ఉండదండి. హాస్యం మనస్సును ప్రశాంతత చేస్తుంది!

# మే 31 ఛలో సిద్దేశ్వరం

## -రాయలసీమ సాగునీటి హక్కుల సాధనే లక్ష్యంగా ప్రజా బహిరంగ సభ

## - వేలాదిగా తరలిరావాలని ప్రజలకు పిలుపునిచ్చిన బొజ్జా దశరథరామిరెడ్డి.

నంద్యాల ప్రతినిధి. మే 29 . (పల్లె వెలుగు ):శ్రీశైలం రిజర్వాయర్ వద్ద పెద్ద గోతి పడినా అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయినా అలుగునూర్ రిజర్వాయర్ తెగిపోయినా గోరుకల్లు రిజర్వాయర్ కట్టలు కుంగిపోయినా తుంగభద్ర ప్రాజెక్టుల గేట్లకు భద్రత లేకున్నా వాటి పటిష్ట భద్రతకై నేటి వరకు పాలకులలో ఏ మాత్రం చలనం లేదని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి తీవ్రంగా విమర్శించారు.సిద్దేశ్వరం అలుగు ప్రజా శంఖుస్థాపన 9 వ వార్షికోత్సవం సందరరేగా రాయలసీమ సాగునీటి సాధన సమితి నంద్యాల జిల్లా సంగమేశ్వరంలో మే 31 న నిర్వహిస్తున్న ప్రజా బహిరంగసభ నిర్వహిస్తున్న నేపథ్యంలో గురువారం నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా ఒక ప్రకటన విడుదల చేసారు.రాయలసీమలోని అనేక ప్రాజెక్టుల ప్రధాన కాలువల, ఉపకాలువల, పంట కాలువల, డిస్ట్రిబ్యూటరీల రూపురేఖలే లేకుండా చిద్రమైపోయినాయనీ,

ప్రపంచ వారసత్వం సాగునీటి ప్రాజెక్టుగా గుర్తింపు పొందిన కేసీ కెనాల్ ఆయకట్టుకు నీరు ఎంతవరకు ఇస్తారో భరోసా ఇచ్చే పరిస్థితులు లేకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఎనిమిది దశాబ్దాల కిందట నిర్మాణం అయిన తుంగభద్ర ఎగువ కాలువ, తుంగభద్ర దిగువ కాలువల కింద హక్కుగా ఉన్న 4,36,000 ఎకరాల ఆయకట్టు భూమిలో కేవలం 1,30,000 ఎకరాల ఆయకట్టుకు మాత్రమే నేటికీ నీరు లభిస్తుండడం రాయలసీమ పట్ల పాలకుల వివక్షతకు నిదర్శనం కాదా అని ప్రశ్నించారు.నాలుగు దశాబ్దాల కింద నిర్మాణం మొదలైన తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా, వెలుగొండ ప్రాజెక్టులు పాలకుల నిర్లక్ష్యం వలన ఇంకా మూడు దశాబ్దాలైనా పూర్తి అయ్యే పరిస్థితులు లేకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాయలసీమలోని అనేక చెరువుల తూముల, అలుగుల, కట్టల అధోగతి పాలైనా వాటి మరమ్మత్తులకు నిధుల



మంజూరుకు ప్రభుత్వం ముందుకు రావడం లేదని విమర్శించారు.రాయలసీమ ప్రగతి చేపట్టేలాగా పాలకులపై ఒత్తిడి తెద్దాం ప్రతి గడప నుంచి సిద్దేశ్వరానికి కదులుదాం వెనుకబడిన ప్రాంతాల అభివ ృద్ధి సాధన ఉద్యమంలో భాగస్వామ్యులవుదాం ..మే 31 న సంగమేశ్వరంలో జరిగే ప్రజా బహిరంగసభ విజయవంతానికై ప్రజలు వేలాదిగా తరలిరావాలని బొజ్జా ప్రజలకు పిలుపునిచ్చారు.

## టీడీపీ కార్యకర్త కిరణ్ కుమార్ కు అండగా ఉంటాం

### జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత

కడపచీఫ్ బ్యూరోమే 29 పల్లె వెలుగు విద్యుదాఘాతానికి గురైన టీడీపీ కార్యకర్త కిరణ్ కుమార్ రెడ్డిని అన్ని విధాలా ఆదుకుంటామని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. నగరంలోని ఓ ప్రైవేటు సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కిరణ్ కుమార్ ను కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డితో కలిసి ఇన్చార్జి మంత్రి సవిత గురువారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును కిరణ్ కుమార్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. కిరణ్ కుమార్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి, అందిస్తున్న వైద్య సేవల గురించి ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కుమారుడు విద్యుత్ షాక్ కు గురికావడంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న కిరణ్ కుమార్ రెడ్డి తల్లిని మంత్రి సవిత ఓదార్చారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అన్ని విధాలా అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడారు. మూడ్రోజుల కిందట తన ఇంటిపై టీడీపీ జెండా కడుతుండగా, కిరణ్ కుమార్ విద్యుదాఘాతానికి గురయ్యాడని మంత్రి తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆవేదనకు గురయ్యారన్నారు. తక్షణమే వెళ్లి కార్యకర్తను పరామర్శించాలని లోకేశ్ ఆదేశించినట్లు మంత్రి సవిత తెలిపారు. విద్యుదాఘాతం వల్ల కిరణ్ కుమార్ తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. ప్రస్తుతం కిరణ్ కుమార్ కు మెరుగైన వైద్యమందిస్తున్నామన్నారు. ఇంకా అవసరమైతే మరింత వైద్య సేవల కోసం వేరే ఆసుపత్రికి తరలించే ఆలోచన చేస్తున్నామన్నారు. టీడీపీ కార్యకర్త కిరణ్ కుమార్ కుటుంబానికి పార్టీ అధిష్టానం అండగా ఉంటుందని, అన్ని విధాలా ఆదుకుంటామని మంత్రి సవిత భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి, పలువురు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రహాలలో ప్రతిదానికీ పరిహారాల పరిస్కారం



మంత్రాలయం మే29 పల్లె వెలుగు ప్రతినిధి) 1.సూర్యుడు: కెంపుధరించండి, ఓం సూర్యాయ నమః అని జపించండి, సూర్యుడిని పూజించండి. మరియు రాగి కూజాతో ప్రతిరోజూ నీరు అర్పించండి. 2.చంద్రుడు: ముత్యం ధరించండి, ఓం చంద్రాయనమః జపించండి, పౌర?మి రోజున చంద్రుడికి పాలు అర్పించండి, శివుడికి రుద్రాభిషేకం చేయండి 3కుజుడు: ఎర్రటి పగడపు ధరించండి, ఓంమంగళాయ నమః జపించండి, ఎరుపు రంగు వస్తువులను దానం చేయండి. 4.బుధుడు: పచ్చ ధరించండి, ఓంబుధాయ నమః జపించండి, మానసిక క్రమశిక్షణలను పాటించండి మరియు విద్యా వస్తువులను దానం చేయండి 5.బ ృహస్పతి: పసుపు నీలమణి లేదా పుష్పరాగము ధరించండి, ఓం గురవే నమః జపించండి, గురువును పూజించండి మరియు నల్ల చనను దానం చేయండి, అరటి చెట్టును ప్రార్థించండి. 6.శుక్రుడు: వజ్రం లేదా తెల్ల నీలమణి ధరించండి, ఓంశుక్రాయ నమః జపించండి, లక్ష్మీదేవిని పూజించండి, స్త్రీలకు మరియు పిల్లలకు తీపితెల్లటి పాలను దానం చేయండి. మరియు స్త్రీలు మరియు బాలికలను గౌరవించండి 7శని: నీలమణి ధరించండి, ఓం శని నమః జపించండి, నల్లరంగు వస్తువులను దానం చేయండి. 8.రాహువు గోమేధికం ధరించండి, ఓంరహవే నమః జపించండి, నువ్వులు మరియు రోడ్డు శుభ్రం చేసేవారికి కొంత డబ్బు దానం చేయండి. 9.కేతువు: వైడూర్యము ధరించండి.ఓం కేతవే నమః జపించండి, ఆధ్యాత్మిక విషయాలను ఆచరించండి వీధి కుక్కలకు బిస్కెట్లు తినిపించండి.

## రాష్టమంతటా పసుపు వర్ణశోభితం

### కోటపాడు టిడిపి నాయకులు శేష ఓబుల్ రెడ్డి, బూసి రెడ్డి.



సిరివెళ్ల: పల్లె వెలుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా కడప పట్టణంలో మూడోరోజు నిర్వహి స్తున్న మహానాడు కార్యక్రమంలో భాగంగా రాష్ట్రమంతట పసుపు వర? శోభితం రెప,రెప లాడుతున్నదని సిరివెళ్ల మండలం కోటపాడు గ్రామము తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాజీ సర్పంచ్ శకుంతలమ్మ శేష ఓబుల్ రెడ్డి, బూసి రెడ్డి, జయ భారత్ రెడ్డి ఆధ్వర్యంలో భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు టిడిపి ప్రతినిధులతో కార్యకర్తలతో భూమా అభిమానులతో, గురువారం బయలుదేరి మహానాడుకు హాజరైనట్లు పేర్కొన్నారు. ఈ సందరరేగా శేష ఓబుల్ రెడ్డి, బుసిరెడ్డి మాట్లాడుతూ కడప పట్టణం పసుపు వర?ంగా మారిందని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భూమా అభిమానులు ఎన్టీఆర్, మరియు చంద్రన్న అభిమానులు భారీ ఎత్తున తరలి రావడం జరిగిందన్నారు. ఉత్సాహంగా పసుపు పండగలో భారీ బహిరంగ సభ లో ఆరు శాసనాలు మార్గదర్శక సూత్రాలు రాజకీయ తీర్మానం ప్రవేశపెట్టిందని ఈ సందరరేగా తెలియజేశారు.

## దొర్నిపాడు మండలం నుండి మహానాడుకుబయలుదేరిన భూమా సైన్యం






దొర్నిపాడు మే 29 (పల్లె వెలుగు) ఆర్లగడ్డ నియోజకవర్గం శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు దొర్నిపాడు మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు, భూమా అభిమానులు భూమా సైన్యం ,కడపలో జరిగే మహానాడు సభకు సుమారు 20 బస్సులలో టిడిపి పార్టీకి చెందిన భూమా సైన్యం గురువారం బయలుదేరుతున్నట్లు మండల టిడిపిఇన్చార్జి డిసి చైర్మన్ ఏరువప్రసాద్ రెడ్డి తెలిపారు, ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేఅఖిల ప్రియ ఆదేశాల మేరకుమండల టిడిపి నాయకుల సహకారంతో భారీ ఎత్తున జన సమీకరణతో మహానాడు సభను విజయవంతం చేయడానికి బయలుదేరుతున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రతి గ్రామం నుండి టిడిపి కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున తరలివస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## మిథున సంక్రమణం

మంత్రాలయం మే29 పల్లె వెలుగు ప్రతినిధి) నేటి నుండి మిథున సంక్రమణం.శుభారంభాన్ని పలికే ఏరువాక పున్నమి ఈమాసంలోనే పలకరిస్తూ ఉంటాయి. ఇక దానధర్మాలకు అవకాశమిస్తూ విశేష పుణ్య ఫలాలను ప్రసాదించే జ్యేష' పౌర?మి. శ్రీమహావిషు?వు ఆరాధనలో తరింపజేసే అపర ఏకాదశి ఈమాసాన్ని ప్రభావితం చేస్తుంటాయి. జ్యేష్టమాస ఫలములు: పిత ృదేవతల రుణం తీర్చుకోవడానికీ పాపాలను పరిహరించు కోవడానికి దైవసేవలో తరించడానికి అవసరమయ్యే పుణ్యతిథులు ఈమాసంలో కనిపిస్తాయి. ఇలా జ్యేష'మాసం ఎన్నో ప్రత్యేకతలను మరెన్నో విశేషాలను సంతరించుకుని, పుణ్యఫలాలను అందిస్తూ పునీతులను చేస్తూవుంటుంది.

## శ్రీకృష్ణుడు, కుచేలుడు

మంత్రాలయం మే29 (పల్లె వెలుగు ప్రతినిధి) 4,500 సంవత్సరాల పూర్వం నాటి శ్రీక ృష?, కుచేలుడి చిత్రం ఈజిప్టులోని మ్యూజియంలో ఉన్నది. అలాగే మన భారత దేశం యొక్క వేలసంవత్సరాల అతి ప్రాచీన సంపద బ్రిటీష్ మ్యూజియంలో నేటికీ ప్రదర్శనలో ఉన్నది. మరి బ్రిటిష్ మ్యూజియంలో ఉన్న క ృష?డు, కుచేలుర విగ్రహాలను భారతదేశం ఎందుకు వాటిని వెనక్కు తీసుకురావడం లేదన్న వాదన సర్వత్రా వినిపిస్తోంది. భారత ప్రధాని నరేంద్రమోదీ దీనిపై స్పందించి అలనాటి ఆ అపురూప శిల్పకళాసంపదను భారత దేశానికి తీసుకు రావాలన్న వాదనవినిపిస్తోంది.



# గండికోటను అద్భుత పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం



## కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

**కడప చీఫ్ బ్యూరో మే 29పల్లె వెలుగు** గండికోట ను ఒక అదుతేమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు క ృషి చేస్తున్నాం. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోని గండికోటకు సుమారు 78 కోట్ల పర్యాటక శాఖ నిధులను కేటాయించాం." అని గ్రామీణాభివ ృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తో కలిసి పెమ్మసాని గండికోట ప్రాంతాన్ని గురువారం పరిశీలించారు. శిథిలమైన నిర్మాణాలను, అదుతేమైన శిల్పకళ నైపుణ్యాన్ని పరిశీలించిన ఆయన ఈ ప్రాంతాన్ని మరో గ్రాండ్ కెన్యాన్ గా పర్యాటక అభివ ృద్ధి దిశగా నడిపించాలని అన్నారు. ఈ సందరరేగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కి, జమ్మలమడుగు ప్రాంతీయులకు, గండికోట స్థానికులకు ముందుగా నా క ృతజ్ఞతలు. శ్రీక ృష?దేవరాయలు హయాంలో భారతదేశం మొత్తం పై దండయాత్రలు జరిగినా గండికోటను మాత్రం శత్రువులు చేదించలేకపోయారు. దాదాపు 200 ఏళ్లకు పైగా మనవాళ్లు ఈ కోటను, విజయనగర సామ్రాజ్యాన్ని కాపాడారు. అందులో ప్రధాన పాత్ర పోషించిన చీఫ్ కమాండర్ పెమ్మసాని రామలింగ నాయుడు కవచంలా నిలబడ్డారు. 1350వ సంవత్సరం నుంచి 1550వ సంవత్సరం వరకు అనేకమంది ఈ గండికోటను శత్రు దుర్భేద్య కోటగా నిర్మించడంతో పాటు పాలించారు. విజయనగర సామ్రాజ్య యుద్ధాలలో మెలకువలు తెలిసిన సైనికులను తయారు చేయడంలోను, సైనిక శిక్షణ ఇవ్వడంలోనూ ఈ ప్రాంతం పేరుగాంచింది. శత్రువు కోట లోపలకు అడుగు పెట్టడానికి వీలు లేకుండా అప్పట్లోనే అదుతేమైన ఆర్కిటెక్చర్ తో ఈ కట్టడాలు నిర్మించారు.



బహుమనీ సుల్తాన్లు సైతం కోటలోకి వచ్చేందుకు రెండు – మూడు నెలలు ప్రయత్నించి చివరకు చేతగాక విషం పెట్టి గండికోట నాయకులను చంపారు. అప్పుడు మాత్రమే ఈ కోటను చేజిక్కించుకోగలిగారు. శ్రీక ృష?దేవరాయలు అనంతరం ఇక్కడి కట్టడాలు బాగా పాడుబడ్డాయి. ఇంతటి ఘన చరిత్ర, మన భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉంది. నాతోపాటు ఎన్నారై టీడీపీ సీనియర్ నాయకులు కోగంటి జయరాం కూడా ఉన్నారు. మేమిరువురం కలిసి ప్రపంచంలోని ఎన్నో ప్రాంతాలను సందర్శించాము. అమెరికాలోని గ్రాండ్ కెన్యాన్ కూడా ఇలాగే ఉంటుంది. కానీ అక్కడ గ్రాండ్ కెన్యా న్ కి గండికోటలో లాగా నది ప్రవాహం ఉండదు. ప్రక ృతి అదుతే నిర్మితమైనటువంటి కొండలు ఉన్నటువంటి ఈ ప్రాంతాన్ని అదుతేంగా అభివ ృద్ధి చేయవచ్చు. ఈ ప్రాంతం మా పూర్వీకుల కు చెందినది కాబట్టి అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోని ఈ ప్రాంత అభివ ృద్ధి కోసం క ృషి చేశాము. కేంద్ర టూరిజం శాఖ మంత్రితో మాట్లాడి సుమారు రూ. 78 కోట్ల నిధులను గండికోట అభివ ృద్ధి కోసం కేటాయింపు చేసుకున్నాము. కాంట్రాక్ట్ టెండర్లని తుది దశలో ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ఎమ్మెల్యే గారు కూడా చొరచూపి పనులు త్వరగా పూర్తయ్యేలా చేస్తామని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీక ృష?దేవరాయలు 100 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని కూడా ప్రకటించారు. కూటమి ప్రభుత్వం రాయలసీమ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, అభివ ృద్ధికి సహకరిస్తుంది అనడానికి ఇదే నిదర్శనం. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి ఈ ప్రాంతానికి అసలు ఏం చేశారు? పర్యాటకపరంగా కూడా కనీసం ఈ ప్రాంతాన్ని అభివ ృద్ధి చేయలేకపోయారు. రాయలసీమ ప్రజలు అందరూ ఇది గుర్తుపెట్టుకుని కూటమి ప్రభుత్వానికి అండగా ఉంటారని ఆశిస్తున్నాను." అని మాట్లాడారు. ఈ పరిశీలనలో స్థానిక టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కూడా పాల్గొన్నారు.



# రాష్ట్రమంతటా పసుపు వర్ణ శోభితం

## పేరూరు టిడిపి నాయకులు రామ్ నాథ్ రెడ్డి, సింగ రమణారెడ్డి









**రుద్రవరం ప్రతినిధి మే 29 (పల్లె వెలుగు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా కడప పట్టణంలో మూడోరోజు నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమంలో భాగంగా రాష్ట్రమంతట పసుపు వర? శోభితం రెప,రెప లాడుతున్నదని రుద్రవరం మండలం పేరురూ గ్రామము తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రామ్నాథ్ రెడ్డి, రమణ రెడ్డి ఆధ్వర్యంలో భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు టిడిపి ప్రతినిధులతో కార్యకర్తలతో భూమా అభిమానులతో, గురువారం బయలుదేరి మహానాడుకు హాజరైనట్లు పేర్కొన్నారు. ఈ సందరరేగా రామ్ నాథ్ రెడ్డి, రమణారెడ్డి మాట్లాడుతూ కడప పట్టణం పసుపు వర?ంగా మారిందని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భూమా అభిమానులు ఎన్టీఆర్, మరియు చంద్రన్న అభిమానులు భారీ ఎత్తున తరలి రావడం జరిగిందన్నారు. ఉత్సాహంగా పసుపు పండగలో భారీ బహిరంగ సభ లో ఆరు శాసనాలు మార్గదర్శక సూత్రాలు రాజకీయ తీర్మానం ప్రవేశపెట్టిందని ఈ సందరరేగా తెలియజేశారు.

# పశ్చిమగోదావరి జిల్లాలో యోగాంధ్రకు భారీ ప్రణాళిక అమలు



### ప్రతినిత్యం గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో కార్యక్రమాలు
### జిల్లా కేంద్రంలో ప్రతిరోజు ఒక కార్యక్రమం
### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరంచీఫ్ బ్యూరో మే 29,పల్లె వెలుగు** ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసేందుకు భారీ ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. గురువారం పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం భీమవరం అల్లూరి సీతారామరాజు స్మ ృతివనం నందు ఏర్పాటుచేసిన యోగ శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా పాల్గొని యోగాసనాలను అభ్యసించారు. గంటపాటు జరిగిన యోగ శిక్షణ కార్యక్రమంలో సుమారు రెండు వందల మంది పిల్లలు, పెద్దలు పాల్గొనగా, మాస్టర్ ట్రైనర్స్ ను అనుకరిస్తూ జిల్లా కలెక్టర్ కూడా అన్ని యోగాసనాలను కచ్చితత్వంతో చేసి చూపటం ఆశ్చర్యపరిచింది. శిక్షణ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గ్రామ, మండల, జిల్లా స్థాయిలో విస్త ృత అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడానికి ఆయా స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, యువత, స్వఛరేద సంస్థలు ఇలా అన్ని వర్గాల ప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేస్తున్నామని చెప్పారు. జిల్లా కేంద్రంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్మ ృతి వనం వద్ద యోగా స్ట్రీట్‌ను ఏర్పాటు చేసి, ప్రతిరోజూ ఒక కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. రోజుకో మండలం చొప్పున ఎంపిక చేసి ర్యాలీలు, అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. యోగా మంత్ కార్యక్రమంలో భాగంగా వందమంది మాస్టర్ ట్రైనర్లను ఎంపిక చేసి ఒక్కొక్కరు 50 మంది చొప్పున ట్రైనర్లను తీర్చిదిద్దేలా మూడు రోజులపాటు శిక్షణను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. వీరు మండల, గ్రామ పరిధిలో శిక్షణ అందజేస్తారన్నారు. గుర్తించిన పర్యాటక ప్రదేశాలలో కనీసం 5,000 వేల మందితో యోగా ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మే 27న వశిష్ట గోదావరి తీరాన వలందర రేవు వద్ద భారీ ఎత్తున వినూత్న రీతిలో బోట్లు పైన యోగా ప్రదర్శన పూర్తి చేయడం జరిగిందన్నారు. జూన్ 3వ తేదీన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెనుగొండ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున యోగా నిర్వహణకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జూన్ 09వ తేదీ మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్ లో, 16వ తేదీ భీమవరం అల్లూరి సీతారామ రాజు స్మృతి వనం వద్ద, 19వ తేదీ భీమవరం డియన్ఆర్ కాలేజీ, నరసాపురం వై యన్ యం కళాశాలలో 5 వేలు మందితో యోగాంధ్ర కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తామని ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. వివిధ స్థాయిల్లో యోగ పోటీలను గ్రామ, వార్డు స్థాయిలలో మే 26 నుండి ప్రారంభించడం జరిగిందని, మే 30 తో ఈ పోటీలు ముగుస్తాయన్నారు. అలాగే మండల స్థాయిలో జూన్ 2 నుండి జూన్ 7 వరకు, జిల్లా స్థాయిలో జూన్ 9 నుండి జూన్ 14 వరకు పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్తమ యోగా పాట, ఉత్తమ యోగా పెయింటింగ్, ఉత్తమ యోగా వ్యాసం, తదితర అంశాలలో విజేతలను ప్రకటించి జూన్ 17 మరియు 18న బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. జూన్ 2న రంగోలి పోటీలను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందరరేగా భారీఎత్తున యోగా ప్రదర్శనా కార్యక్రమంకు సన్నాహక ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఇ.నారాయణ, జిల్లా పర్యాటక శాఖ అధికారి ఏవి అప్పారావు, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి శ్రవణ్, ఆయుష్ శాఖ డాక్టర్ హరి శ్రీనివాస్, యోగా మాస్టర్ ట్రైనీలు యు. వెంకటేశ్వర రాజు, పి.భవాని, పి.రోహిణి, ఇశా ఫౌండేషన్ భీమవరం కోఆర్డినేటర్ డాక్టర్ డి.విజయ, ప్రముఖ సంఘ సేవకులు కంతేటి వెంకటరాజు, అల్లూరి సీతారామరాజు సేవ సమితి యోగ మాస్టర్ బి హెచ్ వి సత్యనారాయణ రాజు, స్థానిక ప్రజలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నరు



# దూదేకుల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల పంపిణీ



**నంద్యాల ప్రతినిధి. మే 29 . (పల్లె వెలుగు ):** నంద్యాల అసెంబ్లీ పరిధిలో నివసిస్తున్న దూదేకుల విద్యార్థిని విద్యార్థులకు నగదు ప్రతిభ పురస్కారాలు నంద్యాల పట్టణ దూదేకుల సంఘం ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరుగుతుందని దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షుడు వాసవి దస్తగిరి ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పి బాబన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన దూదేకుల సంఘం నాయకుల సమావేశంలో వాసవి దస్తగిరి మాట్లాడుతూ 2024- 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 550 మరియు ఆ పైన మార్కులు సాధించిన దూదేకుల కులానికి చెందిన, నంద్యాల అసెంబ్లీ పరిధిలోని దూదేకుల విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయడం జరుగుతుందని,కావున దీనికి గాను పదవ తరగతి మార్క్స్ మెమో, ఆధార్ కార్డు నేటి నుండి జూన్ నెల 15వ తేదీ లోపు ఈ క్రింది నంబర్లకు వాట్స్అప్ ద్వారా పంపి వారికి ఫోన్ చేయవలెనని సూచించారు.98494 04646 9866617758.ఈ సమావేశంలో దూదేకుల సంఘం నంద్యాల పట్టణ అధ్యక్షుడు షేక్షావలి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోల్డ్ దస్తగిరి, జిల్లా కోశాధికారి హుస్సేనప్ప, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆదాం సాహెబ్, పట్టణ కోశాధికారి సోమశేఖర్, జిల్లా యూత్ అధ్యక్షుడు గబ్బర్ దస్తగిరి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బాలు తదితరులు పాల్గొన్నారు.నంద్యాల అసెంబ్లీ పరిధికి చెందిన మరియు అసెంబ్లీ పరిధిలో చదివిన దూదేకుల విద్యార్థులు పదో తరగతిలో 550 పైగా మార్పులు సాధించిన వారు ఎవరైనా కూడా ఈ ప్రతిభ పురస్కారాలకు అర్హులని, ప్రతి ఒక్కరికి నగదు పురస్కారము సన్మానము ప్రతిభా సర్టిఫికెట్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు.

# ఘనంగా కలశ దాతలకు మహా సంకల్పం



**నంద్యాల ప్రతినిధి. మే 29 . (పల్లె వెలుగు ):** స్వర్ణోత్సవ వేడుకలో భాగంగా రెండవ రోజు గురువారం రోజు ఉదయం ఎనిమిది గంటల నుంచి కార్యక్రమాలు మొదలైనవి. ముందుగా శాంతి పాఠము, గురువందనము, మండప పూజలు, సహస్రఘట స్థాపనము, వారు నానువాక అది మంత్రనము, రుద్రహెూమములు, చండీ హెూమము, సుదర్శన హెూమము, మూల మంత్ర హవనములు, దాన్యాదివాసము. మరియు అనేకమంది భక్తులకు మహాసంకల్పము చేయించడం జరిగినది.సాయంత్రం నాలుగు గంటలకు షాయాదివాసము, ఫల, పుష్ప, హిరణ్యాదివాసములు, హారతి, మంత్రపుష్పము, వేద స్వస్తి మొదలగు కార్యక్రమములు అన్ని వేద పండితులచే నిర్వహించబడినది.సాయంత్రం ఐదు గంటలకు జగద్గురు విద్యా శంకర భారతి మహాస్వామి వారిని నంద్యాల బస్టాండు ఆవరణలో ఉన్న ఆంజనేయ స్వామి గుడి నుంచి సంజీవ్ నగర్ రామాలయం వరకు స్వామివారిని బ్రహ్మాండమైన శోభాయాత్ర ద్వారా ఆలయంలోకి ఆహ్వానించడం జరిగినది.సా 7.00 గంటలకు అశేష భక్తుల మధ్య స్వామి వారి అనుగ్రహ భాషణం ఉదయము మరియు సాయంత్రం శ్రీ భగవత్ సేవా సమాజ్ వారు వచ్చిన భక్తులందరికీ ప్రసాద వితరణ చేయడం జరిగినది.



# వాడవాడల మహానాడుకు కదిలిన పసుపు సైన్యం..

### నాయకుల,కార్యకర్తల సౌకర్యాలను పర్యవేక్షణలో ఆరికట్ల జనార్ధన్, శాఖమూరి నారాయణ

**మద్రిపాడు మే 29పల్లె వెలుగు:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్ట పద్మకంగా నిర్వహించే మహానాడు కార్యక్రమం 2025వ సంవత్సరం కు గానూ కడపలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మహానాడు కార్యక్రమానికి మద్రిపాడు మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లడం జరిగింది. ఈ మహానాడు కార్యక్రమానికి చుంచులూరు గ్రామం నుండి ఎలగాల వెంకటేశ్వర్లు, ఖాదర్పూర్ గ్రామం నుండి అన్నవరపు శ్రీకాంత్ కుమార్ రెడ్డి, పెగళ్లపాడు గ్రామం నుండి గ్రామ అధ్యక్షులు డబ్బు కొట్టు తిరపతయ్య, నాయుడు పల్లి గ్రామం నుండి పడచల శ్రీనివాసులు యాదవ్,చిలకపాడు గ్రామం నుండి కిష్టపాటి మధుసూదన్ రెడ్డి,చాబోలు గ్రామం నుండి పుట్టం శ్రీనివాసులు రెడ్డి,ఇర్లపాడు గ్రామం నుండి గుర్రం నాగేశ్వరరావు, ఇస్కపల్లి గ్రామం నుండి గాలిబోయిన శ్రీను ల ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమానికి భారీ సంఖ్యలో కార్యకర్తలను జతకొట్టుకొని కార్యక్రమానికి తరలి వెళ్లడం జరిగింది. అదేవిధంగా కార్యక్రమానికి బయలుదేరే ప్రతి ఒక్క కార్యకర్తకి నాయకులకి వారి సౌకర్యార్థం రాజుపాలెం బస్టాండ్ సెంటర్ వద్ద ఏఎంసి చైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు, మండల కన్వీనర్ గంగాధర్ రావు, మాజీ అధ్యక్షులు శాఖమూరి నారాయణ నాయుడు భోజనం వస్తే కార్యక్రమాలు మరియు పలు సూచనలు సలహాలు దగ్గర ఉండి మరి చూసుకోవడం జరిగింది.





## కాశీ విశ్వేశ్వర స్వామి రెండవ రోజు ప్రతిష్ట మహెూత్సవ వేడుకలు

**కొత్తపల్లి- పల్లె వెలుగు:** మండలంలోని పెద్ద గుమ్మడాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన కాశీ విశ్వేశ్వర స్వామి ప్రతిష్ట మహెూత్సవములు రెండవ రోజు గురువారం ఉదయం 9 గంటలకు ప్రాత:కాల పూజ ఆవాహిత దేవత పూజ, యంత్రాభిషేకం, మూలమంత్ర జపాదులు, హెూమాధులు గణపతి, నవగ్రహ, రుద్ర హెూమం, దీక్ష హెూమం, గ్రామోత్సవం, మహా మంగళహారతి, తీర్థ ప్రసాదం ఆశీర్వచనం జరుగును. సాయంత్రం 5:30 గంటలకు ప్రదోష పూజ, జపహెూమాలు, దాన్యాది వాసం, శయాది వాసం, పుష్పాదివాసం, ఆదివాస హెూమాలు, స్వస్తి మహా మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాదం పూజలు జరుగును. మూడవ రోజు శుక్రవారం ఉదయ ప్రాత:కాల పూజ, యంత్ర అభిషేకములు, గర్త పూజ, విగ్రహ అభిషేకములు, ప్రతిష్ట హెూమం, మూలయంత్ర హెూమాలు, ఉదయం 8:16 నిమిషములకు పునర్వస్తు నక్షత్ర యుక్త మిథున లగ్న శుభపుష్కరాంశం యందు యంత్ర మరియు విగ్రహ ప్రతిష్ట వేదమంత్రో చారణ



మంగళవాద్యల మధ్య గ్రామ సర్వజన వేదమూర్తుల ఆధ్వర్యంలో జరుగును. ప్రాణ ప్రతిష్ట అలంకార మూర్తి ప్రతిష్ట, కక్షాగ్ని జ్వాల, నేత్రోన్ని లనం,, బలిదానం, పూర?హుతి జరుగును, కాలాశోద్వాసన, మార్జన, వేద నిర్వచనం,తీర్థ ప్రసాద వితరణ జరుగును. కావున భక్తాదులు పాల్గొని ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం విజయవంతం చేయాలని గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు

# రసాయనిక ఎరువుల వినియోగం తగ్గాలి..





## ప్రకృతి వ్యవసాయ విస్తీర్ణం లక్ష్యాలను సాదించాలి ద్వారకా తిరుమల మండలంలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన వ్యవసాయ, అనుబంధ రంగాలలో ప్రకృతి వ్యవసాయం సాగు పరిశీలించి, రైతులను అభినందించిన కలెక్టర్

**ఏలూరు(ద్వారకాతిరుమల,)చీఫ్ బ్యూరో మే, 29 పల్లె వెలుగు:** జిల్లాలో ప్రకృతి వ్యవసాయంలో సాగు విస్తీరా?న్ని మరింత పెంచాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వ్యవసాయాధికారులను ఆదేశించారు. ద్వారకాతిరుమల మండలంలోని ద్వారకాతిరుమల, గుండుగొలనుకుంట, సూర్యచంద్రరావుపేట, తదితర గ్రామాలలో గురువారం సుడిగాలి పర్యటన చేసి, వ్యవసాయ, అనుబంధ రంగాల సాగు పద్దతులను పరిశీలించారు. ముందుగా ద్వారకాతిరుమలలో ఫార్మ్ పాండ్స్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం గుండుగొలనుగుంట గ్రామంలోని శ్రీ సుబ్రహ్మణేశ్వర ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాన్ని సందర్శించి ఆదర్శ రైతు ఒబిలిశెట్టి గోపాలక ృష?మూర్తి ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో ప్రకృతి వ్యవసాయంతో సాగుచేస్తున్న కాయగూరలు, పండ్ల తోటలను కలెక్టర్ పరిశీలించారు. సాగుకు వినియోగిస్తున్న పంచగవ్య వంటి సేంద్రియ వివరాలను రైతు గోపాలక ృష?మూర్తిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వినియోగం కారణంగా ప్రజలకు అనారోగ్యాలు వచ్చే అవకాశం ఉందని, సేంద్రియ ఎరువుల వాడకం ద్వారా ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటల వినియోగం కారణంగా ప్రజలకు ఆరోగ్యంతోపాటు జీవితకాలం మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. జిల్లాలో ప్రస్తుతం ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న దానికంటే అదనంగా 10 వేల ఎకరాలలో ప్రకృతి వ్యవసాయంతో పంటల సాగు లక్ష్యాన్ని ఈ సంవత్సరం సాధించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి వ్యవసాయాన్ని చేసే రైతులను ప్రోత్సహిస్తున్నాయని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకుని మరింత విస్తీర?ంలో ప్రకృతి వ్యవసాయాన్ని చేసేలా వ్యవసాయాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగుచేసిన ధాన్యం, ఉద్యానవన ఉత్పత్తులకు మంచి ధర లభిస్తున్నదని, వాటికి మరింత మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. శ్రీ సుబ్రహ్మణేశ్వర ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం ఆదర్శ రైతు ఒబిలిశెట్టి గోపాలక ృష?మూర్తి కేవలం అర ఎకరం భూమిలో 25 రకాల కాయగూరలు, పండ్ల ఉత్పత్తులు పంచగవ్య వంటి సేంద్రియ ఎరువులను వినియోగించి పండించడం,

సేంద్రియ ఎరువుల తయారీ, ప్రకృతి వ్యవసాయంపైఇతర రైతులకు శిక్షణ కూడా అందించడం చాలా గొప్ప విషయమని గోపాలక ృష?మూర్తిని కలెక్టర్ అభినందించారు. అనంతరం సూర్యచంద్రరావుపేటలో బలుసు వీరభద్రయ్య క్షేత్రంలో కొబ్బరి, వక్క, అరటి, మిరియాల సాగును పరిశీలించారు. అరటిలో అంతర పంటగా కోకో పండించడంపై రైతును కలెక్టర్ అభినందించారు. కోకో రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని, కోకో కిలో 500 రూపాయలు చొప్పున రైతుల నుండి ఉన్న మొత్తం కోకో పంటను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నదన్నారు. అనంతరం పశుగ్రాసం విత్తనాలను కలెక్టర్ అధికారులతో కలిసి పొలంలో చల్లారు. అనంతరం పొలసానిపల్లిలోని ఎస్ ఎం. ఆర్. జీడిపప్పు ప్రాసెసింగ్ సెంటర్ ను కలెక్టర్ సందర్శించారు. కలెక్టర్ వెంట జంగారెడ్డిగూడెం ఆర్డీఓ రమణ, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాష, డ్వామా పీడీ సుబ్బారావు, ఉద్యానవనాలు శాఖ డిడి రామ్మోహన్, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవికుమార్, ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటేష్, తహసీల్దార్ సుబ్బారావు, ఎంపిడిఓ ప్రకాష్, ప్రభృతులు పాల్గొన్నారు.

# మూడవరోజు యోగా శిక్షణ కార్యక్రమం



**సి బెలగల్ పల్లె వెలుగు: మే 29** రోజువారి జీవితంలో వెలుగులు నింపుకునేందుకు ప్రతి ఒక్కరు ప్రతిరోజు కనీసం అరగంట పాటు యోగ చేయాలని సి.బెళగల్ మండల ప్రత్యేక అధికారి రంగనాథరావు అన్నారు. గురువారం స్థానిక భార్గవ రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణంలో మూడవ రోజు మండల స్థాయి యోగా శిక్షణ కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయం అధికారులు నిర్వహించారు. ఈసందరరేగా మండల ప్రత్యేక అధికారి రంగనాథ రావు మాట్లాడుతూ యోగాతో ఆరోగ్యకర జీవనం సిద్దిస్తుందని, దీనిని ప్రతి ఒక్కరు నిజ జీవితంలో భాగం చేసుకోవాలని అన్నారు. యోగ గొప్పతనాన్ని ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికి చేరవేయాలని ఉద్యోగస్తులకు సూచించారు. యోగ ప్రయోజనాలపై అవగాహన పెంపొందించుకొని, జీవితాంతం ప్రజలు తమ జీవన మార్గంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనాన్ని సాగించవచ్చని తెలిపారు.

## జగన్నాథ గట్టు పై ప్రభుత్వ భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు పల్లె వెలుగు: ......**జగన్నాథ గట్టు పై ఉన్న ప్రభుత్వ భూములను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పరిశీలించారు.. గురువారం కర్నూలు నగర శివారులోని జగన్నాథగట్టు వద్ద వివిధ సంస్థల ఏర్పాటుకు కేటాయించిన ప్రభుత్వ భూములను, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు..ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జగన్నాథ గట్టు వద్ద టిడ్ కో గృహాలకు, క్లస్టర్ యూనివర్సిటీ కి, ఐఐటీడిఎమ్ కు, ఇతర సంస్థల కోసం కేటాయించిన భూములను పరిశీలించారు. మ్యాపుల ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు.. వివిధ సంస్థల ఏర్పాటుకు కేటాయించిన భూములకు సంబంధించి సమగ్రమైన వివరాలతో నివేదిక అందచేయాలని కలెక్టర్ ఆర్డీవో, తహసీల్దార్లు ను ఆదేశించారు.. సిల్వర్ జూబ్లీ క్లస్టర్ యూనివర్సిటీ కి సంబంధించి నిర్మాణ పనులకు పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేసేందుకు నిధుల విడుదల కు చర్యలు తీసుకోవాలని సంబంధిత ఈఈ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా, మరొక సారి డిఓ లెటర్ సిద్ధం చేసి పంపాలని కలెక్టర్ సిల్వర్ జూబ్లీ క్లస్టర్ ఈఈ ను ఆదేశించారు... అనంతరం కర్నూలు నగర శివారులోని జగన్నాథగట్టు పైన ఉన్న రూపాల సంగమేశ్వర స్వామి ఆలయం , దర్గా లను కలెక్టర్ దర్శించుకొన్నారు. ఇలాంటి టూరిస్ట్ ప్రదేశాలను ప్రజలకు తెలియచేసే విధంగా పెద్ద ఎత్తున పబ్లిసిటీ చేయాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు..కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్, క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు, కర్నూలు మండల తహసిల్దార్ రమేష్, క్లస్టర్ యూనివర్సిటీ ఈఈ లక్ష్మీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు..



# ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలకు సిద్ధం కండి





**- శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించండి**
**- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు**

**నంద్యాల ప్రతినిధి. మే 29 . పల్లె వెలుగు: ):**కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు సాధించేలా, ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు సిపిఐ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లా కౌన్సిల్ సమావేశం పట్టణంలోని నేషనల్ పీజీ కళాశాలలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబాఫకృద్దీన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు కే.రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముందుగా పహల్గాం దాడిలో చనిపోయిన 27 మంది పౌరులు, వీర జవాన్ మురళి నాయక్, పార్టీ నాయకులు కార్యకర్తలకు సంతాపముగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు మాట్లాడుతూ దేశంలో 100 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీలలో సీపీఐది 2వ పార్టీ అని,అంతటి ఘన చరిత్ర కలిగిన పార్టీకి రానున్న రోజుల్లో జరగబోయే సీపీఐ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించెందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. సీపీఐ నాయకులు, కార్యకర్తల బలిదానాల ఫలితమే నేటి ప్రజల స్వేఛ్ేఅని అన్నారు. దేశంలో నక్సలిజం మావోయిస్టులు 2026వ సంవత్సరం మార్చి నాటికి ఉండకూడదనే ఉద్దేశంతో నరేంద్ర మోడీ, అమిత్ షా ప్రవర్తిస్తున్నారని మరి త్రిపుర, మేఘాలయలలో జరుగుతున్న తిరుగుబాట్లు ఏమిటని ఆయన ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసి ఏడాది గడుస్తున్నా ఎన్నికల హామీల అమలు ఎక్కడ అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గతంలో ఉత్తరాది ఆధిపత్యం ఏమిటని బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇప్పుడు అదే ఉత్తరాది వారికి ఊడిగం చేస్తున్నారన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు కె. రామాంజనేయులు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ మూడవసారి అధికార పీఠాన్ని దక్కించుకున్న తర్వాత చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్ లను చూసు కుంటూ దేశంలో నిరంకుశత్వ పాలన సాగిస్తున్నారన్నారు. పహాల్గం ఉగ్రదాడి జరుగుతుందన్న ముందస్తు సమాచారం ఉన్నా భద్రత దళాలను ఎందుకు అప్రమత్తం చేయలేదన్నారు. పహల్గాం ఉగ్రదాడి జరిగి ఇన్ని రోజులు గడుస్తున్నా ఆ ఉగ్రవాదులను పట్టుకోవడంలో మోడీ విఫలమయ్యారన్నారు. యుద్ధం తీవ్రంగా జరుగుతున్న సమయంలో అమెరికా అధ్యక్షుడు చెప్పిన మాట ప్రకారం నరేంద్ర మోడీ యుద్ధాన్ని మధ్యలో ఆపేశారని, మనపై అమెరికా పెత్తనం ఏంటని నిలదీశారు. దేశవ్యాప్తంగా కుల గణన చేయమని నరేంద్ర మోడీకి విన్నవించుకున్నా ఆర్ఎస్ఎస్ మాటలు విని నరేంద్ర మోడీ పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం బీహార్ రాష్ట్రంలో ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నరేంద్ర మోడీ దేశంలో కుల గణన చేస్తామంటున్నారన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఎన్నికల హామీల అమలులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు నివాసయోగమైన స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తానన్న ఎన్నికల హామీ ఏమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ప్రస్తుతం రెండు పథకాలను మాత్రమే అమలు చేస్తున్నారన్నారు. మిగిలిన పథకాల అమలు ఏమైందని ఈ సందరరేగా ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి కే. ప్రసాద్ కార్యదర్శి నివేదికను ప్రవేశ పెట్టారు. ఈ సమావేశంలో ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి పి సుంకయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి. సోమన్న, ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మోట రాముడు, జిల్లా సమితి సభ్యులు నాగరాముడు, సంజీవులు, సుబ్బారెడ్డి, సామెల్, హరినాథ్, డి. శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, వై భార్గవ్, బాలకృష?, ప్రతాప్, జిలాని బాషా, ఆళ్లగడ్డ తాలూకా కార్యదర్శి కే భాస్కర్, మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రజిత, జి. లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద పారిశ్రామికవేత్తలు క్షయ వ్యాధిగ్రస్తులను ఆదుకోవడానికి ముందుకు రావాలి



## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరంచీఫ్ బ్యూరో మే 29 పల్లె వెలుగు:** జిల్లాలో నూరు శాతం క్షయవ్యాధి నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన టిబి ఫోరం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం కింద ఎవరైనా సరే టీబీ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకొని "నిక్షయ్ మిత్ర" గా రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా కోరారు. టిబి వ్యాధిగ్రస్తులకు పౌష్టిక ఆహారం నిమిత్తం నెలకు రూ.600/- లు విలువగల పౌష్టికాహార సరుకులను అందచేయాల్సి ఉంటుందన్నారు. ఈ పథకం సూర్తీ పొందిన జిల్లా కలెక్టర్ తాను కూడా నిక్షయ్ మిత్ర 25 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు దత్తత తీసుకొని ఆహారాన్ని అందించేందుకు సమావేశంలో ప్రకటించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లోని అధికారులు, సిబ్బంది, పారిశ్రామికవేత్తలు, స్వఛరేద సంస్థల కార్యకర్తలు క్షయ వ్యాధిగ్రస్తులను ఆదుకోవడానికి ముందుకు రావాలని, నిక్షయ్ మిత్రగా నమోదయి పౌష్టిక ఆహారాన్ని అందించేందుకు అవసరమైన సరుకులను అందించి క్షయ వ్యాధిగ్రస్తులు యొక్క ఆరోగ్యం మెరుగుపడేందుకు దోహదపడాలన్నారు. ఇంటెన్సిఫైడ్ టిబి ముక్తభారత్ క్యాంపెయిన్ కింద 60 సంవత్సరాల పైబడిన వారు, షుగర్ పేషెంట్లు, రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారు, మద్యం సేవించేవారు, పొగ తాగేవారు, గతంలో టీబీ వ్యాధిని పడినవారు, టీబీ వ్యాధిగ్రస్తుల ఇళ్లల్లో కలిసి నివసిస్తున్న వారు అంతా టిబి పరీక్షలు చేయించుకోవాలని, వ్యాధి నిర్ధారణ చేసుకుని మన భారతదేశాన్ని క్షయ వ్యాధి లేని దేశంగా తీర్చిదిద్దాలని కోరారు. ఇంటెన్సిఫైడ్ టీబి ముక్త్ భారత్ క్యాంపెయిన్ లో భాగంగా చివరిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా క్షయ వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం తదితర సమాచారంతో కూడిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి.గీతాబాయి, అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ బి.భాను నాయక్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ పి.సూర్యనారాయణ, మన హాస్పిటల్ డాక్టర్ డి.మల్లికార్జున రావు, డ్వామా పిడి కె సి హెచ్ అప్పారావు, డిపిఓ దోసి రెడ్డి, డిఎన్ఎమ్ఓ డాక్టర్ వై.క్రాంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. .

# వ్యాధినిరోధక టీకాలపై అవగాహన కార్యక్రమం

## డాక్టర్ రఘు



**కల్లూరు పల్లె వెలుగు: .. .....**ఉల్లిందకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలోని పెద్దటేకూరు గ్రామంలోని సచివాలయంలో తల్లులకు, గరవేతులకు తట్టు, రూబెల్లా సంచార చికిత్స కార్యక్రమాము జిల్లా నోడల్ అధికారి డాక్టర్. రఘు తనిఖీ చేశారు. అనంతరం గరవేతులకు ,బాలింతలకు వ్యాధినిరోధక టీకాలపై అవగాహనకల్పించినారు. గరరేలో ఉన్న మహిళకు రూబెల్లా సోకితే ఇది పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని దీని మూలంగా పుట్టబోయే బిడ్డకు కంటి లోపాలు, వినికిడి లోపం, మెదడు మరియు గుండె సంబంధిత లోపాలు కలుగుతాయని, కొన్ని సందరాల్లో గరస్రేవం,మృత శిశువు జన్మించాడం జరుగుతుందని తెలిపారు. తట్టు ఒక ప్రాణంతక వ్యాధి, దీని కారణంగా చిన్నారుల్లో న్యూమోనియా, వీరేచనాలు మరియు మెదడువాపు వ్యాధులకు గురవుతారు, ఒక్కొక్కసారి మరణానికి కూడా దారితీ, యవచ్చునని, ఇది దగ్గడం, తుమ్మడం, తుంపర్ల ద్వారా ఒకరి నుండి ఇంకొకరికి సోకుతుందని తెలిపారు. మిజిల్స్ రుబెల్ల ఈ వ్యాధి రాకుండా ఉండాలంటే 9 నుండి 12 నెలల వయస్సులో చిన్నారులకు మొదటి డోస్-1,16 నుంచి 24 నెలలల వయస్సులో ఉన్నవారికి రెండో డోస్-2 తప్పనిసరిగా ఇవ్వాలని ఈ వ్యాక్సిన్ వేయడము వలన చిన్నారుల్లో వ్యాధినిరోధక శక్తి పెరిగి భవిష్యత్తులో వారికి తట్టు రాకుండా ఉంటుందని తెలిపారు. షెడ్యూల్డ్ ప్రకారము 5,10,16 సంవత్సరాల వయస్సు వారీగా ఇచ్చిన అన్నీ రకాల వ్యాక్సినేషన్లను నమోదు చేయాలని , గరిణీలకు రెండు టిడి డోసు వ్యాక్సిన్ తో పాటు ఐరన్ మాత్రలు ఇవ్వాలని సిబ్బందికి సూచించినారు. ఈ కార్యక్రమములో సచివాలయ ఆరోగ్య కార్యకర్త సువర?గారు,ఆశా కార్యకర్తలు మరియు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

## డేటింగ్ యాప్‌లలో ఏఐ... నిజంగా నమ్మొచ్చా?... నిపుణుల మాట ఇదే!

నేటి డిజిటల్ ప్రపంచంలో కృత్రిమ మేధ (ఏఐ) మన జీవితాల్లో అంతరాగంగా మారిపోయింది. సలహాలు, భావోద్వేగ మద్దతు కోసం జెన్ జి, మిలీనియల్స్ వంటి యువతరం చాట్‌జీపీటీ వంటి ఏఐ టూల్స్‌పై అధికంగా ఆధారపడుతున్నారు. ఈ క్రమంలోనే, జీవిత భాగస్వామిని ఎంచుకునే ప్రక్రియలోనూ ఏఐ తనదైన ముద్ర వేయడానికి సిద్ధమైంది. ప్రముఖ డేటింగ్ యాప్‌లు ఇప్పటికే ఈ దిశగా అడుగులు వేస్తున్నాయి. డేటింగ్‌లో ఏఐ నవశకం టిండర్, హింజ్ వంటి ప్రఖ్యాత యాప్‌ల మాతృసంస్థ మ్యాచ్ గ్రూప్, ఏఐ రంగంలో భారీగా పెట్టుబడులు పెడుతోంది. మార్చి 2025 నాటికి సరికొత్త ఏఐ ఫీచర్లను ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించింది. ఈ సాంకేతికత మన ప్రొఫైల్‌కు ఏ ఫోటోలు ఆకర్షణీయంగా ఉంటాయో సూచించడం నుంచి, ఎలాంటి విషయాలు ప్రొఫైల్‌లో చేర్చాలో చెప్పడం వరకు సహాయపడుతుంది.

# జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలపై దాడులకు సంబంధించి నమోదైన కేసుల విచారణ వేగవంతం చేయాలి

**ఎస్సీ,ఎస్టీల వర్గాల ఆర్థిక పురోభివృద్ధికి, సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

భీమవరం చీఫ్ బ్యూరో మే 29 పల్లె వెలుగు గురువారంకలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు జిల్లెల్ల సత్య సుధామ, పొన్నమండ బాలక ృష?, డాక్టర్ సిఎం మంగరాజు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగిన దాడులకు సంబంధించి నమోదైన కేసులపై విచారణ వేగవంతం చేయాలని, బాదితులకు సత్వర న్యాయం అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ముందుగా గత సమీక్ష సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న కార్యాచరణ పై సమీక్షించారు. కమిటీ సభ్యులు సమావేశం ద ృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు సరైన బోధన జరగటం లేదని సమావేశంలో ప్రస్తావనకు వచ్చిన సందర్భంలో జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షా ఫలితాలు దీనికి నిదర్శనమన్నారు. 590 మార్కులకు పైబడి సాధించిన విద్యార్థిని, విద్యార్థులను కూడా సన్మానించడం జరిగిందన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు జారీలో జాప్యం జరుగుతోందని, ఎస్సీ ఎస్టీ వర్గాల పిల్లలు పాఠశాలకు వెళ్లకుండా ఉంటున్నారని సభ్యులు సమావేశం ద ృష్టికి తీసుకురాగా గతంలో ఆధార్ ఎన్రోల్ అయి ఉండడం వలన మరి ఒకసారి ఎన్రోల్ చేయడానికి సాధ్యపడదని, సంబంధిత పిల్లల వివరాలను సేకరించి ఆధార్ నమోదులో సాంకేతిక ఇబ్బందులను పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని, వివిధ కంపెనీల రిక్రూట్మెంట్ మేరకు వారికి అర్హత కలిగిన వారిని అందించలేకపోతున్నామన్నారు. చదువు మధ్యలో నిలిపి వేసిన విద్యార్థినీ విద్యార్థులను సంబంధిత అధికారులు గుర్తించి వారిని తిరిగి చదువుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్టి, ఎస్సి వర్గాల పిల్లలు స్కూల్ వెళ్ళి చదువుకునేలాగా కమిటీ సభ్యులు ప్రోత్సహించడంతోపాటు, బాధ్యత వహించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పేద వర్గాలకు వైద్య చికిత్సలు సక్రమంగా అందిస్తున్నామన్నారు. ప్రైవేటు ఆసుపత్రులలో లభ్యం కానీ కుక్క కాటు, పాము కాటు ఇంజక్షన్లు ఆసుపత్రులలో అందుబాటులో ఉన్నాయన్నారు. అదేవిధంగా గుండెపోటుకు సంబంధించి మొదటి గంటలో ఇచ్చే ఇంజెక్షన్ కూడా ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా అందిస్తున్నామన్నారు, ప్రజల ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్ళి ఇబ్బంది పడకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇంజక్షన్లను పొందాలని సూచించారు. కమిటీ సభ్యులు సీ.ఎం మంగరాజు మాట్లాడుతూ కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులకు ఇచ్చే ప్రోత్సాహకాలు ప్రస్తుతం నిలిపివేశారని వాటిని పునరుద్ధరించాలని కలెక్టర్ కోరారు. అలాగే కుల ధ్రువీకరణ పత్రాలు సత్వరమే జారీ చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కమిటీ సభ్యులు పొన్నమండ బాలక ృష? మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాలపై దాడులకు సంబంధించి కేసులు పోలీస్ స్టేషన్ స్థాయిలోనే నిర్వీర్యం అవుతున్నాయని




ఎఫ్ఐఆర్ నమోదుకు జాప్యం జరుగుతుందని, దీనివల్ల బాధితులకు న్యాయం జరగడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభించడం లేదని దీనిపై అధికారులతో పర్యవేక్షణ కావాలన్నారు. కమిటీ సభ్యులు జిల్లెల సత్య సుధామ మాట్లాడుతూ ఎస్ టి, ఎస్ సి వర్గాల వారిపై దాడులకు సంబంధించి బాధితులకు సకాలంలోని నష్టపరిహారం అందుతోంది అన్నారు. గత సమావేశంలో చర్చించిన అన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయని సంత ృప్తిని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగలి వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ యు.బీమారావు,డి ఎస్ డబ్ల్యు ఓ బి.వి.ఎస్.బి రామాంజనేయ రాజు, భీమవరం ఆర్డీవో ప్రవీణ్ కె.కుమార్ రెడ్డి, నరసాపురం ఆర్డీవో దాసిరాజు, తాడేపల్లిగూడెం ఆర్డీవో ఖతీబ్ కౌసల్ భానో, గ్రామ వార్డు సచివాలయ అధికారి వై దోసి రెడ్డి, నర్సాపురం డి.ఎస్.పి డా. జి శ్రీ వేద, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డి. పుష్ప రాణి, సిఐలు, వసతి గ ృహాల అధికారులు డిస్టిక్ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు,

## జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి గురవారం ద్వారకా తిరుమలలోని శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.



ఏలూరు (ద్వారకతిరుమల )చీఫ్ బ్యూరో మే 29 పల్లె వెలుగు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి గురవారం ద్వారకా తిరుమలలోని శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ వారికి ఆలయ అధికారులు పూర?కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి అంతరాలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితులు జిల్లా కలెక్టర్ కు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు కలెక్టర్ వారికి స్వామి వారి తీర్థ ప్రసాదాలను, చిత్రపటాన్ని అందించారు. జిల్లా కలెక్టర్ వెంట జంగారెడ్డిగూడెం ఆర్డీఓ రమణ, ఆలయ ఈఓ మూర్తి, తదితరులు ఉన్నారు.

# అక్షరాలపై లక్షల వ్యాపారం నారాయణ విద్యాసంస్థలు

**విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న నారాయణ విద్యా సంస్థలను నిర్వాహకులను అరెస్టు చేయాలని నారాయణ పాఠశాల ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా**




ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 29 ఎమ్మిగనూరు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అక్షరాలపై లక్షల వ్యాపారం చేస్తూ ముందస్తు అడ్మిషన్లు తో విద్యను అంగడి సరుకుగా మార్చి వేలాది రూపాయలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి దండుకుంటు మరియు పుస్తకాల దుకాణాన్ని పాఠశాలల్లోనే తెరచి అక్షరాలకు (పుస్తకాలకు) వెలకట్టి వేల రూపాయల వ్యాపారం చేస్తున్న నారాయణ పాఠశాలను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలో నారాయణ పాఠశాల వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్ షాబీర్ భాష మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా జీవో నెంబర్ 1కి వ్యతిరేకంగా విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్లు చేస్తు,విద్య సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లు క్లోస్ అని నోటీస్ బోర్డు పెట్టిన, బ్లాక్మెయిల్ అడ్మిషన్స్ చేస్తున్న నారాయణ పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యా సంస్థల పేరుతో ముద్రించిన పుస్తకలతో వేల రూపాయల వ్యాపారం చేస్తున్న విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం నిర?యించిన తరగతులు కాకుండా నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం టెక్నో, ఒలంపియాడ్,ఈ టెక్నో అని ముద్దు ముద్దు పేర్లతో గ్రూపులు ఏర్పాటు చేసుకొని ఒక గ్రూపుకు ఒక్కొక్క ఫీజు డేస్ కాలర్స్ కి 80 వేల నుంచి లక్ష రూపాయల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు,, లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ విద్యాసంస్థలపై జిల్లా విద్యాశాఖ అధికారులు కన్నెత్తి చూడడం లేదని మండిపడ్డారు,, జిల్లావ్యాప్తంగా అనుమతులు లేకుండా నడుపుతున్న నారాయణ విద్యా సంస్థలపై ఎంక్వైరీ చేసి, గుర్తింపు లేనివిద్యా సంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. డీఈఓ స్పందించి తక్షణమే నారాయణ విద్యాసంస్థలపై ఎంక్వైరీ కమిటీ వేసి ప్రభుత్వం నిర?యించిన ప్రకారంగా ఫీజులు వసూలు చేసేలా చూడాలని డిమాండ్ చేశారు అదేవిధంగా జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థల ముందస్తు అడ్మిషన్లు, పుస్తకాల వ్యాపారంపై ఒక ప్రత్యేక కమిటీ వేసి విద్యాసంస్థలను తనిఖీలు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు..ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు, విషు?,సహాయ కార్యదర్శి, సమీర్, నాయకులు, దస్తగిరి,హాజీ, మొహమ్మద్,హాఫిజ్, ఖాజా, రమేష్, వీరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు




# డ్రోన్స్ సాంకేతికతను పెద్ద ఎత్తున వినియోగించుకోండి



**-జిల్లా స్థూల దేశీయోత్పత్తి పెంచేలా చూడాలి**

**నేను రైతు బిడ్డనే, రైతుల అభ్యున్నతికి కృషి చేస్తా**

**ఆయిల్ వాడకం తగ్గించండి,ఆరోగ్యంగా జీవించండి, ఆయిల్ ఫామ్ పెంచండి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

మహానంది మే 29 పల్లె వెలుగు ):-వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తూ మంచి దిగుబడి ఫలాలు సాధించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రైతులకు సూచించారు. గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో నిర్వహించిన వికసిత క ృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి మురళీక ృష?, క ృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తూ సకాలంలో పంటకు అవసరమైన రసాయనాలు అందజేయడానికి డ్రోన్స్ ఎంతగానో ఉపయోగపడతాయని వాటిని రైతులు పెద్ద ఎత్తున వ్యవసాయానికి వినియోగించుకోవాలన్నారు. రసాయన ఎరువులు తగ్గించి, ప్రక ృతి వ్యవసాయంపై మగ్గుచూపి,ఆరోగ్య కరమైన వ్యవసాయం చేసి ఆరోగ్యంగా ఉందాం అన్నారు.జిల్లాలో ఇప్పటి వరకు 40 రైతు గ్రూపులకు డ్రోన్స్ అందివ్వడం జరిగిందన్నారు. రైతు ఒక ఎకరా పిచికారీ చేయడానికి 3 నుంచి 4 గంటల సమయం పడితే డ్రోన్స్ ద్వారా ఒక ఎకరాకి కేవలం పది నిమిషాల్లో పిచికారీ పూర్తి చేసే అవకాశం ఉంటుందన్నారు. డ్రోన్స్ కొనుగోలుకు బ్యాంకుల ద్వారా 80 శాతం వరకు రుణాలు అందజేస్తోందన్నారు. డ్రోన్స్ కొనుగోలు చేసిన గ్రూపుకు అవసరమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో రైతు తలసరి ఆదాయాన్ని రూ.2.35 లక్షలకు పెంచేలా జిల్లాలో ఉన్న వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2029 నాటికి ప్రతి రైతు తలసరి ఆదాయం మూడు లక్షల వరకు పెంచేలా కూడా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. జిల్లాలో 42 శాతం వ్యవసాయం మీదనే ఆధారపడి ఉందని, అందులో ఎక్కువ శాతం మహానంది మండలం నుండే స్థూల దేశీయోత్పత్తి అధికంగా పెరిగే అవకాశం ఉందన్నారు. మహానంది మండలంలో రైతు తలసరి ఆదాయం రూ.3.60 లక్షల వరకు ఉందని ఆ దిశగా అన్ని మండలాలు అభివ ృద్ధి



చెందాలన్నారు. పంటలకు మోతాదుకు మించి రసాయనాలు, అధిక శాతం నీరు పంటలకు ఇవ్వడం ద్వారా భూసాంద్రత, కార్బన్ కంటెంట్, సూక్ష్మ పోషకాలు తగ్గే అవకాశం ఉందన్నారు. పొలాల్లో ప్రక ృతి సేంద్రీయ ఎరువుల వాడకం పెంచాలని కలెక్టర్ రైతులకు వివరించారు.అంతకుముందు క ృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డ్రోన్స్ వినియోగంపై రైతులకు సంపూర? అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు, ఐసిఏఆర్ శాస్త్రవేత్త డా. సూగన్న, కేవీకే శాస్త్రవేత్త రమణయ్య, ఆత్మ పీడి రత్నకుమార్, ఏడిఏ నంద్యాల రాజశేఖర్, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి, ఇన్చార్జి తహసీల్దార్ బి.పుష్ప కుమారి, డిప్యూటీ తహసీల్దార్ కామేశ్వర్ రెడ్డి,ఎంపీడీవో మహబూబ్ దౌలా,జెడ్పీటిసి కెవిఆర్ మహేశ్వర్ రెడ్డి,సర్పంచ్ కందుల వరలక్ష్మమ్మ,ఎంపీటీసీ కుంచెపు లక్ష్మీనరసమ్మ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగా ఎంతగానో దోహదపడుతుంది

**యోగా ద్వారా ఒత్తిడి దూరమై.. మానసిక, శారీరక ద ృఢత్వం పెరుగుతుంది: జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**

**ద్వారకాతిరుమలలో ప్రజలతో పెద్దఎత్తున ప్రజలతో ఏర్పాటుచేసిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి,, జేసీ పి . ధాత్రిరెడ్డి**

ఏలూరు ద్వారకా తిరుమల,చీఫ్ బ్యూరో మే, 29 పల్లె వెలుగు ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగా ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారం ద్వారకా తిరుమలలోని హరిత హోటల్ వద్ద జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, ఆర్డీఓ రమణ, ప్రజలతో కలిసి జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రతీ ఒక్కరూ ఒత్తిడితో కూడిన జీవనం గడుపుతున్నారని, యోగా ద్వారా మానసిక, శారీరక ద ృఢత్వం కలుగుతుందని, యోగా ను ప్రతీ ఒక్కరు వారి జీవనశైలి భాగంగా చేసుకోవాలన్నారు. జూన్, 21 వతేదీన ప్రపంచ యోగ దినోత్సవాన్ని మన రాష్ట్రంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహించడం మనకు ఎంతో గర్వకారణమన్నారు. జిల్లాలో వెయ్యి మందికి పైగా యోగా ట్రైనర్లను గుర్తించామని, వారితో జిల్లా వ్యాప్తంగా మే, 21 వ తేదీ నుండి జూన్, 21 వ తేదీ వరకు జిల్లాలోని అన్ని ప్రాంతాలలోని ప్రజలతో యోగాభ్యాసన చేయించడంతోపాటు, యోగా పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. యోగాంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లాలోని పర్యాటక ప్రాంతాలలో 4 రోజులు పాటు యోగా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలతో యోగాభ్యాసన చేయిస్తున్నామన్నారు. గ్రామ, మండల, జిల్లాస్థాయిలో యోగాంధ్ర పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. గ్రామ, వార్డుస్థాయిలో ఈనెల 26 నుంచి 30వ తేదీ వరకు మండల స్థాయిలో జూన్ 2 నుంచి 7వ తేదీ వరకు, జిల్లాస్థాయిలో జూన్ 9 నుంచి 14వ తేదీ వరకు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే జూన్ 16 నుంచి 18 వరకు రాష్ట్రస్థాయిలో పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు స్థానిక సచివాలయాల్లో సంప్రదించి సంబంధిత యోగా పోటీల్లో పాల్గొనాలని కలెక్టర్



పిలుపునిచ్చారు. యోగా యాప్ లో ప్రతీ ఒక్కరు రిజిస్టర్ కావాలని, జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమంలో 8 లక్షల రిజిస్ట్రేషన్లు లక్ష్యం కాగా ఇప్పటివరకు లక్షా 40 వేల మంది నమోదు చేసుకున్నారన్నారు. యోగా కార్యక్రమం ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ద ృష్టిలో ఉంచుకుని ప్రతీ ఒక్కరూ యోగాభ్యాసం చేయాలనీ కలెక్టర్ వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఆర్డీఓ రమణ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. మాలిని, పర్యాటక అభివ ృద్ధి అధికారి పట్టాభిరామయ్య, తహసీల్దార్ సుబ్బారావు, ఎంపిడిఓ ప్రకాష్, యోగా శిక్షకులు జి.విజయలక్ష్మి, సిహెచ్. శివ, కె. వినోద్ కుమార్, ప్రభ ృతులు పాల్గొన్నారు

## ప్రభుత్వ భవనాలను పరిశీలించిన మాజీ ఆర్థిక శాఖ మంత్రి.

## ప్రభుత్వ భవనాలను పరిశీలించిన మాజీ మంత్రి బుగ్గన.



బేతంచెర్ల మే 29 ( పల్లె వెలుగు ). బేతంచెర్ల మండలం గొర్మానుకొండ గ్రామ పంచాయితీ పరిధి నందు ఉన్న బిసి రెసిడెన్షియల్ స్కూల్, ప్రభుత్వ ఐటిఐ కళాశాల, ఎంఎస్ఎంఈ ని మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా అసంపూర్తి గా ఉన్న భవన నిర్మాణ పురోగతిపై చర్చించారు ఈ కార్యక్రమంలోమాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తోపాటు బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి, బేతంచెర్ల నగర పంచా యితీ చైర్మన్ సిహెచ్.చలం రెడ్డి,వైసిపి సీనియర్ నాయకులు సీతా రామ చంద్రుడు,ముర్తుజా వలి, గూని నాగరాజు, తిరుమలేశ్వర రెడ్డి,వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సెప్టిక్ ట్యాంక్ పైపులను డైరెక్టర్గా డ్రైనేజీలో కలిపితే క్రిమినల్ చర్యలు ఉంటాయి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం చీఫ్ బ్యూరో మే 29 పల్లె వెలుగు జిల్లాలోని స్కావెంజర్స్ కాలనీలను గుర్తించి అర్హులైన లబ్ధిదారులకు ప్రథమ ప్రాధాన్యతగా ఇళ్ల స్థలాల మంజూరుకు చర్యలు తీసుకోవాల్సిందిగా గ ృహ నిర్మాణ శాఖ అధికారిని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు గురువారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మ్యాన్యువల్ స్కావెంజర్ నిషేధ మరియు పునరావాస చట్టంకు సంబంధించిన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు జయ రామ క ృష?, బొత్స లక్ష్మీ దుర్గ, జిల్లెల సత్య సుధామ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో మ్యాన్యువల్ స్కాంజెర్ కుటుంబ సభ్యులకు మెరుగైన అవకాశాలను కల్పించే దిశగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్స్ లేరని, గతంలో స్కావెంజర్స్ గా పనిచేసిన కుటుంబాల పిల్లలకు అవసరమైన ఉపాధి అవకాశాలకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఆయా కుటుంబాల్లో ఎవరైనా చదువుకున్న వారు ఉంటే జాబ్ మేళాల ద్వారా తగిన ఉద్యోగాలు అందించడం జరుగుతుందన్నారు. మున్సిపాలిటీలలో పొరుగు సేవల విధానంలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తూ చనిపోయిన వారి కుటుంబంలో ఉన్నవారికి తప్పనిసరిగా అవకాశం కల్పించాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. సెప్టిక్ ట్యాంక్ పైపులను డైరెక్ట్ గా డ్రైనేజీల్లో కలిపితే క్రిమినల్ చర్యలు ఉంటాయని, ఈ విషయమై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు సభ్యులు జయ రామ క ృష? మాట్లాడుతూ తాడేపల్లిగూడెం బైపాస్ ఏర్పాట్లు కొంతమంది స్కావెంజర్స్ కుటుంబాలు ఇళ్లను కోల్పోయారని, ఒక 20 ఫ్యామిలీలు బైపాస్ పక్కన నివసిస్తున్నారని వారందరికీ ఇళ్ల స్థలాలను ఇప్పించవలసిందిగా కోరడం జరిగింది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ జిల్లాలో స్కావెంజర్స్ కాలనీలు ఎక్కడ ఉన్నా గుర్తించి అర్హులైన లబ్ధిదారులకు అత్యంత ప్రాధాన్యతగా ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని జిల్లా గ ృహ నిర్మాణ శాఖ అధికారిని ఆదేశించారు.

ఈ సమావేశంలో డి ఎస్ డబ్ల్యు ఓ బి వి ఎస్ బి రామాంజనేయ రాజు, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డి.పుష్ప రాణి, భీమవరం మున్సిపల్ కమిషనర్ కే రామచంద్రారెడ్డి, జిల్లా గ ృహ నిర్మాణ శాఖ అధికారి జి పిచ్చయ్య, డి ఎల్ డి ఓ వై దోసి రెడ్డి, డ్వామా పిడి డాక్టర్ కే సిహెచ్ అప్పారావు, డిస్టిక్ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు జయ రామ క ృష?, బొత్స లక్ష్మీ దుర్గ, జిల్లెల్ల సత్య సుధామ, తాడేపల్లిగూడెం, తణుకు, పాలకొల్లు, ఆకివీడు మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు, .



# డ్రోన్స్ సాంకేతికతను పెద్ద ఎత్తున వినియోగించుకోండి







**-జిల్లా స్థూల దేశీయోత్పత్తి పెంచేలా చూడాలి**

**నేను రైతు బిడ్డనే, రైతుల అభ్యున్నతికి కృషి చేస్తా**

**ఆయిల్ వాడకం తగ్గించండి,ఆరోగ్యంగా జీవించండి, ఆయిల్ ఫామ్ పెంచండి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

మహానంది మే 29 (పల్లె వెలుగు):-వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తూ మంచి దిగుబడి ఫలాలు సాధించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రైతులకు సూచించారు. గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో నిర్వహించిన వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష?, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తూ సకాలంలో పంటకు అవసరమైన రసాయనాలు అందజేయడానికి డ్రోన్స్ ఎంతగానో ఉపయోగపడతాయని వాటిని రైతులు పెద్ద ఎత్తున వ్యవసాయానికి వినియోగించుకోవాలన్నారు. రసాయన ఎరువులు తగ్గించి, ప్రకృతి వ్యవసాయంపై మగ్గుచూపి,ఆరోగ్య కరమైన వ్యవసాయం చేసి ఆరోగ్యంగా ఉందాం అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 40 రైతు గ్రూపులకు డ్రోన్స్ అందివ్వడం జరిగిందన్నారు. రైతు ఒక ఎకరా పిచికారీ చేయడానికి 3 నుంచి 4 గంటల సమయం పడితే డ్రోన్స్ ద్వారా ఒక ఎకరాకి కేవలం పది నిమిషాల్లో పిచికారీ పూర్తి చేసే అవకాశం ఉంటుందన్నారు. డ్రోన్స్ కొనుగోలుకు బ్యాంకుల ద్వారా 80 శాతం వరకు రుణాలు అందజేస్తోందన్నారు. డ్రోన్స్ కొనుగోలు చేసిన గ్రూపుకు అవసరమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో రైతు తలసరి ఆదాయాన్ని రూ.2.35 లక్షలకు పెంచేలా జిల్లాలో ఉన్న వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2029 నాటికి ప్రతి రైతు తలసరి ఆదాయం మూడు లక్షల వరకు పెంచేలా కూడా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. జిల్లాలో 42 శాతం వ్యవసాయం మీదనే ఆధారపడి ఉందని, అందులో ఎక్కువ శాతం మహానంది మండలం నుండే స్థూల దేశీయోత్పత్తి అధికంగా పెరిగే అవకాశం ఉందన్నారు. మహానంది మండలంలో రైతు తలసరి ఆదాయం రూ.3.60 లక్షల వరకు ఉందని ఆ దిశగా అన్ని మండలాలు అభివృద్ధి చెందాలన్నారు. పంటలకు మోతాదుకు మించి రసాయనాలు, అధిక శాతం నీరు పంటలకు ఇవ్వడం ద్వారా భూసాంద్రత, కార్బన్ కంటెంట్, సూక్ష్మ పోషకాలు తగ్గే అవకాశం ఉందన్నారు.

పొలాల్లో ప్రకృతి సేంద్రీయ ఎరువుల వాడకం పెంచాలని కలెక్టర్ రైతులకు వివరించారు. అంతకుముందు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డ్రోన్స్ వినియోగంపై రైతులకు సంపూర? అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు, ఐసిఏఆర్ శాస్త్రవేత్త డా. సూగన్న, కేవీకే శాస్త్రవేత్త రమణయ్య, ఆత్మ పీడి రత్నకుమార్, ఏడిఏ నంద్యాల రాజశేఖర్, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి, ఇన్చార్జి తహసీల్దార్ బి.పుష్ప కుమారి, డిప్యూటీ తహసీల్దార్ కామేశ్వర్ రెడ్డి,ఎంపీడీవో మహబూబ్ దౌలా,జెడ్పీటిసి కెవిఆర్ మహేశ్వర్ రెడ్డి,సర్పంచ్ కందుల వరలక్ష్మమ్మ,ఎంపీటీసీ కుంచెపు లక్ష్మీనరసమ్మ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## స్వగ్రామంలో మేకపాటి ఆత్మీయ సమావేశం



మర్రిపాడు మే 29 పల్లె వెలుగు: ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి బ్రాహ్మణపల్లి లోని మేకపాటి నివాసంలో గురువారం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజాప్రతి నిధులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితుల గురించి వారితో చర్చించారు. వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జూన్ 4వ తేదీన ఆత్మకూరులో నిర్వహించనున్న "వెన్నుపోటు దినం" కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ప్రజలు హాజరై విజయవంతం చేద్దాం అన్నారు. జూన్ 4వ తేది ఉదయం 10 గంటలకు ఆత్మకూరులోని ఎంజీఆర్ మెమోరియల్ మున్సిపల్ బస్టాండ్ వద్ద గల డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ, అనంతరం అధికారులకు వినతి పత్రం సమర్పణ కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి వైస్సార్సీపీ నాయకులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో తప్పక పాల్గొని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ప్రతిష్ట మహోత్సవ వేడుకలు



కొత్తపల్లి- పల్లె వెలుగు : మండలంలోని పెద్ద గుమ్మడాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో విగ్రహా ప్రతిష్ట మహోత్సవ వేడుకలు రెండవ రోజు గురువారం ప్రజలు, భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఉదయం ప్రాతఃకాల పూజ, ఆవాహిత దేవత పూజ, యంత్రాభిషేకం, మూలమంత్ర జపాదులు, హెూమాధులు, నవగ్రహ పూజ, రుద్ర హెూమం, దీక్ష హెూమం, విగ్రహా గ్రామోత్సవం, మహా మంగళహారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాల సమయంలో ప్రదోష పూజ, జపహెూమాలు, దాన్యాది వాసం, శయాది వాసం, పుష్పాదివాసం, ఆదివాస హెూమాలు, స్వస్తి మహా మంగళహారతి, మంత్రపుష్పం వంటి విశేష పూజాకార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తాదులకు తీర్థ ప్రసాదం పూజలను వేధపండితులు నిర్వహించారు. విగ్రహా గామోత్సవంలో కళాకారులు పార్వతీపరమేశ్వరులు, వినాయకుడి వేషాధారణలో ప్రజలను, భక్తులను అలరించారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో మూడు నెలల పొడిగింపు

విజయవాడ, 29.05.2025 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు శ్రీ హిమాన్షు శుక్ల గురువారం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మే 31 నాటికి అక్రిడిటేషన్ కార్డులు పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని ఆ ప్రకటనలో సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు శ్రీ హిమాన్షు శుక్ల తెలియజేశారు. జారీ చేసినవారు : సంచాలకులు, సమాచార పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్

## బుడగ జంగాల హాస్టల్ కు ప్రభుత్వం స్థలం కేటాయించాలి



నంద్యాల ప్రతినిధి. మే 29 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా,నందమూరి నగర్ లో ఉన్న బేడ బుడగ జంగాల యూఆర్వైచ్చు అర్బన్ రెసిడెన్షియల్ హాస్టల్లో ఆ కుల రాష్ట్ర అధ్యక్షుడు తూర్పాటి మనోహర్ తనిఖీ చేశారు. అక్కడ వసతులు, సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బుడగ జంగాల హాస్టల్ కు ప్రభుత్వం స్థలంలో బిల్డింగు కేటాయించాలని అర్ డి ఓ రామ్ నాయక్,సమగ్రశిక్ష అభియాన్ ప్రేమంత్ కుమార్ కి వినతి పత్రం ఇచ్చారు. బేడ బుడగ జంగం పిల్లలు భిక్షాటన వైపు పోకుండా, చదివే ఉజ్వల భవిష్యత్తుకు నాంది, కావున ఇప్పుడు ఈ హాస్టల్ నందు 140 మంది దాకా విద్యార్థులు చదువుకునే అవకాశం కలిగి ఉన్నదని, ఒకటవ తరగతి నుంచి పదోవ తరగతి వరకు సౌకర్యం కలిగి ఉన్న వాటిని సద్వినియోగం చేసుకోవాలని, యావత్ జాతి ప్రజానీకానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ కార్యదర్శి సుబ్బారాయుడు, రాజేశ్వరమ్మ,%ం%.జమ్మన్న నంద్యాల అధ్యక్షులు, సుధాకర్, గిరిధర్, శిరసాల సుంకమ్మ తో కలిసి పాల్గొన్నారు.

## డిస్ట్రిక్ట్ ఎలక్షన్ గోడౌన్‌కు పటిష్ట భద్రత..

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



విజయవాడ చీఫ్ బ్యూరోమే 29 పల్లె వెలుగు జిల్లా ఎన్నికలగోడౌన్‌కు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని, అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సాధారణ తనిఖీలలో భాగంగా విజయవాడ రూరల్ గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్లను భద్ర పరిచే డిస్ట్రిక్ట్ ఎలక్షన్ గోడౌన్‌ను గురువారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక దళ పరికరాల ఏర్పాటును పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న డిస్ట్రిక్ట్ ఎలక్షన్ గోడౌన్‌ను ఎప్పటికప్పుడు క్షుణ?ంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను అందించడం జరుగుతుందన్నారు. గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. తనిఖీ ప్రక్రియలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, వై రామయ్య( టీడీపీ), తరుణ్ కాకాని (బిజేపి) కె. పరమేశ్వరరావు (ఏఏపి) కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ సలీమ్ ఉన్నారు.



## సెయిల్ ఆధ్వర్యంలోనే జిల్లాలో ఉక్కు పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

**శంకుస్థాపనలు కాదు పరిశ్రమ కావాలి**

**రాయలసీమ ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్**

కడప పల్లె వెలుగు ప్రతినిధి మే 29 కడప జిల్లాలో విభజన చట్టంలో చెప్పబడిన ఉక్కు పరిశ్రమ సెయిల్ ఆధ్వర్యంలోనే ఏర్పాటు చేయాలని రాయలసీమ ప్రజా సంఘాల ఐక్యవేదిక నేతలు అవ్వారు మల్లికార్జున, జే. వి. రమణ, డి. ఎం. ఓబులేసు యాదవ్ వై. ఎం.ప్రతాప్ రెడ్డి, వై మల్లయ్య లు డిమాండ్ చేశారు స్థానిక ప్రకాష్ నగర్ లోని జాతీయ చేతి వృత్తుల ఐక్య వేదిక పార్టీ కార్యాలయంలో రాయలసీమ ప్రజా సంఘాల ఐక్యవేదిక నేతలు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కడప మహానాడులో 10 రోజులలో ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంభిస్తామని ప్రకటించడానికి స్వాగతిస్తున్నామన్నారు అయితే 2007 లో 20 వేల కోట్ల అంచనా తో, పది లక్షల టన్నుల సమర్థంతో ప్రత్యక్షంగా పరోక్షంగా లక్ష ఇరవై వేల అవకాశాల కల్పనకు గాలి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో మొట్టమొదటిసారి శంకుస్థాపన చేశారన్నారు, 2018లో ఒకసారి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు,2019లో సీఎం రమేష్ నాయుడు గారు ఉక్కు సాధన కోసం 11 రోజులు ఆమన దీక్ష చేస్తే ఆగమేఘాల మీద జిందాల్ యాజమాన్యంతో మరోసారి ఒప్పందం చేసుకున్నారు,జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీ ఇంటిగ్రేటెడ్ హై గ్రేడ్ స్టీల్ ఫ్యాక్టరీ తో శంకుస్థాపన చేశారు, ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రవేట్ ఉక్కు పరిశ్రమకు తిరిగి శంకుస్థాపన చేస్తావని చెప్పడం సబబు కాదన్నారు బ్రాహ్మణి ఉక్కు ఇప్పటికే మూడు వేల ఎకరాలు కేటాయించారు, వాటర్ సౌకర్యం ఉంది, రవాణా సౌకర్యం ఉంది ఇప్పటికీ నలుగురు ముఖ్యమంత్రులు మారిన ఉక్కు ఫ్యాక్టరీ శంకుస్థాపనకు పరిమితమైందని రాయలసీమ ప్రజలు చాలా ఆవేదనతో ఉన్నారన్నారు ప్రవేట్ పరిశ్రమ మాకొద్దు, ప్రభుత్వ రంగంలోనే పరిశ్రమను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు




## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**గట్టు జయరాముడు తల్లి మృతి పట్ల సంతాపం**



నందవరం పల్లె వెలుగు మే 29 నందవరం మండలంలో హాలహర్వి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు జయరాముడు తల్లిగారు ఈరోజు ఉదయం అనారోగ్యంతో కన్నుమూశారు. ఆమె మరణ వార్తను తెలుసుకున్న హాలహర్వి గ్రామ మాజీ సర్పంచ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి , రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి విరుపాక్షి రెడ్డి గట్టు జయరాముడు నివాసానికి చేరుకుని, వారి తల్లి భౌతిక దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు గట్టు జయరాముడ ని పరామర్శించి ఆయన కుటుంబ సభ్యులకు ఓదార్పు తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబానికి ధైర్యం కలిగించాలని భగవంతుని ప్రార్థించారు. గట్టు జయరాముడు తల్లిగారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## స్వచ్ఛమైన నీటి సరఫరాకు కృషి

**శిరివెళ్ల లో ముమ్మరంగా నీటి పరీక్షలు :- ఈఓ అశ్వని కుమార్**



శిరివెళ్ల :-పల్లె వెలుగు మండల కేంద్రంలోని ప్రజలందరికీ సురక్షితమైన నీటి సరఫరా అందించేందుకు శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ కృషి చేస్తున్నదని ఈవో అశ్వినీ కుమార్ తెలియజేశారు. మండల కేంద్రంలోని రామాలయం సమీపంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ త్రిలింగేశ్వరరెడ్డి, ఈఓపిఆర్డి శ్రీనివాసుల శర్మ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ తదితర అధికారుల ఆధ్వర్యంలో గురువారం నీటి పరీక్షలు నిర్వహించినట్లు ఈవో అశ్విని కుమార్ తెలియజేశారు. గ్రామ ప్రజల ఆరోగ్యానికి పరిశుభ్రమైన తాగునీరు అందించాలన్న లక్ష్యంతో ప్రస్తుతం భూగర్భజలాలు కలుషితమై గ్రామంలోని నీటి సరఫరా నాణ్యత ప్రమాణాలు తగ్గే అవకాశం ఉన్నందున ఈ నీటి పరీక్షలు చేశామని అన్నారు. సిరివెళ్ల మండల కేంద్రంలోని ఏరియాలలో నీటి పరీక్షలు నిర్వహించగా స్వఛతకు నాణ్యతకు నిలువుటద్దంగా పరీక్షలు వెలువడ్డాయని ఈవో తెలియజేశారు. క్రమం తప్పకుండా ఆధునిక క్లోరినేషన్ చేపడుతున్నామని ఈ నేపథ్యంలోనే గ్రామంలో స్వఛమైన నీరు సరఫరా అవుతున్నదని ఈవో అశ్విని కుమార్ పేర్కొన్నారు.

## రేషన్ డీలర్ల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ.

**చౌక ధరల దుకాణదారులకు తగు సూచనలు సలహాలు తెలిపిన..**

**తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్.**



మర్రిపాడు మే 29 పల్లె వెలుగు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ ఆదేశాల మేరకు జీవో నెంబర్ 05. డిటి 23.05.2025 ప్రకారం మర్రిపాడు మండలం వ్యాప్తంగా ఉన్న రేషన్ కార్డుదారులకు ప్రతి నెల ఎండియు ద్వారా సరఫరా చేయు నిత్యవసర సరుకుల పంపిణీ వ్యవస్థ రద్దుచేసి వాటి స్థానంలో సంబంధిత చౌక ధరల దుకాణము నుండి ఆయా రేషన్ డీలర్ల ద్వారా నిత్యవసర సరుకులను పంపిణీ చేయుటకు ఉత్తర్వులు వెలువడడం జరిగిందని.. ఈ విషయంపై మండలంలోని అన్ని చౌక ధరల దుకాణదారులకు తగు సూచనలు సలహాలు గురువారం నాడు తహసిల్దార్ కార్యాలయం నందు స్థానిక తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ పలు సూచనలు సలహాలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు నెల జూన్ 1వ తేదీ నుండి ప్రతి నెల 15వ తేదీన లోపు ఆయా గ్రామాలలో ఉన్న చౌక ధరల దుకాణంలో ఉదయం 8 నుండి 12 వరకు మరియు మధ్యాహ్నం 4 నుండి సాయంత్రం8 గంటల సమయంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేయబడుదలని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న రేషన్ డీలర్లు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వరోగ నివారిణి యోగ



మర్రిపాడు మే 29 పల్లె వెలుగు : విద్యార్థులు బాల్యం నుండే యోగాసనాలు, శారీరక వ్యాయామాలు ప్రాక్టీస్ చేస్తుండడం వలన ఎలాంటి రుగ్మతలు దరికి చేరవని, అంతేకాకుండా శరీర దారుఢ్యం, మేధోశక్తి పెంపొందించుకోవచ్చు అని సూచించారు. గురువారం మర్రిపాడు గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులకు హాజరైన విద్యార్థులకు తెలుగు నెలలు, ఎళీళీతువులు, రాసులు, నవరత్నాలు మొదలగు అంశాల అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం విద్యార్థిని విద్యార్థుల చేత కొన్ని యోగాసనాలు ప్రాక్టీస్ చేయించడమైనది.

## రీసర్వే పకడ్బందీగా చేయాలి

**-రైతుల పూర్తి వివరాలతో సర్వే చేయండీ**



కొత్తపల్లి- పల్లె వెలుగు : గ్రామాల్లో జరుగుతున్న భూ రీసర్వేను రైతుల పొలాలకు చెందిన పూర్తి వివరాలతో పకడ్బందీగా చేయాలని తహసిల్దార్ ఉమారాణి సూచించారు. గురువారం మండలంలోని ముసలిమడుగు గ్రామ సచివాలయంలో రీ సర్వే రికార్డుల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భూ రీసర్వే లో భాగంగా ముసలిమడుగు గ్రామంలో ప్రారంభమైన సర్వే పనులు పకడ్బందీగా చేయాలి అన్నారు. రీ సర్వే జరుగుతున్న ప్రదేశానికి సమీపంలో ఉన్న రైతులందరూ వెళ్లి అధికారులకు సహకరించాలి అన్నారు. రీసర్వే వల్ల రైతుల పొలాలను కొలిచి హద్దులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. భూసమస్యలు పరిష్కరించుకోవడానికి ప్రతి రైతు అధికారులకు సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో రామసుబ్బయ్య, సర్వేర్లు పాల్గొన్నారు.

# అజారుద్దీన్ జీకే గ్రూప్ తరపున 50,000 ఆర్థిక సహాయం..!!

మైలవరం పల్లె వెలుగు ప్రతినిధి మే 29 కంచుకోట వీధి , దొమ్మర సంధ్యాల గ్రామం , మైలవరం మండలం కు చెందిన మహమ్మద్ అజారుద్దీన్ తమ అజారుద్దీన్ జీకే గ్రూప్ సభ్యుల ద్వారా మదనపల్లి అన్నమయ్య జిల్లాకు చెందిన 10 సంవత్సరాల బాబుకు 50,000 ఆర్థిక సహాయం చేశారు. వివరాల్లోకెళితే తంబాలపల్లి మండలం , మదనపల్లి , అన్నమయ్య జిల్లాకు చెందిన హరిచరణ్ ఐదు రోజుల క్రితం హరిచరణ్ రోజు లాగా ఉదయం పాలు తాగిన తర్వాత వాంటింగ్ చేసుకున్నాడు. తల్లితండ్రులు గమనించి త్వరగా తల్లి పిల్లల డాక్టర్ దగ్గరికి తీసుకుని వెళ్లారు. డాక్టరు హరిచరణ్ యొక్క యూరిన్ %డ% రక్త పరీక్ష చేసిన తర్వాత వచ్చిన ఫలితాలను చూసి దానికి సంబంధించిన మందులు ఇచ్చారు. ఇప్పుడు ఇచ్చిన మందులకు నయం కాకపోతే మళ్లీ ఒకసారి హాస్పిటల్కు రావలసి ఉంటుంది అని డాక్టర్ తెలియజేశారు. ఇంటికి వెళ్లిన మరుసటి రోజే మళ్లీ అలాగే వాంటింగ్స్ అయ్యాయి. మళ్లీ అదే డాక్టర్ దగ్గరికి తీసుకుని వెళ్లారు మరల పరీక్షలు నిర్వహించిన డాక్టర్ గారు బాబును చూసి బాబు సరిగ్గా నడవలేకపోవడం మరియు మాట్లాడలేకపోవడం ఎక్కువ సమయం నిద్రపోవటానికి బాబు కేటాయించడం గమనించారు. బాబు పరిస్థితి చూసి డాక్టర్ గారు న్యూరాలజిస్టు డాక్టర్ దగ్గరకు వెళ్ళమని సలహా ఇచ్చారు. వెంటనే హరిచరణ్ తల్లితండ్రులు మదనపల్లి లో ప్రవేట్ న్యూరో హాస్పిటల్ కు వెళ్లారు . అక్కడ బాబుకు ఏం ర్ ఐ పరీక్షలు నిర్వహించిన డాక్టరు గారు హరిచరణ్ బాబు కు మెదడులో రక్త గడ్డ కట్టిన విషయం గమనించి హరిచరణ్ తల్లితండ్రులకు తెలియజేశారు. మీకు ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా బెంగుళూరులోని మణిపాల్ హాస్పిటల్కు త్వరగా వెళ్లి బాబుకు ఆపరేషన్ చేయించమని సలహా ఇచ్చారు. హరిచరణ్ తల్లిదండ్రులు వెంటనే బెంగళూరుకు వెళ్లి మణిపాల్ హాస్పిటల్ లో జాయిన్ అయ్యారు. బెంగుళూరులోని మణిపాల్ హాస్పిటల్ లో పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు వెంటనే ఆపరేషన్ చేయాలని లేదంటే బాబు ప్రాణాలకి ప్రమాదం అని తెలియజేశారు. దానికి 10 లక్షల ఖర్చు అవుతుందని చెప్పారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న హరిచరణ్ తల్లితండ్రులు అజారుద్దీన్ జీకే గ్రూపులో ఉన్న ఒక సభ్యురాలి ద్వారా అజారుద్దీన్ జీకే గ్రూపు అధినేత మహమ్మద్ అజారుద్దీన్ కు బాబు పరిస్థితిని తెలియజేశారు . బాబు పరిస్థితిని చూసిన తర్వాత అజారుద్దీన్ త్వరగా స్పందించి తమ వాట్సాప్ గ్రూపులో ఉన్న సభ్యుల కు తెలియ చేశారు. గ్రూప్లో ఉన్న సభ్యులందరూ త్వరగా స్పందించి తమకు తోచినంత ఆర్థిక సహాయం చేశారు. వివరాల్లో కెళితే దొమ్మర సంధ్యాల గ్రామానికి మహమ్మద్ అజారుద్దీన్ 2018 నుంచి ఆర్థికంగా వెనుకబడి ఉంటూ గవర్నమెంట్ ఉద్యోగాల కోసం



ప్రయత్నిస్తున్న నిరుద్యోగుల కోసం సాంకేతిక మాధ్యమాల్లో వాట్సాప్ టెలిగ్రామ్ గ్రూపులు క్రియేట్ చేశారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న నిరుద్యోగులకు ప్రతిరోజు కరెంట్ అఫైర్స్ ఉచిత మెటీరియల్స్ అందిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చే విధంగా సహాయం చేస్తున్నారు. గతంలో అజారుతి జీకే గ్రూపులో కష్టపడి చదివిన నిరుద్యోగులు చాలామంది ఉద్యోగాలు సాధించారు. ఈ మంచి పనికి సహకరించిన తమ ఫండ్స్ అడ్మిన్స్ తమ్ముళ్లందరికి తమ అడ్మిన్స్ అందరికీ గ్రూప్ సభ్యులందరికీ మహమ్మద్ అజారుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రూప్ సభ్యుల సహకారం ఉన్నంతవరకు ఇలాంటి మంచి పనులు జరుగుతూనే ఉంటాయని తెలిపారు. ఇంకా ఎవరైనా హరిచరణ్ బాబుకు సహాయం చెయ్యాలి అనుకున్న సభ్యులు త్వరగా స్పందించాలని తెలియజేశారు.

# 2 లక్షల ఎల్ఓసి అందజేసిన బాణావత్ శంకర్ నాయక్



వెల్దంద,మే,30( పల్లె వెలుగు) మండల పరిధిలోని కల్వాల వాగు తండా కు చెందిన ఆర్.కోంటి అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసు పత్రిలో చికిత్స పొందుతోంది. ఈ విషయం తెలు సుకున్న కాంగ్రెస్ నాయకులు బాణావత్ శంకర్ నాయక్,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మె ల్యే కసిరెడ్డి ప్రభుత్వం నుండి 2 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించి శంకర్ నాయక్ అందజేశా రు.ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడు తూ 2 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు బాధిత కుటుంబం రుణపడి ఉం టుందని అన్నారు. ఎల్ఓసి చెక్కును బాధిత రాలికి నిమ్స్ ఆస్ప త్రికి వెళ్లి శంకర్ నాయక్ అంద జేశారు.

# అకాల వర్షాలకు అన్నదాత ఆగమైతుంటే, ఆరుగాలం శ్రమించి పండించిన పంట నీళ్ల పాలైతే, పట్టించుకోవాల్సిన ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు.




ములుగు జిల్లా ప్రతినిధి వెంకటాపూర్ (రామప్ప ) మే 29 పల్లె వెలుగు ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో నల్లగుంట గ్రామ రైతుల దయనీయ పరిస్థితి మాత్రమే కాదు దాదాపు జిల్లా మొత్తం ఇదే దుస్థితి. సరైన సమయంలో లారీలు రాక కొనుగోలు కేంద్రా ల్లో సంచులు ఇవ్వక మ్యాచర్ పేరుతో సమయం వృధా చేస్తూ మిల్లులకు తరలించాలంటే 6 నుంచి 8 కిలోలు చొప్పున వడ్లను కటింగ్ చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంత్రి సీతక్క ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గంలో రైతుల పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని, రైతుల బతుకులు కాపాడాలని జిల్లా కలెక్టర్ గారిని కోరుతున్నాం. వరి ధాన్యం కొనుగోలులో విఫలమైనందుకు రైతన్నకు క్షమాపణ చెప్పి తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేసి రైతన్న బతుకుకు భరోసా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము...

# కిన్నెరసాని పాల్వంచ మండలంలో మూడు రోజులపాటు ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో ఎస్ టి నేతలకు మూడు రోజులపాటు నాయకత్వ శిక్షణ కార్యక్రమాలు

ములుగు జిల్లా ప్రతినిధి మే 29 పల్లె వెలుగు ముఖ్య అతిథిగా హాజరైన ఆదివాసి కాంగ్రెస్ అధ్యక్షులు విక్రాంత్ బురియా, తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కలక్షణ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ బలరాం నాయక్, %ఎక్రీఖ% లు సేవ్ ఆదివాసి..సేవ్ రాజ్యాంగం అంటూ నినదించిన నేతలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కిన్నెరసాని గెస్ట్ హౌస్ లో జై ఆదివాసి.. జై సంవిధాన్ సమావేశంముఖ్యఅతిథిగా హాజరైన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ



శాఖ మంత్రి సీతక్క, ఎస్టి ఎమ్మెల్యేలుఆదివాసి గిరిజన ప్రాంతాల్లో ఖరీదైన ఖనిజ సంపద కోసం అడవి బిడ్డలను కేంద్రం వేధించడాన్ని ఖండించిన సమావేశం ఆదివాసీల హక్కులను కాలరాసే విధంగా కేంద్రం వ్యవహరిస్తున్న తీరును ఎండగడుతూ తీర్మానం ఈశాన్య రాష్ట్రాలు, మధ్యభారతంలో ఉన్న సహజ వనరులను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు ఆదివాసీలను కేంద్రం టార్గెట్ చేస్తోందని మండిపడిన సమావేశం ఆదివాసీలకు గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక హక్కులను కాపాడాలని కేంద్రాన్ని కోరిన సమావేశం

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన బాటలో నడుచుకోవాలి...

## నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



నాగల్ గిద్ద మండలం మే/29/ పల్లె వెలుగు నాగల్ గిద్ద మండలం శిఖర్ ఖానా గ్రామంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి అంబేద్కర్ సంఘం నాయకులు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన బాటల్లోనే నడుచుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు గురువారం మండల పరిధిలోని శిఖరా?న గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేశారు అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కొరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రత్యేకంగా కృషి చేశారన్నారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్యం. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు. సహాయ కార్యదర్శి ఎస్ గణపతి నాయకులు గుండె రావు పటేల్ రహీం రాజు అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# యోగాతో శారీరిక మానసిక ఆరోగ్యం ఎంపీడీవో గోపికృష్ణ



జూపాడుబంగ్లా మే 29 పల్లె వెలుగు యోగతో శారీరక మానసిక ఆరోగ్యం పెంపొందించు కొనవచ్చని, ప్రతి ఒక్కరు యోగాను జీవనశైలిలో భాగం చేసుకోవాలని ఎంపీడీవో గోపిక ృష్? పిలుపునిచ్చారు. యోగేంద్ర 2025 కార్యక్రమంలో గురువారం ఉదయం ఎంపీడీవో వారి నేతృత్వంలో ఏపీ మోడల్ స్కూల్ నందు యోగ దినోత్సవ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గోపిక ృష్? మాట్లాడుతూ వచ్చేనెల జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రజల్లో యోగ నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. నా ఆరోగ్యం బాగుంటే బాగా పనిచేయగలుగుతానని తాను బాగా పనిచేస్తే ప్రభుత్వం అనుకున్నటువంటి అన్ని రకాల సాధనలు చేయగలుగుతామన్నారు. అందులో మీరు విజయవంతం కావాలంటే మీ ఆరోగ్యం బాగుండాలని మీ ఆరోగ్యం బాగుంటేనే యోగా అనేది చాలా ముఖ్యమైనదని ప్రతి ఒక్కరు యోగా చేయాలన్నారు. చిన్న వయసు నుండే యోగ సాధన చేస్తే ఏకాగ్రత జ్ఞాపకశక్తి పెరిగి విద్యార్థిని విద్యార్థులు తమ చదువుల్లో ముందంజ వేస్తారని వివరించారు. యోగ ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగస్వామ్యం కావాలన్నారు. అందరూ వారి వారి వసతులను బట్టి రోజుకు ఒక గంట పాటు యోగా వ్యాయామం చేయాలన్నారు. యోగ వలన కొన్ని శారీరక రుగ్మతలు దూరమవుతాయని వెన్నుపూస ఇతర శారీర కండరాలను నొప్పి దూరమయ్యే అవకాశం ఉందన్నారు. రైతులు కార్మికులు ఉపాధి హామీ శ్రామికులు సీనియర్ సిటిజన్స్ వికలాంగులు ఇలా సమాజంలోని ప్రతి ఒక్కరికి చేరువ చేసేందుకే యోగాను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# యోగాతో శారీరక మానసిక ఆరోగ్యం ఎంపీడీవో



శిరివెళ్ల :(పల్లె వెలుగు) ప్రతి వ్యక్తి జీవితంలో యోగా ఒక భాగం కావాలని సంపూర్ణ ఆరోగ్యం యోగా వల్ల సాధ్యం అవుతుందని ఎంపీడీవో సి శివమల్లేశ్వరప్ప పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ భవనంలో గత రెండు రోజులుగా జరుగుతున్న యోగా శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని పలు రకాల యోగా మెలకువలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ యోగా సాధన మనసుకు, శరీరానికి మధ్య ఐక్యతను ఏర్పరుస్తుందన్నారు. ఆరోగ్యవంతమైన జీవనాన్ని ఎలా గడపాలో నిర్దేశిస్తుందని యోగాభ్యాసం వల్ల మన వ్యక్తిగత జీవనాన్ని సమాజంతో అనుసంధానించుకోవచ్చని ఆయన తెలిపారు. ఇటీవల కాలంలో చేపట్టిన పలు వైద్య అధ్యయనాలు కూడా యోగ సాధన వల్ల మనసుకు, శరీరానికి కలిగే ప్రయోజనాలను ప్రత్యేకంగా ప్రస్తావించాయని ఎంపీడీవో సి. శివమల్లేశ్వరప్ప వివరించారు భరతప్రధాని నరేంద్ర మోడీ జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించారని మోడీ గారి పిలుపును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తిగా తీసుకొని యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగ మాస్టర్ ధనుంజయ పాల్గొన్నారు.



# మహానాడుకు బస్సు ప్రయాణం

## కనకవీడు టిడిపి నాయకులు



నందవరం పల్లె వెలుగు మే 29 ఎమ్మిగనూరు నియోజకవర్గం డాక్టర్ బి.వి జయనాగేశ్వర్రెడ్డి ఆధ్వర్యంలో. కనకవీడు గ్రామం. నుండి ఈరోజు అశేష జనవాహిని మధ్య కడప కు బస్సు ద్వారా27.28.29.తేదీలలో జరుగుతున్న మహానాడు బయలుదేరడం జరిగింది. నియోజకవర్గం అభివృద్ధి కొరకు అహరునిషలు కృషి చేస్తూ ఎమ్మిగనూరు నియోజకవర్గంలో తన రాజకీయ చరిష్మా ను ప్రదర్శిస్తు ఎమ్మిగనూరు ను ముందు తీసుకుని వెళుతున్న మా నాయకుడు. బీవీ జయనాగేశ్వర్రెడ్డి కి మా నమస్సుమాంజలిలు కనకవీడు గ్రామ నాయకుడు డబ్బా ఈరన్న కనకవీడు అభివృద్ధి కి కృషి చేస్తూ డాక్టర్ బివి జయనాగేశ్వర్రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ కనకవీడు అభివృద్ధి లో నడిపిస్తున్నడు ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు డబ్బా ఈరన్న ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కడపకు బస్సు ప్రయాణిస్తున్న గా గ్రామ టిడిపి కార్యకర్తలు మెాజెస్, లింగన్న , మసిలెప్, బజారి, ఈడిగ గౌడు, డీలర్ దుబ్బన్న , డీలర్ నరసింహులు, ఎల్లేశ్, అశోక్, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# జైహింద్ ర్యాలీ, సభకు, తరలిన మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..



మల్కాజిగిరి పల్లె వెలుగు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించబోయే జైహింద్ ర్యాలీ, సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ మీర్జాలగూడ చిన్నయ మార్గ్ లో స్వాతంత్ర సమరయోధుడు పెంటయ్య యాదవ్, రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి, గౌతమ్ నగర్ చౌరస్తా, మల్కాజ్గిరి చౌరస్తా నుండి బి బ్లాకు అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు వివిఎస్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుండి కేజీఆర్ కన్వెన్షన్ జరగబోయే జైహింద్ ర్యాలీ గోపాల్ రెడ్డి కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన భారీ సభను ర్యాలీ గా వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో బికె .శ్రీను, వాయిలాల ప్రవీణ్, మోహన్ రాజు, జంగాల శ్రీరామ్ యాదవ్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, ఇస్తారి, ఫరీద్, శ్రీకాంత్ తో పాటు నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పేద వృద్ధుడు కి సహాయం.



బేతంచెర్ల మే 29( పల్లె వెలుగు ) బేతంచెర్ల పట్టణంలో భిక్షాటన చేస్తూ జీవనం చేస్తున్న వృద్ధుడికి ఈ మధ్య కాలంలో కురిసిన వర్షానికి కాలుజారి క్రిందపడి లేవ లేని స్థితిలో ఉండి పోయాడు.ఇది గమనించిన ఎన్బిఆర్ ల్యాబ్ సుధాకర్ లైఫ్ యువనేత్ర సభ్యులకు సమాచారం అందించారు.లైఫ్ యువ నేత్ర సభ్యులు విజయ్, షేక్షావలి,అక్బర్, సుధాకర్, పవన్, రంగారెడ్డి వృద్ధుడు ని చేరదీసి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించి మరుసటి రోజు వృద్ధుడి బంధువులకు లైఫ్ అంబులెన్స్ ద్వారా సంధ్యాల ప్రభుత్వ ఆస్పత్రికి చేర్పించి వృద్ధుడి బంధువులకు అప్ప జెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో లైఫ్ యువ నేత్ర సభ్యులు చంద్ర,రామకృష్ణ?,తిరుమలేష్ పాల్గొన్నారు.వృద్ధుడి పేరు మురారి వయస్సు సుమారుగా 70 సంవత్సరములు ఉంటాయని ఆయన బంధువులు తెలిపారని లైఫ్ యువ నేత్ర సభ్యులు తెలియ జేశారు.

# శభాష్ రాంప్రసాద్ రెడ్డి అంటూ భుజం తట్టి సీఎం



కడపటీమ్ బ్యూరో మే 29 పల్లె వెలుగు ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని శభాష్ అంటూ భుజం తట్టిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు గురువారం రోజు కడప గడపలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పసుపు పండగ మహానాడు కార్యక్రమంలో. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిలి స్టేజి పైన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని మహానాడు కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా శభాష్ అంటూ భుజం తట్టి ఆప్యాయంగా పలకరించారు.

# మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు

మహానంది మే 29 (పల్లె వెలుగు) మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామానికి చెందిన తెలుగు తమ్ముళ్లు కడపలో జరిగే మహానాడు కార్యక్రమానికి తరలి వెళ్లారు.టీడీపీ మాజీ మండలాధ్యక్షుడు ఉల్లి మధు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.తిమ్మాపురం గ్రామంతో పాటు మండలంలోని గ్రామ గ్రామాన నుంచి తెలుగు తమ్ముళ్లు భారీగా మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రేషన్ డీలర్లూ.. నమ్మకాన్ని నిలబెట్టండి

**- కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సరుకులు పంపిణీ చేయండి**

**- పండగ వాతావరణంలో జూన్ 1న రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ ప్రారంభం**

**- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్**

విజయవాడ చీఫ్ బ్యూరో మే 29 పల్లె వెలుగు రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీని పునఃప్రారంభించి కార్డుదారులకు నిత్యావసరాలు పంపిణీ చేయాలన్న ప్రభుత్వ నిర?యం మేరకు జూన్ 1 నుంచి డీలర్లు రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాలు పంపిణీ చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని.. రేషన్ డీలర్లు ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టి, కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సరుకులు పంపిణీ చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. జూన్ 1 నుంచి రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ జరగనున్న నేపథ్యంలో క్షేత్రస్థాయి సన్నద్ధతను పరిశీలించేందుకు మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం విజయవాడ మధురానగర్‌లోని 218 రేషన్ దుకాణం పరిధిలో నిర్వహించిన ట్రయల్ రన్‌ను పరిశీలించారు. అనంతరం విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో పౌర సరఫరాల శాఖ ఏర్పాటుచేసిన చౌక ధరల దుకాణాల ఈ-పాస్, వెయింగ్ మెషీన్ సేవా శిబిరాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్.. పౌర సరఫరాల కమిషనర్ సౌరభ్ గౌర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందరరేగా విజయవాడ డివిజన్ రేషన్ డీలర్లతో ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు ప్రభుత్వం రేషన్ దుకాణల ద్వారా సరుకుల పంపిణీ చేపట్టనుందని, దివ్యాంగులు, 65 ఏళ్ల పైబడిన వృద్ధులకు ఇంటివద్దే రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గతంలో కార్డుదారుల కుటుంబాలకు కుటుంబ పెద్దలా ఉన్న రేషన్ డీలర్లు అదేవిధంగా ఇప్పుడు కూడా మనసు పెట్టి పనిచేసి కార్డుదారులకు గౌరవంగా సేవలందించాలన్నారు. ప్రతినెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లో సైతం సరుకులు పంపిణీ చేయాలని, అయిదో తేదీలోపే దివ్యాంగులు, 65 ఏళ్ల పైబడి వృద్ధులకు ఇంటివద్దే రేషన్ సరుకులు పంపిణీ చేసేందుకు చొరవచూపాలన్నారు. వాట్సాప్ గ్రూపు ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించడం వల్ల, కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడవచ్చన్నారు. ఒకవేళ ఎప్పుడైనా సాంకేతిక సమస్యలు ఎదురైనాసరే కార్డుదారులకు ఇబ్బందిలేకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరుకుల



పంపిణీ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు, ఉపముఖ్యమంత్రివర్యుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా రేషన్ డీలర్లు పనిచేయాలన్నారు. రేషన్ దుకాణాల పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడటం, సరైన కొలతలతో సరుకులు పంపిణీ చేయడం, ధరలు, స్టాక్ బోర్డులను సరైన విధంగా ఏర్పాటుచేయాలన్నారు. ఈ-పోస్, వెయింగ్ మెషీన్ల రిపేర్లకు సంబంధించి సర్వీసు క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుంటూ రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీకి సర్వసన్నద్ధంగా ఉండాలని మంత్రివర్యులు సూచించారు. సమావేశంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీఎస్‌వో ఎ.పాపారావు, ఏఎస్‌వోలు, పౌర సరఫరాల డీటీలు, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఆనంద స్వర్ణాంధ్రకు యోగాంధ్ర







**- జూన్ 21 వరకు ఊరూవాడా పండగలా యోగా కార్యక్రమాలు**

**- 26 జిల్లాల్లోనూ 26 ఇతివృత్తాలతో థీమ్ యోగా నిర్వహణ**

**- అన్ని వర్గాల ప్రజలకూ యోగాను చేరువచేసేందుకు కృషిచేస్తున్నాం**

**- కనీసం రెండు కోట్లమందికి యోగాసనాలు నేర్పడం లక్ష్యంగా కార్యక్రమాలు**

**- రాష్ట్ర వ్యాప్తంగా 1,25,000 మంది యోగా ట్రైనర్ల నమోదు**

**- విజయవాడ బీఆర్‌టీఎస్ యోగాంధ్ర స్ట్రీట్‌లో విజయవంతంగా పోలీస్ యోగాంధ్ర**

**- ఇదే స్ఫూర్తితో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమష్టిగా ముందడుగేద్దాం**

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్**

ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో మే 29 పల్లె వెలుగు ఆరోగ్య ఆనంద స్వరా?ంధ్ర సాకారానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా మే 21న ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన యోగాంధ్ర కార్యక్రమం ముందుకెళ్తోందని, ఇదే స్ఫూర్తితో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమష్టిగా అడుగులేద్దామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పిలుపునిచ్చారు. ఆయుష్‌శాఖ, ఎన్‌టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, జిల్లా పోలీస్ కమిషనరేట్, విజయవాడ నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం విజయవాడ బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో నిర్వహించిన పోలీసు థీమ్ యోగా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పాల్గొని సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో కలిసి యోగాసనాలు అభ్యసించారు. అనంతరం సీఎస్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సంతోషకరమైన సమాజ నిర్మాణం లక్ష్యంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 వరకు రాష్ట్రంలోని ప్రతి గ్రామం, పట్టణంలో యోగాంధ్ర కార్యక్రమాలు జరుగుతాయని, అప్పటికి కనీసం రెండుకోట్ల మందికి యోగాను నేర్పించేలా ప్రణాళిక ప్రకారం కృషిచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,25,000 మంది యోగా ట్రైనర్లు నమోదు చేసుకున్నారని, వీరి సహాయంతో ప్రజలకు యోగాపై అవగాహన కల్పించడంతో పాటు యోగాసనాలు నేర్చుకునేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. 26 జిల్లాల్లో 26 థీమ్‌లతో యోగాంధ్ర ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. రైతులు, కార్మికులు, ఉపాధి హామీ శ్రామికులు, సీనియర్ సిటిజన్స్, విభిన్న ప్రతిభావంతులు.. ఇలా సమాజంలోని ప్రతివర్గానికి యోగాను చేరువచేసేందుకే ఈ థీమ్ యోగాను నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా విశిష్టతను వివరించి, అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకు ప్రతిజిల్లాలో నాలుగైదు చొప్పున పర్యాటక ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. థీమ్ యోగాంధ్రలో భాగంగా గురువారం విజయవాడ బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో నిర్వహించిన పోలీస్ థీమ్ యోగా కార్యక్రమం విజయవంతమైందని.. ఇదే స్ఫూర్తితో యోగాంధ్ర విజయవంతానికి కృషిచేద్దామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్రకు విశేష స్పందన: ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష?బాబు ఈ నెల 21న రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన యోగాంధ్రకు విశేష స్పందన లభిస్తోందని.. అన్ని వర్గాల ప్రజలు కార్యక్రమంలో భాగస్వాములవుతూ యోగా ఔన్నత్యానికి వన్నె తెస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి.కృష?బాబు అన్నారు. దాదాపు అన్ని జిల్లాల్లోనూ యోగాభిలాషులు నమోదు చేసుకుంటున్నారని, కొన్ని జిల్లాల్లో లక్ష్యానికి మించి ఔత్సాహికులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు వివరించారుభూ పరిపాలన చీఫ్ కమిషనర్, ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి. జయలక్ష్మి భారతీయ సంస్కృతి అందించిన విలువైన యోగా సంపదపై ప్రతిఒక్కరూ అవగాహన కల్పించుకొని, రోజువారీ జీవితంలో యోగాతో అనుసంధానమై సుసంపన్న జీవితాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు.ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ యోగాంధ్రలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజూ యోగాసనాల కార్యక్రమాలు జరుగుతున్నాయని, బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లోనూ థీమ్ యోగాను నిర్వహిస్తున్నామని, ఇప్పటికే పాత్రికేయులు, యోగా శిక్షణ సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, వాహన చోదకులు తదితరులతో థీమ్ యోగా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో యోగాలో భాగంగా గాంధీ హిల్‌పై యోగాసనాల అభ్యసన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మిగిలిన పర్యాటక ప్రాంతాల్లోనూ నిర్వహిస్తామని.. ఒక ప్రణాళిక ప్రకారం జిల్లాలో దాదాపు 15 లక్షల మందికి యోగాను చేరువచేసేందుకు కృషిచేస్తున్నామన్నారు. ఎన్‌టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్నీ సొంతం చేసే యోగా ఉపయోగాలపై ప్రజలకు అవగాహన కల్పించి, ఆచరించేలా ప్రోత్సహించే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్రలో పోలీసు శాఖ భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. గురువారం బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో దాదాపు అయిదువేల మంది పోలీసు అధికారులు, సిబ్బంది, యోగా ఔత్సాహికులతో నిర్వహించిన పోలీసు యోగాంధ్ర విజయవంతానికి కృషిచేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కమిషనర్ జి.వీరపాండ్యన్, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.రాజకుమారి, ఈగల్ ఐజీ ఆకే రవికృష?, ఏపీఎస్‌పీ ఐజీ రత్నకుమారి, డీసీపీ కేజీవీ సరిత, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, ఆయుష్ అధికారి డా. రామత్లేహి, మెడికల్ ఆఫీసర్ డా. వై.రత్న ప్రియదర్శిని, అమరావతి యోగా, పతంజలి యోగా, ఈషా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఓం శాంతి బ్రహ్మకుమారీలు, పెద్దఎత్తున యోగా ఔత్సాహికులు పాల్గొన్నారు.



# ఏపీలో రేపు పలు జిల్లాల్లో వర్షాలు

**ఏపీలో శుక్రవారం నాడు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు**

**కొనసాగుతున్న అల్పపీడన ద్రోణి**

**తీరం దాటిన వాయుగుండం**

**దేశంలో మరిన్ని ప్రాంతాలకు విస్తరించిన నైరుతి రుతుపవనాలు**

రేపు (మే 30) ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి,



కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృషా?, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, వైఎస్ఆర్ కడప, తిరుపతి జిల్లాల్లో వర్షాలు పడొచ్చని పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. కాగా, ఆగ్నేయ రాజస్థాన్ నుంచి ఉత్తర మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, పశ్చిమ బెంగాల్ మీదుగా వాయవ్య బంగాళాఖాతంలోని వాయుగుండం కేంద్రం వరకు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఒక అల్పపీడన ద్రోణి కొనసాగుతోందని ఐఎండీ వెల్లడించింది. అటు, బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారింది. ఇది నేటి మధ్యాహ్నం పశ్చిమ బెంగాల్‌లోని సాగర్ దీవి, బంగ్లాదేశ్‌లోని ఖేపుపరా మధ్య తీరం దాటింది. మరోవైపు, నైరుతి రుతుపవనాలు దేశంలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించాయి. బంగాళాఖాతంలోని వాయుగుండం పరిస్థితులు కూడా రుతుపవనాల కదలికలకు తోడ్పడుతున్నాయి.

## యోగాను క్రమం తప్పకుండా సాధన చేస్తే ఆరోగ్యానికి బంగారు బాట

**జిఎన్ఎస్ రెడ్డి ఎంపీడీవో**



కల్లూరు పల్లె వెలుగు ... యోగాను క్రమం తప్పకుండా సాధన చేస్తే ఆరోగ్యానికి బంగారు బాట అని కల్లూరు ఎంపీడీవో అన్నారు. కలెక్టర్, జెసి,ఆదేశముల మేరకు యోగాంధ్ర 2025 లో భాగంగా మెగా మాస్ యోగ శిక్షణ కార్యక్రమము 29.05.2025 న ఉదయము 8.00 గం. ల నుండి 9.00 గం.ల వరకు కల్లూరు మండల అభివృద్ధి అధికారి మరియు మండల యోగ కమిటీ చైర్మన్ జిఎన్ఎస్ రెడ్డి ఆధ్వర్యంలో రవీంద్ర విద్యాసంస్థల యొక్క ప్రాంగణంలో 150 మంది సచివాలయ ఉద్యోగులతో నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి నాసర రెడ్డి , సీ.ఈ.వో. సెట్కూరు మరియు మండల ప్రత్యేక అధికారి వేణుగోపాల్ ,డిపిఓ భాస్కర ,డి ఎల్ డి ఓ కర్నూలు రమణారెడ్డి , డిప్యూటీ ఎంపీడీవో నగేష్ , మండల పరిషత్ పరిపాలన అధికారి నాగరాజు , మండల మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ,మండల విద్యాధికారి శ్రీనివాసులు ,ఇతర మండల స్థాయి అధికారులు కల్లూరు ఆయుష్ డాక్టర్ రజాక్ ,మండల యోగ శిక్షకులు మరియు పంచాయతీ కార్యదర్శులు మరియుసచివాలయ సిబ్బంది శిక్షణకు సహకరించిన రవీంద్ర విద్యాసంస్థల వారికి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహానాడు భారీ బహిరంగ సభకు బయలుదేరి వెళ్లిన టిడిపి నాయకులు, కార్యకర్తలు



పాములపాడు మే 29 పల్లె వెలుగు ):-పాములపాడు మండలం లోని, వేంపెంట గ్రామము నుండి కడపలో జరుగుతున్న మహానాడు భారీ బహిరంగ సభ కార్యక్రమానికి నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర.శివానందరెడ్డి, నందికొట్కూరు నియోజవర్గం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ల ఉత్తర్వుల మేరకు టిడిపి మండల నాయకులు ఖమ్మం మోహన్ గౌడ్, లెనిన్ బాబు, మల్లేష్ నాయుడు, ఈశ్వర్, సోమ నాయక్, అబ్రహం, నరసింహుడు, ఇశ్రాయేలు, కృష?, ఖాజా,వెంకటేశ్వర్లు, జనార్ధన్ నాయక్, చిరంజీవి నాయక్, రాము రాజు, నాగరాజు, మద్దయ్య, గోపాలయ్య, సాకలి వెంకటసుబ్బయ్య, చంద్ర గౌడ్, తదితరు నాయకులు బయలుదేరి వెళ్లడం జరిగింది.

## ముసుగులో ఉన్న వ్యక్తి ఎవరు? ఇంతకీ ఏం చేసుతున్నాడు?



గుంతకల్ మే29 పల్లె వెలుగు ప్రతినిధి అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఓ ప్రైవేట్ కార్యక్రమంలో హాజరయ్యేం దుకు మే నెల 28వ తేదీన గుంతకల్ వచ్చారు. కార్యక్రమం అయిపోయిన తర్వాత తిరిగి వెళుతూ గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రొటీన్గా వెళ్తే ఏముంటుంది అనుకున్నారో ఏమో? జిల్లా కలెక్టర్ మారువేషంలో వెళ్లారు. ముఖానికి మాస్క్.. మెడలో కండువా కప్పుకుని గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో కలియతిరిగారు. రోగులను అడిగి ఆసుపత్రిలో సౌకర్యాలు, సమస్యలను తెలుసుకున్నారు.సామాన్యుడిలా ముఖానికి మాస్క్, మెడలో కండువా కప్పుకుని, రబ్బర్ చెప్పులు ఆసుపత్రి బయటే విడిచి లోపలికి వచ్చారు. ఆసుపత్రులో సిబ్బందితో మాట్లాడుతున్నా.. ఎవరు గుర్తుపట్టలేదు. మరుసటి రోజు ఆసుపత్రి సిబ్బంది రొటీన్గా సీసీ ఫుటేజ్ పరిశీలిస్తుంటే, రాత్రి 10 గంటల తర్వాత జిల్లా కలెక్టర్ వచ్చి వెళ్ళిన సంగతి తెలుసుకుని ఖంగుతిన్నారు. సీసీ ఫుటేజ్ చూసే వరకు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి తనిఖీ చేసిన విషయం ఆసుపత్రి సిబ్బందికి తెలియదు. దీంతో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది మరుసటి రోజు ఉరుకులు, పరుగులు పెట్టారు. ఇంతకీ కలెక్టర్ గుంతకల్లు ప్రభుత్వాసుపత్రిలో ఏం పరిశీలించారు ? రోగులు ఏ సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు? అన్న దానిపై గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆరా తీస్తున్నారు. కలెక్టర్ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నారు.

## మహానందీశ్వర స్వామివారి హుండీ ఆదాయం రూ.62.17 లక్షలు



మహానంది మే 29 (పల్లె వెలుగు :- మహానంది పుణ్యక్షేత్రంలోహుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించగా మహానందీశ్వర స్వామివారికి రూ.62, 17,845 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఆయన మాట్లాడుతూ మహానంది దేవస్థానంలోని అభిషేక మండపం నందు ఉభయ దేవాలయాల హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు.ఉభయ దేవాలయాల హుండీల ద్వారా రూ. 61,59,832, అన్న ప్రసాదం రూ.26,683, గో సంరక్షణ రూ.31330 మొత్తం రూ.62,17,845 ఆదాయం వచ్చిందన్నారు.61 రోజులకు గాను భక్తులు సమర్పించిన కానుకల ద్వారా ఈ ఆదాయం వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి,నీలకంఠేశ్వర రాజు , వెలుగోడు గ్రూప్ దేవాలయాల ఈవో జనార్ధన్, అర్చకులు,సిబ్బంది, ఏజెన్సీ వర్కర్లు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన శ్రీ బాలాజీ సేవా ట్రస్టు, తిరుమల బాలాజీ సేవా సమితి, భ్రమరాంబిక సేవా సమితి, శ్రీరామ సేవ ట్రస్ట్ సేవకులు, భక్తులు పాల్గొన్నారు.



# ఛలో సిద్దేశ్వరంకార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయండి

## -రాయలసీమ సాధన సమితి

**పాములపాడు మే 29 (పల్లె వెలుగు :-** పాములపాడులోని, సేవా భారతి(వై ఆర్ డి ఎస్) కార్యాలయం దగ్గర ఈనెల-31న జరిగే చలో సిద్దేశ్వరం కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజా బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ సామాజిక రాయలసీమ రాష్ట్ర సాధన సమితి అధ్యక్షుడు %డ% సామాజికవేత్త డాక్టర్ డి.నాగన్న ఆధ్వర్యంలో జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు నల్లబు.అబ్రహం, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గట్టు.శంకర్ గౌడ్, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, వాల్మీకి సంఘం తాలూకా అధ్యక్షుడు బి.స్వాములు, బీసీ సంఘం నాయకులు జి.సాయి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు-ఎస్.షేక్షావలి, మండల ఉపాధ్యక్షుడు-తిరుపతయ్య, వైయస్సార్సీపి రైతు విభాగం అధ్యక్షుడు వి.అంబయ్య, రజక సంఘం మండల అధ్యక్షుడు వి. రామక ృష్ణ?డు, సోషల్ మీడియా ప్రతినిధి దబ్బ.శ్రీకాంత్, ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ మణిరాజు, జేబి.పుల్లయ్య తదితరులతో కలిసి పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక రాయలసీమ రాష్ట్ర సాధన సమితి అధ్యక్షుడు %డ% సామాజికవేత్త డాక్టర్ డి.నాగన్న మాట్లాడుతూ శ్రీశైలం రిజర్వాయర్ వద్ద పెద్ద గోతి పడినా,అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయినా,అలగనూరు రిజర్వాయర్ తెగిపోయినా, గోరుకల్లు రిజర్వాయర్ కట్టలు కుంగిపోయినా, తుంగభద్ర ప్రాజెక్టుల గేట్లకు భద్రత లేకున్నా వాటి పటిష్ట భద్రతకై నేటి వరకు పాలకులలో ఏ మాత్రం చలనం లేదని తీవ్రంగా విమర్శించారు. ఈనెల 31న సిద్దేశ్వరం అలుగు ప్రజా శంఖుస్థాపన 9 వ వార్షికోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాయలసీమలోని అనేక ప్రాజెక్టుల ప్రధాన కాలువల, ఉపకాలువల, పంట కాలువల, డిస్ట్రిబ్యూటరీల రూపురేఖలే లేకుండా చిద్రమైపోయినాయని, ప్రపంచ వారసత్వం సాగునీటి ప్రాజెక్టుగా గుర్తింపు పొందిన కేసీ కెనాల్ ఆయకట్టుకు నీరు ఎంతవరకు ఇస్తారో భరోసా ఇచ్చే పరిస్థితులు లేకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిది దశాబ్దాల కిందట నిర్మాణం అయిన తుంగభద్ర ఎగువ కాలువ, తుంగభద్ర దిగువ కాలువల కింద హక్కుగా ఉన్న 4,36,000 ఎకరాల ఆయకట్టు భూమిలో కేవలం 1,30,000 ఎకరాల ఆయకట్టుకు మాత్రమే నేడికీ నీరు లభిస్తుండడం రాయలసీమ పట్ల పాలకుల వివక్షతకు నిదర్శనం కాదా అని ప్రశ్నించారు. నాలుగు దశాబ్దాల కింద నిర్మాణం మొదలైన తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా, వెలుగొండ ప్రాజెక్టుల పాలకుల నిర్లక్ష్యం వలన ఇంకా మూడు దశాబ్దాలైనా పూర్తి అయ్యే పరిస్థితులు లేకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమలోని అనేక చెరువుల తూములు, అలుగుల కట్టల అధోగతి పాలైనా వాటి మరమ్మత్తులకు నిధుల మంజూరుకు ప్రభుత్వం ముందుకు రావడం లేదని విమర్శించారు. గుండ్రేవుల రిజర్వాయర్, ఆర్డీఎస్ కుడి కాలువ, వేదవతి ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన చేసిన పాలకులు నిర్మాణాలను ఎందుకు కొనసాగించడం లేదని ఆయన ప్రశ్నించారు. హామీలు ఇచ్చిన సిద్దేశ్వరం అలుగు, సీడ్ హబ్, హార్టికల్చర్ హబ్ తదితర అంశాలపై పాలకులు కేవలం ప్రకటనలకే పరిమితమైనారే తప్ప ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ఎలాంటి కార్యాచరణ చేపట్టకపోవడాన్ని ఆయన తప్పుపట్టారు. రాష్ట్ర విభజన చట్టంలో వెనకబడిన జిల్లాలకు ఉన్న ప్రత్యేక ప్యాకేజీ, కడప ఉక్కు, జాతీయస్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయం, అనంతపూర్ లో ఏఐఐఎంఎస్, గుంతకల్లు రైల్వే తదితర అంశాల పట్ల అత్యంత నిర్లక్ష్యంగా పాలకులు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టిసీమ ద్వారా ఆదా అయిన కృష్ణా జలాలు రాయలసీమకు ఇవ్వకపోగా రాయలసీమ హక్కుగా ఉన్న కృష్ణా జలాలు శ్రీశైలం ప్రాజెక్టు దాటి సముద్రంపాలవుతున్నా 90 లక్షల ఎకరాల ఆయకట్టుకు సరిపడే కృష్ణా జలాలను సముద్రంలో పారబోస్తూ%శా% రాయలసీమలో హక్కులు ఉన్న ప్రాజెక్టుల క్రింద ఉన్న ఆయకట్టు భూములకు చివరి తడికి నీరు అందించక ఎండిపోయే పరిస్థితులతో తల్లడిల్లిపోతున్న రైతులు, రాయలసీమ పంట పొలాలు బీడు భూములుగా మారడంతో, రైతులు, పొట్ట కూటి కోసం వలస బాట పట్టిన రైతు కూలీల దీనస్థితి పాలకులకు కనిపించడం లేదా అని సూటిగా ప్రశ్నించారు. రాయలసీమలో 1500 కోట్ల రూపాయల నిధులు ఖర్చు పెడితే వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి 10 లక్షల ఎకరాలలో సంవత్సరానికి 10,000 కోట్ల రూపాయల వ్యవసాయ ఉత్పాదన చేసే అవకాశం ఉన్నప్పటికీ రాయలసీమకు నిధులు విడుదల చేయకుండా ప్రతిపాదనలతో కాలం గడుపుతూ రాయలసీమకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని నిప్పులు చ.రాయలసీమలో కార్యాలయాల ఏర్పాటు అటుంచి, ఉన్న కార్యాలయాలను కూడా ఎత్తుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కీలకమైన కృష్ణా?నది యాజమాన్య బోర్డు కూడా అమరావతిలో ఏర్పాటు చేసుకుంటూ లక్ష కోట్ల రూపాయల నిధులను అమరావతిలో ఖర్చు పెడుతూ, దాన్ని ఆర్థిక, వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చేస్తూ అభివృద్ధి, ఉద్యోగం, ఉపాధి అవకాశాలన్నీ ఆ ప్రాంతం వారికి కల్గ చేస్తూ%శా% రాయలసీమ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కూడా లేకుండా చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. రాయలసీమను మభ్యపరిచే దిశగా "గోదావరి - భానకచర్ల" ను చేపట్టడమే కాకుండా, పదకొండేళ్ళ నుంచి ప్రత్యేక ప్యాకేజీ నిధులను అడగకుండా మౌనంగా వున్న పాలకులు ఆ నిధులను "గోదావరి - భానకచర్ల" అనుసంధానానికి మళ్లించే దిశగా పాలకులు అడుగులు వేస్తున్నారని అన్నారు. ఇంకా ఎన్నేళ్లు మౌనంగా ఉండామని వెనకబడిన ప్రాంతాల నిర్లక్ష్యం పట్ల పాలకుల వైఖరిని ప్రశ్నించేలాగా ప్రజలందరూ చైతన్యవంతులవ్వాలని అన్నారు. రాయలసీమ ప్రగతి చేపట్టేలాగా, పాలకులపై ఒత్తిడి తెచ్చాంగ్రతి గడప నుంచి సిద్దేశ్వరానికి కదులుదాం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి సాధన ఉద్యమంలో భాగస్వామ్యులవుదాం అని మే-31 న సంగమేశ్వరంలో జరిగే ప్రజా బహిరంగసభ విజయవంతానికై ప్రజలు వేలాదిగా తరలిరావాలని సామాజిక రాయలసీమ రాష్ట్ర సాధన సమితి అధ్యక్షుడు %డ% సామాజికవేత్త- డాక్టర్ డి.నాగన్న ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బక్కన్న, యేసు, సామేలు, చౌడయ్య, మారెన్న, తదితరులు పాల్గొనడం జరిగింది.




# బిజెపి మండల కన్వీనర్ గా మంజునాథ్



**అమరాపురం పల్లె వెలుగు** మండల కేంద్రంలోని స్థానిక సరస్వతి విద్యానికేతన్ ఆవరణం నందు బిజెపి జిల్లా ఇంచార్జ్ రమణమూర్తి మరియు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అమర్ నేత ృత్వంలో మండల బిజెపి అధ్యక్షుడిగా అమరాపురం గ్రామానికి చెందిన సీనియర్ బిజెపి నాయకుడు మంజునాథ్ నియమిస్తున్నట్లు అధికారికంగా నాయకులు తెలిపారు. వారు మాట్లాడుతూ మండలంలో బిజెపి పార్టీ అభివృద్ధి కోసం తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని మంజునాథ్ తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు దేవరాజు, తిప్పే స్వామి, నారాయణప్ప, మహేష్, రిటైర్డ్ ఆర్మీ నాగభూషణ్, ఆటో సిద్దప్ప, దొడ్డిరప్ప, రాజశేఖర్, సాఫ్ట్వేర్ లింగరాజు, మదన కుంట హనుమంత రాజు, శంకరప్ప, చిత్తన్న పాల్గొన్నారు.

## మహానాడుకు తరలి వెళ్లిన ప్రజలు క్షేమంగా తిరిగి రావాలని మండల టిడిపి నాయకులు దేశాయి రాజ్



**నందవరం పల్లె వెలుగు మే 29** ఎమ్మిగనూరు నియోజకవర్గం నుంచి కడప మహానాడు బహిరంగ సభకు తరలి వెళ్లిన నాయకులు కార్యకర్తలు తిరుగు ప్రయాణంలో భోజనం చేసి ప్రయాణం సజావుగా మన ఊర్లకు చేరుకోవాలని ఫోన్ ద్వారా విజ్ఞప్తి చేసినా మండల నాయకులు దేశాయ్ గురు రాజ్ వివిధ గ్రామాలకు క్షేమంగా రావాలని వారు కోరారు

## డిజిటల్ అసిస్టెంట్ ఆల్ ఇండియన్ సివిల్ సర్వీసెస్ చెస్ పోటీలకు ఎంపిక

**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ మే 29:** మండల పరిధిలోని తమ్మడేపల్లి గ్రామ సచివాలయం నందు డిజిటల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఓబుల్ రెడ్డి ఆల్ ఇండియన్ సివిల్ సర్వీసెస్ చెస్ పోటీలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎంపికైనట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో విజయం సాధించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని అలానే ముందు ముందు ఉన్నత చెస్ పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షిస్తున్నట్లు మండల ప్రజా పరిషత్ అధికారి రామారావు తెలిపారు. తమ్మడే పల్లి గ్రామ సచివాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## కర్నూలు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కీలక సమావేశం నిర్వహించారు..



**కర్నూలు పల్లె వెలుగు** .......వెన్నుపోటు దినోత్సవానికి వ్యూహాత్మక దిశా నిర్దేశం మరియు పార్టీ బలోపేతానికి కార్యాచరణ పలు సమస్యలపై చర్చించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జూన్ 4వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న "వెన్నుపోటు దినోత్సవం" కు సంబంధించి పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం కోసం, కర్నూలు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లాస్థాయి ముఖ్య సమావేశం నిర్వహించారు... ఈ సమావేశంలో కర్నూలు పార్లమెంట్ పరిశీలకులు గంగుల ప్రభాకర్ రెడ్డి , ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు మరియు ఎస్ వి మోహన్ రెడ్డి అనంతరం వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూఎన్నికల ముందు కూటమినేతలు సూపర్ సిక్స్ పథకాలు చెప్పారు కానీ అమలు చేయలేదు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకపోతే చొక్కా పట్టుకోమన్న నాయకులు ఇప్పుడు ఎక్కడ ఉన్నారు.ఏడాది పాలనలో ప్రజలకు ఏ మేలు చేయలేదు, రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. తల్లికి వందనం లేదు, అన్నదాత సుఖీభవ అసలే లేదు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను బాబు మోసం చేశారు.సూపర్ సిక్స్ పథకాల అమలు కోసం ప్రజలకు జరిగిన మోసంపై జూన్ 4వ తేదీన వెన్నుపోటు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాం.వెన్నుపోటు దినోత్సవం సందర్భంగా ఏడాది పాలనపై ఎండగడతాం అని అన్నారు..ఈ సమావేశంలో కర్నూల్ మేయర్ బివై రామయ్య , ఎమ్మెల్సీ మధుసూదన్ , ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి , మాజీ కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి , ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జి బుట్టా రేణుక మరియు కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ సతీష్ పాల్గొన్నారు...

# రైతులు శాస్త్రీయ సలహాలు పాటించి లాభసాటి వ్యవసాయం చేయాలి

**అల్లూరు, శాతన కోట, మల్యాల గ్రామాల్లో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం. వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన. డాక్టర్ శ్రీనివాస్, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్త.**



**నందికొట్కూరు మే 29( పల్లె వెలుగు** గ్రామాల్లో రైతులు శాస్త్రీయ సలహాలు గురించి పెట్టుబడి ఖర్చు తగ్గించుకొని లాభసాటి వ్యవసాయంగా మార్చుకోవాలని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్, కేవీకే శాస్త్రవేత్త బాలరాజు, రవి గౌడ్ రైతులకు సూచించారు. గురువారం నందికొట్కూరు మండల పరిధిలోని అల్లూరు, శాతనకోట, మల్యా ల గ్రామల లో మండల వ్యవసాయ అధికారి షేక్షావలి అధ్యక్షతన భారత వ్యవసాయ శాఖ మరియు భారత వ్యవసాయ పరిశోధన మండలి సంయుక్తంగా కృషి విజ్ఞాన కేంద్రం యాగంటి పల్లె ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖరీఫ్ ముందు చేపట్టవలసిన సస్యగా కార్యక్రమాలపై రైతులకు వివరిస్తూ భూసారా ఆధారిత ఎరువుల యాజమాన్యం మరియు ప్రస్తుతం పంటల్లో వేయవలసిన ఎరువుల మోతాదులపై మరియు మొక్కజొన్న, కంది, వరి, సోయాబీన్ పంటలలో సస్య రక్షణ చర్యలను విత్తన శుద్ధి తెగుళ్ల పురుగుల మందుల యాజమాన్య పద్ధతులపై శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీనివాస్, బాలరాజు, రవి గౌడ్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ సి హేమలత, ఉద్యాన అధికారి తేజస్విని, రైతు సేవ కేంద్రాల సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందేలా అధికారులు సేవలందించాలి.

## తెలంగాణ శ్రీనివాస్ నాయక్




**కేసముద్రం, మే 29( పల్లె వెలుగు** ప్రజల మన్ననలు పొందేలా అధికారులు సేవలందించాలని నర్సంపేట కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి, సామాజిక జాతీయ భావం గల ఉద్యమ నేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ అన్నారు. గురువారం కేసముద్రం మండల నూతన తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన వివేక్ కు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. జిల్లాకు కలెక్టర్ బాధ్యత ఎంతుందో మండలానికి తహశీల్దార్ బాధ్యత అంతే ఉంటుందని, రైతుల సమస్యలతో పాటు, తహశీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరి సమస్యలు తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు శీలం భీష్మ, మైనార్టీ యువ నాయకులు మహమ్మద్ ఇమామ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ అవార్డుల్లో సత్తా చాటిన 'కమిటీ కుర్రోళ్లు'.. సంతోషం వ్యక్తం చేసిన నిహారిక కొణిదెల, యదు వంశీ

నటి, నిర్మాత నిహారిక కొణిదెలకు సినిమా పట్ల ఉండే అభిరుచి అందరికీ తెలిసిందే. నిహారిక నిర్మించిన 'కమిటీ కుర్రోళ్లు' సినిమా గతేడాది ఆగస్టు 9న విడుదలై మంచి విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. థియేటర్, ఓటీటీ ఇలా అన్ని చోట్లా 'కమిటీ కుర్రోళ్లు' చిత్రానికి మంచి ఆదరణ లభించింది. తాజాగా ఈ చిత్రం మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. తెలంగాణ ప్రభుత్వం ఈరోజు ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో రెండు ప్రతిష్ఠాత్మకమైన అవార్డులను గెల్చుకుంది.

# స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి సిద్ధం.

## బిజెపి జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు



**కేసముద్రం, మే 29(పల్లె వెలుగు :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బూత్ స్థాయిలో కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిజెపి శ్రేణులు సిద్ధంగా ఉన్నారని మానుకోట జిల్లా బిజెపి అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం కేసముద్రం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో బిజెపి మానుకోట జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. గ్రామాలలో ప్రజలు కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితి లేదన్నారు. గ్రామాల్లో ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు, నరేంద్ర మోడీ నాయకత్వం వైపు చూస్తున్నారన్నారు. భారతీయ జనతా పార్టీ బూత్ స్థాయిలో పటిష్టంగా ఉందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమైందని, రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉందన్నారు. ఈ సమావేశంలో స్టేట్ కౌన్సిల్ సభ్యులు క్యామ్యదల్ శ్యాంసుందర్ శర్మ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, చిల్లూరి వెంకన్న, నాయిని ధర్మారెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ సింగారం సతీష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పొడిల నరసింహారెడ్డి, గడ్డం అశోక్, తుంపిల శ్రీనివాస్, తాడ పూర?చందర్ రెడ్డి, యనమల సందీప్, సారెడ్డి రాణి రెడ్డి, పల్లె సందీప్, కేసముద్రం మండల అధ్యక్షులు ఉప్పునూతల రమేష్, ప్రధాన కార్యదర్శులు నాగేశ్వర చారి, బోనగిరి ఉపేందర్, కొండపల్లి మహేందర్ రెడ్డి, గాంధీ వెంకట్ రెడ్డి, మలిశెట్టి మధు, వివిధ మండలాల అధ్యక్షులు, సంరదన ప్రభారీలు జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నదిలో ఇరుక్కున్న ఫార్చ్యూనర్ కారును అవలీలగా లాగిపడేసిన 'శంకరనారాయణన్'!

కేరళలో ఓ ఏనుగు ప్రదర్శించిన అమోఘమైన శక్తి, తెలివితేటలకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. నదిలో ఇరుక్కుపోయిన ఓ భారీ టయోటా ఫార్చ్యూనర్ కారును ఓ ఏనుగు అలవోకగా బయటకు లాగడం ఈ వీడియోలో కనిపిస్తుంది. ఈ ఘటన ఏనుగుల అపారమైన బలాన్ని, అవసరమైనప్పుడు మనుషులకు అవి అందించగల సహాయాన్ని మరోసారి స్పష్టం చేస్తోంది.

# టీజేఎఫ్ రజతోత్సవ గోడ పత్రిక ఆవిష్కరణ.



**కేసముద్రం, మే 29(పల్లె వెలుగు :** తెలంగాణ జర్నలిస్టుల ఫోరం 25 వసంతాల సంబరాలు సందర్భంగా మే 31 న జలవిహార్ లో జరిగే టీజేఎఫ్ రజతోత్సవ సభకు కేసముద్రం మండలంలోని జర్నలిస్టులు భారీ ఎత్తున తరలిరావాలని కేసముద్రం మండల టీయూడబ్ల్యూజే హెచ్143 అధ్యక్షులు ఎన్నల సత్యనారాయణ కోరారు. గురువారం మండల కేంద్రంలో పాత్రికేయుల నిర్వహించిన టీజేఎఫ్ రజతోత్సవ సభ గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఎన్నల సత్యనారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్న టీజేఎఫ్ ను బలోపేతం చేయడం కోసం ప్రతి జర్నలిస్టు కృషి చేయాలని, అల్లం నారాయణ నాయకత్వంలో జర్నలిస్టులు కొనసాగుతున్న టీజేఎఫ్ రజతోత్సవ సభకు భారీగా పాత్రికేయులు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్143 ఉపాధ్యక్షులు గాజుల రవి, ప్రధాన కార్యదర్శి కూన శ్రీను, కోశాధికారి పందుల రవిచంద్ర, కార్యవర్గ సభ్యులు రేవంత్, వంశీకృష్ణ, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక నియామకాలు.. కొత్త కమిటీలు ఇవే!

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) కార్యకలాపాలను మరింత బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ అధిష్ఠానం కీలక నిర?యం తీసుకుంది. ఈ మేరకు పలు ముఖ్యమైన కమిటీలను నియమిస్తూ ఏఐసీసీ గురువారం ఢిల్లీలో ఒక ప్రకటన విడుదల చేసింది.

# ప్రైవేటు పాఠశాలలకు విచ్చలవిడిగా అనుమతులు

## అరికట్టడంలో జిల్లా విద్యాశాఖ అధికారులు విఫలం...

ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మే 29 రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు జగన్ డిమాండ్... కడప జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తు జిల్లా విద్యాశాఖ అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ ఒక ప్రకటనలో తెలియజేశారు, ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు నిబంధనలు అవసరం లేకుండా అనుమతులు ఇస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని పాఠశాలలకు కనీస మౌలిక వసతులు లేకపోయినా సరైన స్క్వేర్ ఫీట్ లేకపోయినా షాపింగ్ కాంప్లెక్స్ లలో సంసారం చేసే ఇండ్లల్లో స్కూల్ ఏర్పాటు చేసుకొని క్వాలిఫైడ్ బోధన సిబ్బంది లేకుండా ఎటువంటి పేరెంట్స్ కమిటీ లేకుండా వారి ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకుంటూ విద్యా సామాగ్రి స్కూళ్లలోనే అమ్ముకుంటూ లక్షల రూపాయలు దండుకుంటున్నారని మరి కొన్ని స్కూళ్లలో అకాడమిక్ స్టార్ట్ కాకముందే పుస్తకాలు అమ్ముతూ ఐఐటి నీట్ అని రకరకాల బ్యానర్లు వేసుకొని ప్రచారాలు చేస్తూ విద్యను వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలకు వత్తాసు పలుకుతూ చర్యలు తీసుకొని కడప జిల్లా విద్యాశాఖ అధికారులపై జిల్లా రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆర్జెడి ఇటువంటి అధికారులపై చర్యలు తీసుకొని ప్రైవేట్ స్కూల్స్ దోపిడీ అరికట్టాలని లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని ఈ సందరరేగా తెలియజేస్తున్నాం....



## ఇనుగుర్తి ప్లానిటేషన్ లో స్వచ్ఛ భారత్ నిర్వహణ.




కేసముద్రం, మే 29(పల్లె వెలుగు : గురువారం ఇనుగుర్తి వెస్ట్ ప్లానిటేషన్ లో స్వఛ్ ్ భారత్ కార్యక్రమం నిర్వహించినట్లు ప్లానిటేషన్ మేనేజర్ రాకేష్ తెలిపారు. ములుగు డివిజనల్ మేనేజర్ మాధవి ఆదేశాలతో తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పోరేషన్ కేసముద్రం రేంజ్ ఆధ్వర్యంలో చేపట్టిన స్వఛ్ ్ భారత్ కార్యక్రమంలో ప్లాంటేషన్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. పరిసరాల ప్రాంతాల్లో నివసించే ప్రజలు ప్లాంటేషన్ లో మద్యపానం సేవించడం మానివేయాలని కోరుతూ, అటవీ సంపదను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం ఎపిఎం శ్రీనివాస రావు, ఫీల్డ్ సూపర్వైజర్ శ్రీనివాస్, వాచర్లు సోమాని, బిక్షం తదితరులు పాల్గొన్నారు.



## మహానాడు భారీ బహిరంగ సభకు బయలుదేరి వెళ్లిన టిడిపి నాయకులు కార్యకర్తలు



పల్లె వెలుగు వెలుగోడు: కడపలో జరుగుతున్న మహానాడు భారీ బహిరంగ సభ కార్యక్రమానికి శ్రీశైలం నియోజవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు వెలుగోడు మండలం నుంచి ఏడు బస్సులు బయలుదేరినట్లు టౌన్ ప్రెసిడెంట్ మోమిన్ రసూల్ తెలిపారు. వారితో పాటు టిడిపి మండల నాయకులు అభిమానులు కార్యకర్తలు తెలుగు తమ్ముళ్లు బయలుదేరి వెళ్లడం జరిగింది.



## జెత్వానీ కేసులో పీఎస్ఆర్ ఆంజనేయులుకు బెయిల్

### సీనియర్ ఐపీఎస్ అధికారికి షరతులతో కూడిన బెయిల్
### నటి కాదంబరీ జెత్వానీ వేధింపుల కేసుకు సంబంధించిన వ్యవహారం
### గత నెలలో పీఎస్ఆర్ ఆంజనేయులును సీఐడీ పోలీసులు అరెస్ట్ చేసిన వైనం




ముంబైకి చెందిన సినీ నటి కాదంబరీ జెత్వానీని వేధించారన్న ఆరోపణలతో అరెస్టయిన సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులుకు ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పలు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నటి కాదంబరీ జెత్వానీపై కక్షపూరితంగా తప్పుడు కేసు నమోదు చేయించి, చట్టవిరుద్ధంగా అరెస్టు చేసి, మానసికంగా వేధించారనేది ప్రధాన ఆరోపణ. ఈ వ్యవహారంలో పీఎస్ఆర్ ఆంజనేయులు రెండో నిందితుడిగా (ఏ2) ఉన్నారు. ఈ ఆరోపణల నేపథ్యంలో గత నెలలో రాష్ట్ర దర్యాప్తు సంస్థ (సీఐడీ) అధికారులు ఆయన్ను అదుపులోకి తీసుకుని విచారణ జరిపిన సంగతి తెలిసిందే. విచారణ అనంతరం పీఎస్ఆర్ ఆంజనేయులు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ఆయన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న ఉన్నత న్యాయస్థానం, కొన్ని షరతులు విధిస్తూ బెయిల్ మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కేసు తదుపరి విచారణ కొనసాగనుంది.

## మారువేషం లో... ప్రభత్వ ఆసుపత్రి లో...అనంత జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తనిఖీలు



గుంతకల్ మే 29 పల్లె వెలుగు ప్రతినిధి అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఓ ప్రైవేట్ కార్యక్రమంలో హాజరయ్యేందుకు మే నెల 28వ తేదీన గుంతకల్ వచ్చారు. కార్యక్రమం అయిపోయిన తర్వాత తిరిగి వెళుతూ గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రొటీన్గా వెళ్తే ఏముంటుంది అనుకున్నారో ఏమో? జిల్లా కలెక్టర్ మారువేషంలో వెళ్లారు. ముఖానికి మాస్క్.. మెడలో కండువా కప్పుకుని గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో కలియతిరిగారు. రోగులను అడిగి ఆసుపత్రిలో సౌకర్యాలు, సమస్యలను తెలుసుకున్నారు. సామాన్యుడిలా ముఖానికి మాస్క్, మెడలో కండువా కప్పుకుని, రబ్బర్ చెప్పులు ఆసుపత్రి బయటే విడిచి లోపలికి వచ్చారు. ఆసుపత్రులో సిబ్బందితో మాట్లాడుతున్నా.. ఎవరు గుర్తుపట్టలేదు. మరుసటి రోజు ఆసుపత్రి సిబ్బంది రొటీన్గా సీసీ ఫుటేజ్ పరిశీలిస్తుంటే, రాత్రి 10 గంటల తర్వాత జిల్లా కలెక్టర్ వచ్చి వెళ్ళిన సంగతి తెలుసుకుని ఖంగుతిన్నారు. సీసీ ఫుటేజ్ చూసే వరకు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి తనిఖీ చేసిన విషయం ఆసుపత్రి సిబ్బందికి తెలియదు. దీంతో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది మరుసటి రోజు ఉరుకులు, పరుగులు పెట్టారు. ఇంతకీ కలెక్టర్ గుంతకల్లు ప్రభుత్వాసుపత్రిలో ఏం పరిశీలించారు ? రోగులు ఏ సమస్యలు కలెక్టర్ ద ృష్టికి తీసుకెళ్లారు? అన్న దానిపై గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆరా తీస్తున్నారు. కలెక్టర్ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడుకు లక్ష విరాళం అందజేసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



అనంతపురం మే 29 పల్లె వెలుగు కడపలో జరుగుతున్న మహానాడు వేదికగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ తెలుగుదేశం పార్టీకి నా రూ. 1 లక్ష విరాళాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు కు గురువారం అందజేశారు. ఈ సందరరేగా ఎంపి అంబికా మాట్లాడుతూ. ఇది కేవలం ఒక విరాళం మాత్రమే కాదు. మా పార్టీ సిద్ధాంతాల పట్ల ఉన్న నమ్మకానికి ప్రతీక అని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ గారి సమక్షంలో ఈ మహానాడులో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.

## సీఎం చంద్రబాబును కలసిన ఎమ్మెల్యే జే.సీ ఆస్మిత్ రెడ్డి



తాడిపత్రి మే 29 పల్లె వెలుగు ప్రతినిధి కడప మహానాడు 3వ రోజు సభా వేదికపై తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ను తాడిపత్రి శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి గురువారం కలిశారు. ఈ సందరరేగా సీఎం చంద్రబాబు నీ శాలువాతో సన్మానించి మూమెంటోని బహుకరించారు. అనంతరం తాడిపత్రి నియోజకవర్గ అభివ ృద్ధి సమస్యలను సిఎం ద ృష్టికి తీసుకెళ్లారు.

## కవిత లేఖపై స్పందించిన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

తెలంగాణ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తన తండ్రి కేసీఆర్‌కు రాసిన లేఖ చర్చనీయాంశంగా మారింది. ఈరోజు కూడా కవిత సొంత పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కవిత వ్యవహారంపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి గురువారం స్పందించారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ, కవిత తెలంగాణ వాదులను కలవడం నేరం కాదని, కానీ నాయకులు, కుటుంబ సభ్యుల ఫోన్లు ట్యాప్ చేయడం మాత్రం కచ్చితంగా నేరమని ఆయన అన్నారు. ఈ పనులన్నీ కేసీఆర్ నేర్పించినవి కావా? అని ఈటల ప్రశ్నించారు. "బీజేపీ స్టేట్ ఫైట్ చేస్తుంది తప్ప, స్ట్రీట్ ఫైట్ చేయదు. నీచ రాజకీయాలు మేము చేయబోము" అని ఆయన స్పష్టం చేశారు. పదేళ్ల పాటు కేసీఆర్‌ను నమ్మి ప్రజలు మోసపోయారని, ఆ తర్వాత కాంగ్రెస్‌ను నమ్మి మరోసారి భంగపడ్డారని విమర్శించారు.

## పుట్టగొడుగుల పెంపకం ఆదాయం పెంపొందించుకోవచ్చు



మహానంది మే 29 పల్లె వెలుగు – పుట్టగొడుగుల పెంపకం ఆదాయంతో పాటు ఆరోగ్యం పోషకాలు మెండుగా ఉంటాయని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి. జయలక్ష్మి పేర్కొన్నారు. గురు వారం మహానంది ఫారంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాలలో, పాణ్యం మండలం బలపనూరు గ్రామానికి చెందిన ఎస్సీ మహిళలకు పుట్టగొడుగుల సాగులో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ..పుట్టగొడుగుల పెంపకానికి 28 నుంచి 35డిగ్రీల ఉషో?గ్రత, 85 నుంచి 95శాతం తేమ ఉండే విధంగా చూసుకోవాలన్నారు. పుట్టగొడుగులు పోషక విలువలు,ఆరోగ్య ప్రయోజనాలు పొందడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచించారు. పెంపకమే కాకుండా వాటిని మార్కెటింగ్ చేసుకోవడానికి పాటించాల్సిన అనువైన విధానాలను వివరించారు. పుట్టగొడుగుల పెంపకంలో చేపట్టవలసిన వివిధ ముఖ్యమైన అంశాల గురించి వివరించారు. అనంతరం 30 మంది ఎస్సీ మహిళలకు న్యూట్రిషీనల్ కిట్లు , బ్యాగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ ఏ డాక్టర్. విజయ్ భాస్కర్, ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ ఫరీదా, కో ఇన్వెస్టిగేటర్ డాక్టర్ గురువీరెడ్డి, టీచింగ్ అసోసియేట్ డాక్టర్ టి .గణేష్ అధ్యాపకుల బ ృందం, తదితరులు పాల్గొన్నారు.

## విత్తన, ఎరువుల షాప్ లలో అధికారుల తనిఖీలు.



కేసముద్రం, మే 29(పల్లె వెలుగు : ఇనుగుర్తి మండల కేంద్రంలోని పలు విత్తన, ఎరువుల షాప్ లలో టాస్క్ ఫోర్స్ అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎరువులు, విత్తన దుకాణాలలో బిల్ పుస్తకాలు, స్టాక్ రిజిష్టర్ లు, కంపనీల ప్రిన్సిపుల్ సర్టిఫికెట్ లు తప్పనిసరిగా ఉండాలని మండల వ్యవసాయాధికారి రవీందర్ అన్నారు. విత్తనాలను అధిక ధరలకు అమ్మినా, నకిలి విత్తనాలు అమ్మిన కఠిన చర్యలుంటాయని ఎస్ఐ మురళీధర్ రాజ్ అన్నారు.

## ఏర్పాట్లు చూసి సంతోషంగా వ్యక్తం చేసిన సీఎం

### రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి భుజం తట్టి మెచ్చుకున్న సీఎం
### శీనివాస్ రెడ్డి ఆనందభాష్పాలు రాల్చారు



కడప చీఫ్ బ్యూరో మే 29 పల్లె వెలుగు కడపలో తొలిసారిగా తెలుగుదేశం పార్టీ నిర్వహించిన మహానాడులో మూడో రోజు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు ఘటన చోటుచేసుకుంది ఏర్పాట్లను చూసి సంతోషం వ్యక్తం చేశారు ఈ క్రమంలో రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డిని భుజం తట్టి సీఎం మెచ్చుకున్నారు దీంతో శ్రీనివాసరెడ్డి ఆనంద భాష్పాలతో చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు.

## మేలు రకమైన విత్తనాలను సబ్సిడీతో రైతులకు అందించాలి.

### పిక్కిలి వెంకటేశ్వర్లు.
### సిపిఐ ఎమ్ ఎల్ లిబరేషన్ జిల్లా నాయకులు.



నందికొట్కూరు మే 29( పల్లె వెలుగు ) కరెప్ సీజన్లో రైతులకు మేలు రకమైన నాణ్యమైన మొక్కజొన్న, పత్తి, కంది, ఉల్లి , వర్రీ మిరప విత్తనాలను పూర్తి సబ్సిడీతో రైతులకు అందించాలని గురువారం పట్టణంలోని ఏడిఏ కార్యాలయం ముందు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ అఖిల భారత కిసాన్ మహాసభ ఎం సి పి ఐ, అఖిల భారత సమైక్య ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో నాణ్యమైన విత్తనాలను, ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు.రైతు లు కల్తీ విత్తనాల బారిన పడకుండా విత్తన ఎరువు దుకాణాలపై నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. గతంలో నకిలీ విత్తనాలకు ఎంతోమంది రైతులు బలి అయ్యారని, అలాంటి ఘటనలు పునరావ ృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల ది మాత్రమేనన్నారు. అదేవిధంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ తో సంబంధం లేకుండా రుణాలు మంజూరు చేసి , రైతుల బకాయి రుణాలను రీ షెడ్యూల్ చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు కౌల్ రైతు కార్లు మంజూరు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం తగదు అన్నారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రంలో అగ్రికల్చర్ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిపిఐయు జిల్లా నాయకులు మరి స్వామి, మహిళా సంఘం నాయకురాలు ఎస్ బి బి, లక్ష్మీదేవి, ముత్తు జాబి, రైతు నాయకులు టి నరసింహులు, సోమప్ప, భాషా తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర నాయకులు



పాములపాడు మే 29 పల్లె వెలుగు – మండల కేంద్రమైన పాములపాడులో నెమలి చిన్న వెంకటరెడ్డి సిపిఎం పార్టీ నూతన కార్యాలయాన్ని రాష్ట్ర మాజీ కార్యదర్శి పి.మధు రిబ్బన్ కటింగ్ చేసి, శిలాఫలకం తెర లాగి ప్రారంభించడం జరిగింది. అనంతరం భవనం పై భాగంలో బత్తిని సుదర్శనం %డ% బ్రదర్స్ మీటింగ్ హాల్ ను కర్నూలు మాజీ ఎమ్మెల్యే %డ% సిపిఎం పార్టీ కేంద్ర మాజీ సభ్యుడు ఎం.ఏ.గఫూర్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. నూతన కార్యాలయం ముందు సిపిఎం పార్టీ జెండాను సీనియర్ నాయకుడు బి.రామేశ్వరరావు లాగి, ఎగరవేయడం జరిగింది. ఈ సందరరేగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి.స్వామన్న అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో శివం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి పి.మధు, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎం.ఏ.గఫూర్, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే.ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, సీనియర్ నాయకులు ఏ.రాజశేఖర్, బి.రామేశ్వరరావు, టి.వెంకటేశ్వరరావు, ఏ.రణధీర్, బాలయ్య లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక చట్టాల గురించి, విధానాల గురించి జరిగింది.

# నకిలీ విత్తనాలు, ఎరువుల అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టాలి





## దేశ వ్యాప్తంగా ధాన్యం సేకరణలో మొదటి స్థానంలో తెలంగాణ రాష్ట్రం

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

### రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు మే 29:** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వరంగల్ ఉమ్మడి జిల్లాలో ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, తెలంగాణ ఆవిరావే దినోత్సవ వేడుకల నిర్వాహణ తదితర అంశాలపై కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటిగీ నకిలీ విత్తనాలు, ఎరువులు అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు ఎస్పీలను రాష్ట్ర రెవెన్యూ, గ ృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలసి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కానారేన్స్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లా లో ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, తెలంగాణ ఆవిరావే దినోత్సవ వేడుకల నిర్వహణ తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాలం ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి సంబంధించిన అంశాలపై సంబంధిత జిల్లాల కలెక్టర్లు, అధికారులు వివరణ ఇచ్చారు. ఈ సందరరేగా రాష్ట్ర రెవెన్యూ గ ృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు సమన్వయంతో అరికట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులను ఉక్కుపాదంతో అరికట్టాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా విక్రయించకుండా నకిలీ ఎరువులు, విత్తనాలను అరికట్టేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మినట్లయితే పీడీ యాక్ట్ ను నమోదు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వారిలో ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు. రాష్ట్రంలో అంచనాలకు మించి 160 శాతం ధాన్యం అధికంగా వచ్చిందన్నారు. దేశ వ్యాప్తంగా ధాన్యం సేకరణలో (ఖరీఫ్, రబీ రెండు సీజన్లో) తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానం లో ఉందన్నారు. ధాన్యం అంశానికి సంబంధించిన తలెత్తుతున్న సమస్యలను ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. ముందస్తుగానే వర్షాలు పడుతుండడంతో ధాన్యం తడిసిందన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువుల విషయంలో కలెక్టర్లు, ఎస్పీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 85% ధాన్యము కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రజా ప్రతినిధులు, అధికారులకు మంత్రి అభినందనలు తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా జరగాలన్నారు. నిరీ?త గడువుని నిర?యించి దాని ప్రకారం ఇల్లు నిర్మాణం పూర్తి కావాలన్నారు. జూన్ 6వ తేదీ నాటికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేయాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్లు ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందజేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేసిన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను సంబంధిత ఎమ్మెల్యేలకు కలెక్టర్లు అందజేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి లబ్ధిదారులకు ఏజ్ లిమిట్ లేదని పేర్కొన్నారు. అత్యంత నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలనేది ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ సంవత్సరంలో ఇల్లు నిర్మించుకోలేని లబ్ధిదారులు ఎవరైన ఉన్నట్లయితే వచ్చే ఏడాది వారు కట్టుకునే విధంగా కలెక్టర్లు అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. ప్రతి సోమవారం సాయంత్రం నాటికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు సంబంధించిన బిల్లులను లబ్ధిదారుల ఖాతాలకు జమ చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాకు సంబంధించి తాను సంతకం చేసిన ఫైళ్లను వెంటనే ఆయా జిల్లాల కలెక్టర్లు మంజూరు పత్రాలను సంబంధిత ఎమ్మెల్యే లను అందజేయాలన్నారు. పేదోడి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ద ృఢ సంకల్పంతో ముందుకు వెళు తుందన్నారు. గత పదేళ్లుగా ఇండ్లు లేక పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు కలెక్టర్లు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను ప్రభుత్వం అందిస్తుందని, రవాణా ఖర్చులు మాత్రం లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. జిల్లాల కలెక్టర్లు ఇందిరమ్మ ఇండ్లు పథకానికి లబ్ధిదారుల పేర్లతో కూడిన బఫర్ జాబితాను రూపొందించాలన్నారు. ఇచ్చిన ఆదేశాలను నిర్లక్ష్యం చేయొద్దని అధికారులకు ఆదేశించారు. మొదటి దశలో అత్యంత నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం నిరంతర ప్రక్రియని పేర్కొన్నారు. సాదా బైనామా విషయం కోర్టు లో ఉందని, కోర్టు సెలవులు పూర్తికాగానే ఈ విషయమై నిర?యం తీసుకోనున్నట్లు తెలిపారు. గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్ పూర్తయిందని, పరీక్షలో ఉత్తీరు?లైన వారికి జూన్ 2వ తేదీన గ్రామ పాలన అధికారులను నియమించబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడుకోవాలన్నారు. రైతులు, భూములు ఉన్న వారిని ఇబ్బందులు పెట్టొద్దన్నారు. రైతులను ఇబ్బందులను పెడితే చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. . ప్రభుత్వానికి ప్రజలే ముఖ్యమని పేర్కొన్నారు. జూన్ మూడవ తేదీ నుండి 20 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించాలని, స్వీకరించిన దరఖాస్తులను ఆగస్టు 15వ తేదీ నాటికి పరిష్కరించాల న్నారు. జూన్ 2వ తేదీన రాష్ట్ర ఆవిరావే దినోత్సవ సందరరేగా ఉదయం జిల్లా కేంద్రంలో కార్యక్రమం నిర్వహించాలని, అదే రోజు మధ్యాహ్నం నియోజకవర్గ కేంద్రాల్లో సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివ ృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేయాలన్నారు. రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు ఎరువులు నియంత్రణకు ఏర్పాటుచేసిన కమిటీలో అధికారులతో పాటు రైతులను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. బ్లాక్ మార్కెట్ కు విత్తనాలు ఎరువులు తరలకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీ క్రియాశీలకంగా పనిచేస్తూ నిరంతరం నిఘా ఉంచాలన్నారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల ద్వారా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మెలకువలపై అవగాహన కల్పించాలన్నారు. అటవీ, రెవెన్యూ, ఎండోమెంట్ శాఖల అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి హద్దులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో 157 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఒక లక్ష 14 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. దాదాపుగా 40% ఎక్కువ ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇతర జిల్లాల నుండి కూడా జిల్లాకు ధాన్యం వచ్చిందన్నారు. ఇంకా దాదాపు పదివేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా ఉందన్నారు. ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్లో ఎక్కువ శాతం వరి, పత్తి సాగు చేయనున్నారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు ఇబ్బందులు లేకుండా సరిపోను ఉన్నాయన్నారు. విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాలను సందర్శించి వాటి నిల్వలను పరిశీలించినట్లు తెలిపారు. 9070 ఇందిరమ్మ ఇండ్లు హనుమకొండ జిల్లాకు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. 4310 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అర్బన్ ప్రాంతంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో 933 ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. అదేవిధంగా భూభారతి కింద జిల్లాలో నడికూడ మండలం ఎంపికైందని, ఆ మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి విచారణ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రబీ సీజన్ లో జిల్లాలో 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం కాగా, 187 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు ఒక లక్ష 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్లో ఎక్కువ శాతం వరి, పత్తి సాగు చేయనున్నారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు ఇబ్బందులు లేకుండా సరిపోను ఉన్నాయన్నారు. విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాలను సందర్శించి వాటి నిల్వలను పరిశీలించినట్లు తెలిపారు. 11 వేల ఇందిరమ్మ ఇండ్లు వరంగల్ జిల్లాకు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. 6853 ఇండ్లు మంజూరు చేసినట్లు, వాటికి ప్రొసీడింగ్స్ అందిస ృన్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో 612 ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. అదేవిధంగా భూభారతి కింద జిల్లాలో ఎంపికైన వర్ధన్నపేట మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి విచారణ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. ములుగు, మహబూబాబాద్, జనగామ, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు ఆయా జిల్లాల్లో ధాన్యం కొనుగోలు, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతికి సంబంధించిన వివరాలను సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వివరించారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ నకిలి విత్తనాలు ఎరువుల నియంత్రణపై డీఎస్పీ స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీ ఉండాలన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు సజావుగా జరిగిందని పేర్కొన్నారు. మిగిలిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో 95% ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తయిందని అన్నారు. ఇతర జిల్లాల నుండి తన నియోజకవర్గంలోని మిల్లులకు ధాన్యం వస్తుందని, దీనిపై విజిలెన్స్ విచారణ జరిపించి చర్యలు చేపట్టాలన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ట్రక్ షీట్ లు కొనుగోలు కేంద్రంలో ఇవ్వడం లేదన్నారు. ట్రక్ షీట్లు ఇప్పటికైనా అందించాలన్నారు. తొమ్మిది రైస్ మిల్లులలో అవకతవకలు జరుగుతున్నాయని మంత్రి ద ృష్టికి తీసుకువచ్చారు. అవకతవకలకు పాల్పడుతున్న రైస్ మిల్లులపై చర్యలు చేపట్టాలన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ట్రక్ షీట్ సమస్య తన నియోజకవర్గంలోను ఉందని, రసీదులు ఇవ్వకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయమై అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రిని కోరారు. స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి లబ్ధిదారుల పేర్ల జాబితాను కలెక్టర్ కు అందజేసినట్లు పేర్కొన్నారు. తన నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలలో దశాబ్దాలుగా నివాసాలు ఉంటున్న పేదలకు పొజిషన్ సర్టిఫికెట్లు లేవని, వారికి అర్హతలను పరిశీలించి పొజిషన్ సర్టిఫికెట్లు అందజేయాలని మంత్రి ద ృష్టికి తీసుకువెళ్లగా కలెక్టర్ పరిశీలించి పొజిషన్ సర్టిఫికెట్లను అందజేయాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కు సూచించారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక రవాణా అందించే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సాదా బైనామా అంశం పై త్వరగా నిర?యం తీసుకోవాలని, ఎంతోమంది సాదా బైనామా ద్వారా న్యాయం జరుగుతుందని ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస జనగామ, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు రిజ్వాన్ భాషా షేక్, టీఎస్ దివాకర, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, ఎస్పీలు, ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పోలీసుల మోస్ట్ వాంటెడ్.. మావోయిస్టు కీలక నేత హిడ్మా అరెస్ట్

## కొరాపూట్‌లో హిడ్మాను అరెస్ట్ చేసిన పోలీసులు

## హిడ్మా వద్ద నుండి భారీగా పేలుడు పదార్థాలను స్వాధీనం....




**ములుగు జిల్లా బ్యూరో (పల్లె వెలుగు ) మే 29 :** ఒడిశా రాష్ట్రంలోని కొరాపుట్ జిల్లా బోయిపారిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెటగుడా గ్రామ సమీపంలో గల అటవీ ప్రాంతంలో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు నేత కుంజం హిడ్మాను అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. ఆ అటవీ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ సందరరేగా గురువారం జిల్లాలోని డిస్ట్రిక్ట్ వాలంటరీ ఫోర్స్ (డీవీఎఫ్), పోలీస్ బలగాలు కుంజం హిడ్మాను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఆపరేషన్ సమయంలో మావోయిస్టులు పోలీసులపై కాల్పులు జరిపారు. అయితే భద్రతా బలగాలు సమర్థవంతంగా ప్రతిస్పందించి హిడ్మాను అరెస్టు చేయగా.. మిగిలిన మావోయిస్టులు అటవీ ప్రాంతంలోకి పారిపోయారు. అరెస్టు సమయంలో, భద్రతా బలగాలు హిడ్మా వద్ద నుంచి ఒక ఏకే-47 రైఫిల్, 35 తుపాకీ గుళ్లను, 27 ఎలక్ట్రిక్ డిటోనేటర్లు, 90 నాన్-ఎలక్ట్రిక్ డిటోనేటర్లు, సుమారు 2 కిలోల గన్ పౌడర్, మావోయిస్టు సాహిత్యం, రేడియోలు, వాకీ-టాకీలు, మందులు మరియు ఇతర సామగ్రిని పోలీసు బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

**కుంజం హిడ్మా అరెస్ట్ : పోలీసులు అతిపెద్ద విజయం..** హిడ్మా అరెస్టు భద్రతా బలగాలు సాధించిన మరో పెద్ద విజయంగా భావిస్తున్నారు. గతంలో ఇతడు హతమైనట్టు వార్తలు వచ్చినా ఆ తర్వాత అవి అవాస్తవమని తేలింది. చాలా కాలం పాటు కనీసం హిడ్మా ఫోటో కూడా లభించకుండా జాగ్రత్త పడ్డాడు. ఛత్తీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాకు చెందిన (కుంజం మోహన్ అలియాస్ హెడ్మా ) 2007లో 14 ఏళ్ల వయస్సులోనే మావోయిస్టు సంస్థలో చేరాడు. ఆయన అనేక మావోయిస్టు కార్యకలాపాల్లో పాల్గొని, 2019లో ఏరియా కమిటీ మెంబర్ (ఏసీఎం)గా ఎదిగాడు. ఒడిశా, ఛత్తీస్ గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని అనేక మావోయిస్టు సంఘర్షణల్లో పాల్గొన్నట్లు సమాచారం. ఒడిశాలోని కొరాపుట్, మల్కాన్ఆరి జిల్లాల్లో నమోదైన ఏడు ప్రధాన మావోయిస్టు కేసుల్లో అతడి పాత్ర ఉన్నట్లు పోలీసులు తెలిపారు ఒడిశా రాష్ట్రంలోని కోరాపుట్‌లో హిడ్మాను పోలీసులు అరెస్ట్ చేశారు. గతంలో హిడ్మా హతమైనట్లు వార్తలు వచ్చినా అది వాస్తవం కాదని తేలింది. అయితే అప్పట్నుంచి మోస్ట్‌వాంటెడ్ లిస్ట్‌లో ఉన్న హిడ్మా తాజాగా ఒడిశా పోలీసులకు చిక్కాడు. చాలాకాలం పాటు కనీసం ఫోటో కూడా లేకుండా తిరిగిన నేపథ్యం హిడ్మాది. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా జేగురుగొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పువ్వర్తికి చెందిన ఆదివాసీ హిడ్మా. 5తరగతి వరకే చదువుకున్న హిడ్మా.. 25 ఏళ్ల వయసులోనే మావోయిస్టు పార్టీలో చేరాడు. ప్రస్తుతం ఆయన వయసు 44 ఏళ్లు. మావోయిస్టు పార్టీ పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ)%--%1వ బెటాలియన్‌కు కమాండర్‌గా.. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీలో సభ్యుడిగా పనిచేశాడు. మావోయిస్టుల టాక్టికల్ కౌంటర్ అఫెన్సివ్ క్యాంపెయిన్ కూడా హిడ్మా నేత ృత్వంలోనే దాడులు నిర్వహిస్తోంది.

**చేతిలో నెంబర్ వన్ బెటాలియన్** దాదాపు మూడు దశాబ్దాలుగా ఛత్తీసెడ్ మావోయిస్టు పార్టీలో అంచలంచెలుగా ఎదిగిన హిడ్మా... ఆర్మీ స్ట్రాటజీలలో దిట్ట. మావో సిద్ధాంతాన్ని పెద్దగా చదువుకోకపోయినా... తుపాకి ద్వారా పార్టీలో హిడ్మా పాపులారిటీ పెరుగుతూ వచ్చింది. సుక్మా జిల్లాలో పుట్టిన హిడ్మా 17ఏళ్ల వయసులోనే... పీపుల్స్‌వార్‌లో దళ సభ్యుడిగా పార్టీలో చేరాడు. ఆ తరువాత మావోయిస్టు పార్టీలో అంచలంచెలుగా కీలక పాత్ర పోషించాడు. మావోయిస్టు పార్టీలో ఉన్న నెంబర్-1 బెటాలియన్ ప్రస్తుతం హిడ్మా చేతిలో ఉంది. హిడ్మా ఆదేశాలు ఇస్తే ఈ బెటాలియన్ ఎక్కడైనా విరుచుకుపడుతుంది. మావోయిస్టు పార్టీకి చెందిన అత్యంత భయంకరమైన బెటాలియన్‌గా సుగ్మా టీంకు పేరుంది. 2011లో ఛత్తీస్‌ఘడ్‌లోని సుక్మా జిల్లాలో జరిగిన చింతల్నార్ దాడిలో దాదాపు 75మంది సి ఆర్ పి ఎఫ్ జవాన్లు చనిపోయారు. అప్పట్లో సంచలనంగా మారిన ఈ దాడికి హిడ్మా నాయకత్వం వహించాడు. ఇక 2017లో జరిగిన బూర్కపాల్ దాడిలోనూ హిడ్మా పాత్ర ఉందని మావోయిస్టు పార్టీయే ప్రకటించింది. వందలమంది మిలిటెంట్లను గెరిల్లా ఆర్మీతో ఏకం చేసి దాడి చేయడం ఇతడి ప్రత్యేకత. హిడ్మా దాడి చేస్తే ఎవరూ తప్పించుకోరని మావోయిస్టు పార్టీలో ఒక నమ్మకం. ఛత్తీస్‌ఘడ్‌లో గత రెండు దశాబ్దాల్లో జరిగిన ప్రధాన హింసాకాండలకు హిడ్మాయే కారణం అని అక్కడి పోలీసులు చెబుతారు. చాలాకాలం వరకూ హిడ్మా గురించి మావోయిస్టు క్యాడర్లోనే చాలా మందికి తెలియదు. అయితే మావోయిస్టు కేంద్ర కమిటీలోకి హిడ్మాను తీసుకోవడంపై పార్టీలో అప్పట్లో చాలా విబేధాలు వచ్చాయి. మావోయిస్టు పార్టీలో అత్యంత నిరా?యకమైన కేంద్రకమిటీలోకి ఎలాంటి సిద్ధాంత జ్ఞానం లేని హిడ్మాను తీసుకోవడం అంటే హింసను ప్రోత్సహించడమే అని కొంత మంది మావోయిస్టు సానుభూతిపరులు విమర్శించారు. మావోయిస్టు పార్టీ సిద్ధాంతాన్ని వదిలి పూర్తిగా హింసామార్గాన్ని అందుకుందని హిడ్మాకు వ్యతిరేకంగా వాదనలు వచ్చాయి. మనుషుల్ని చంపడంలో హిడ్మా చేసే హింస ఎంతో భయంకరంగా ఉంటుందని చెబుతారు. ముఖ్యంగా ఇనార్మేర్ల నెపంతో హిడ్మా కిరాతక హత్యలకు పాల్పడినట్లు చాలా చర్చ ఉంది. తన నీడను కూడా హిడ్మా నమ్మడని... దాదాపు 10మంది వరకు రాత్రింభవళ్లు హిడ్మాకు పహరా కాస్తారని మాజీ మావోలు చెబుతారు. హిడ్మా భార్య కూడా మావోయిస్టు పార్టీలోనే పనిచేస్తున్నారు..పీఎల్‌జీఏ సభ్యులకు శిక్షణ ఇచ్చేది హిడ్మానే. ఒక్కో బెటాలియన్ 200 మంది మావోయిస్టులుంటారు. కొత్తగా ఏ బెటాలియన్ పెట్టినా హిడ్మా ఆధ్వర్యంలోనే పూర్తి స్థాయి ట్రైనింగ్ ఉంటుంది. పీఎల్‌జీఏతోపాటు మిగిలిన సభ్యులకు కూడా ఫైరింగ్‌లో శిక్షణ ఇస్తాడు. ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన 25కుపైగా ఘటనలకు హిడ్మానే సూత్రధారి అని చెబుతారు.

**హిడ్మా నేత ృత్వంలో జరిగిన కొన్ని ఘటనలు ఇవీ..** 2010 ఏప్రిల్ 6న సుక్మా జిల్లా తాడిమెట్ల అటవీ ప్రాంతంలో మైన్ ప్రొటెక్షన్ వాహనాన్ని మందుపాతరలతో పేల్చివేసి, కాల్పులు జరిపిన ఘటన హిడ్మా ఆధ్వర్యంలోనే జరిగింది. ఇందులో 74 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు, ఒక సాధారణ పౌరుడు మ ృతి చెందాడు. 2017 మార్చి 12న సుక్మా జిల్లా బెజ్జి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొత్తచెరువు దగ్గర రోడ్డు నిర్మా ణ పనులకు భద్రతగా వెళ్తున్న జవాన్లపై మందుపాతరతో దాడి జరిగింది. ఆ ఘటనలో 12మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లుమ ృతి చెందారు. 2017 ఏప్రిల్ 24న ఇదే జిల్లా చింతగుఫా పోలీస్‌స్టేషన్ పరిధిలోని బుర్కాపాల్ సమీపంలో రోడ్డు పనులకు భద్రతగా వెళ్తున్న సీఆర్‌పీఎఫ్ జవాన్లను చుట్టుముట్టి చేసిన దాడిలో.. 24 మంది జవాన్లు చనిపోయారు. 2018 మార్చి 13న సుక్మా జిల్లా కాసారం అటవీ ప్రాంతంలో మావోయిస్టులు మందుపాతర పేల్చడంతో 12 మంది జవాన్లు మ ృతి చెందారు. 2020 ఫిబ్రవరిలో ఇదే జిల్లా పిడిమెట అటవీ ప్రాంతంలో మందుపాతర పేల్చి, కాల్పులు జరపడంతో 12 మంది డీఆర్‌జీ జవాన్లు మ ృతి చెందారు. తాజాగా శనివారం జొన్నగూడెం దాడిలో 22 మంది జవాన్లు మ ృతి చెందారు.






# మహానాడుకు తరలి వెళ్లిన టిడిపినాయకులు కార్యకర్తలు

**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 29 పల్లె వెలుగు**

కడపలో జరుగుతున్న మహానాడుకు ఆళ్లగడ్డ నియోజకవర్గం టిడిపి నాయకులు కార్యకర్తలు భూమా అభిమానులు తరలి వెళ్లారు ఆళ్లగడ్డ మండల టిడిపి కన్వీనర్ శీలం హరి కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి తరలి వెళ్తున్నట్లు చెప్పారు ఆళ్లగడ్డ పట్టణం నాయకులు ఎస్ ఆర్ బి సి డిస్ట్రిబ్యూటర్స్ కమిటీ చైర్మన్ అనంత రామ సుబ్బారెడ్డి పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ షేక్ హుస్సేన్ భాష టిడిపి లీడర్ కత్తి శ్రావణి నాగంజి బొమ్మిరెడ్డి తదితరులు తరలి వెళ్లారు ఇవాళ కడపలో జరిగే మహానాడు సభలో సుమారు 5 లక్షల మంది పాల్గొంటారని టిడిపి నాయకులు తెలిపారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com